
మాదిరెడ్డి సులోచన

# స్నేహాప్రియ



# స్నేహప్రియ

"విష్ యు గుడ్ లక్ శైలజా!"

"థ్యాంక్ యూ గోపాల్!"

"అప్పుడప్పుడు ఉత్తరాలు రాస్తుంటావు కదూ".

"తప్పక" అన్నది. ఆరు సంవత్సరాల నుండి కలిసి చదివిన సహపాటి గోపాల్. అతన్ని వదలటం అంటే ఆత్మీయుల నెవరినో వదలిపోతున్నట్టు ఉంది.

"సారీ శైలూ! మేము ఆలస్యంగా వచ్చాం."

ఓ పదిమంది యువతులు వచ్చారు కంపార్టుమెంటు దగ్గరకు. వెనకాల నలుగురు యువకులు వచ్చారు.

"ఫరవాలేదు. బండి మరో అరగంట ఉంటుంది ప్లాట్ ఫామ్ మీద" గోపాల్ జవాబిచ్చాడు.

"అందుకే రమణ డొక్కు కారులో ప్రయాణం వద్దంటాను" అంది శ్రీకళ.

"అమ్మా! శ్రీకళగారూ! తమరి వెయిటువల్లే నా టైరు పంక్చరు అయిందంటే, తమరంగీకరిస్తారా?" రమణ నవ్వునుదాస్తూ అడిగాడు. అందరు గొల్లున నవ్వారు.

"అయ్యా! రమణ గారూ! తమరి మామ కూతురు నాకు రెట్టింపు బరువు అంటే జవాబు ఏమిస్తారు?"

"చూస్తూ ఉండు. అలా పుస్తెకట్టి ఇలా డయిటింగ్ మొదలు పెట్టించనేమో!"

"రమణా! అంతపని మాత్రం చేయకు మీ మరదలు ఆధునిక రచయిత్రి. డాక్టర్లను వివాహం చేసుకుంటే కల్గేపాట్లు పాఠకులకు వివరించితే మేమంతా బ్రహ్మచర్య జీవితం గడపాల్సిందే" జగన్ చేతులు జోడించాడు. అందరూ మరోసారి నవ్వారు.

"ఏమ్మా! అప్పుడే మెడికల్ ఆఫీసరు ఫోజు పెట్టావు." శ్రీకళ శైలజ వంక చూచింది.

"కాదు శ్రీ. భవిష్యత్తులో ఇంత అపురూపమైన, అందమైన క్షణాలు మళ్ళీ వస్తాయా! అని ఆలోచిస్తున్నాను" అన్నది చమర్చిన కళ్లు ఒత్తుకుంటూ.

"నువ్వు ఒట్టి భావుకురాలివే" అన్నది వనజ.

"కాదు. శైలజ మాట నిజం" అన్నాడు గోపాల్.

"నువ్వు శైలజను కాక మమ్మల్ని సపోర్టు చేసిందెప్పుడట" కినుక వహించింది శ్రీకళ.

"పోనియ్యండి, కాఫీ త్రాగుతారా, టీయా?" జగన్ అడిగాడు.

"రెండూ" అన్నది శ్రీకళ.

"మన సైజును చూసే మనకేం కావాలో ఎన్ని కావాలో ఊహించగలంలే" అన్నాడు శ్రీధర్.

"ఇదిగో గోపాల్! వీళ్ళంతా నేను లావవుతున్నానని సన్నబడుతున్నారు." శ్రీకళ గోపాల్‌ను పిలిచింది. అతను యెందుకో అన్యమనస్కంగా ఉన్నాడని ఊహించింది. కారణం కూడా తెలుసు.

"ఆఁ....." ఇటు తిరిగాడు.

"అంత పరధ్యాస ఏమిటి బాబూ!" ఇంతలో కాఫీలు వచ్చాయి. అందరూ త్రాగారు. జగన్ మాగజైనులు తెచ్చాడు. వసుధ పళ్లు తెచ్చింది.

"మీ అందరి మధ్య ఏనాడూ ఒంటరిగా ఫీలవలేదు. ముందుయెలా? అనుకుంటే భయంగా ఉంది."

"నాలుగు రోజులు పనిలో పడితే మమ్మల్ని మరచిపోతావులే" రమణ అన్నాడు.



"ఒంటరిగా ఆ ఊర్లో ఎలా ఉంటావు శైలజా?" జగన్ అడిగాడు. వారందరికి శైలజంటే యెంతో అభిమానం. కొందరు ఆమెకు స్నేహప్రియ అని కూడా నామకరణం చేశారు.

"జగన్! నీ అభిమానానికి కృతజ్ఞతలు, వచ్చే స్టేషన్‌లో పిన్ని వచ్చి కలుస్తుంది."

"శైలజా! మంచిగా బ్రతకటం ఉత్తమ ఆశయమే. ఆ మంచి హద్దుమీరితే ప్రమాదం సుమా" వనజ హెచ్చరించింది.

"మీ హెచ్చరికలు ప్రతిక్షణం గుర్తుంచుకుంటాను."

గార్డు విజిల్ ఊదాడు అందరూ భారంగా దూరంగా జరిగారు. గోపాల్ ముఖం మరీ దైన్యంగా ఉంది.

"గోపీ!"

"ఏం శైలా!"

"నాకిచ్చిన మాట మరిచిపోవుగా."

"నమ్మకం కుదరటం లేదా? వచ్చే నెలలో ఆవిడను తీసుకుని నీ దగ్గర కొస్తాను" బండికదిలింది. అందరూ కన్పించినంతవరకు చెయి ఊపారు. అందరూ కనుమరుగు అవగానే అంతవరకు ఆగిన దుఃఖం వెల్లువలా పొంగుకు వచ్చింది. క్రింది పెదవి పంటితో నొక్కిపట్టి కళ్ళు తుడుచుకుంది. సెకండు క్లాసు కంపార్టుమెంటు. మరో ఇద్దరు ప్రయాణీకులే ఉన్నారు. ఒకతను పేపరు చదువుకుంటున్నాడు. రెండో అతను కళ్ళు మూసుకు కూర్చున్నాడు. సీటుపై కూర్చుంది ఆలోచనలు పరి పరి విధాలుగా పోతున్నాయి.

శైలజ పుట్టింది సూర్యాపురంల్లో, హరిహరరావు, పార్వతమ్మల నోములపంటగా. సరియైన రోడ్డులేని పల్లెటూరది. శైలజ తరువాత గర్భవతి అయింది పార్వతమ్మ. ఆరోగ్యంగా తిరిగే పార్వతమ్మ నొప్పులు వచ్చి ప్రసవించలేక మరణించింది. డాక్టరును తేలేక, డాక్టరు దగ్గరకు పోలేక, విధి చేతుల్లో కీలుబొమ్మ అయి భార్యను సమాధి చేశాడు హరిహరరావు. ఆనాటి నుండి ఆయన కోర్కెలు, భోగాలు అన్నీ సమాధిచేసి శైలజ కోసం జీవచ్ఛవంలా బ్రతకసాగేడు. అతని బలహీనతను ఆధారంగా చేసుకుని గుమాస్తా, బంధువులతో చేరి పొలమంతా

కాజేశాడు. అప్పటికి శైలజ తొమ్మిదోక్లాసు చదువుతోంది. ఊళ్లో ఇల్లు, బ్యాంక్‌లో కొంత క్యాష్ మిగిలాయి. జరిగిన మోసం తెలుసుకునేసరికి అంతా మించి పోయింది. కుప్పలా కూలిపోయాడు. ఆదుకునే బంధువులే కరువయ్యారు. దూరంలో తన భర్తతో ఉంటున్న పార్వతి చెల్లెలు జయ వచ్చి, హరిహరరావును, శైలజను తనతో పాటు తీసుకుపోయింది. అతను కోలుకోలేదు.

"నాన్నగారూ! మీరు ఇలా పడుకుంటే నాకు భయంగా ఉంది.

"భయందేనికమ్మా!" కూతురి తల నిమిరాడు.

"మీరు త్వరగా లేచి తిరగండి."

"అలాగే శైలూ, నాదోకోర్కె తీరుస్తావా?"

"చెప్పండి నాన్నగారూ, భాగవతం చదవనా?"

అతను నీరసంగా నవ్వాడు. కూతురి తలను హృదయానికి హత్తుకున్నాడు.

"కాదమ్మా. నువ్వు డాక్టరీ చదివి, మన ఊళ్ళో వైద్య సహాయం లేక అల్లాడేవారిని ఆదుకోవాలి. నువ్వు డాక్టరువయితే ఏ లోకంలో ఉన్నా నా ఆత్మ శాంతిగా ఉంటుందమ్మా."

"తప్పక చదువుతాను నాన్నగారూ."

"పసిదానితో ఏం మాటలు బావా!" పాలు తీసుకుని వచ్చింది జయ. శైలజను లేవదీసి, అతనిచేత పాలు త్రాగించింది.

"జయా!"

"ఏం బావా!"

"యెలాగయినా శైలమ్మను డాక్టరీ చదివించు."

"నీవు యెక్కడికి వెళ్తావు. అలాగే చదివిస్తాను నిశ్చింతగా ఉండు" అన్నది చిన్నగా నవ్వుతూ.

"కాదు జయా! నాకు ప్రమాణం చెయ్యి. మీ అక్క మరణిస్తుంటే చూస్తూ, అసహాయుడనైన దృశ్యం నా గుండెలలో పదిలంగా ఉంది. అనుక్షణం సలుపుతోంది. ఆనాడే నిర్ణయించుకున్నాను. నా తల్లిని డాక్టరు చేయాలని" చేయిచాపాడు. జయ అతని చేతిలో చేయి వేసింది. అతని కళ్ళల్లో తృప్తి కన్పించింది. ఆ తృప్తితోనే కన్ను మూశాడు.



ఆ నాటినుండి శైలజది ఒకటే ధ్యేయం, ఒకటే కోర్కె. ఆ కోర్కె ఫలించటానికి జయమ్మ సహకారం కూడా చెప్పుకోదగ్గదే. ఆమె భర్త, సవతి కొడుకులు యెంత వారించినా, అందరికీ యెదురు నిల్చి శైలజను డాక్టరు చదివించింది. రెండు సంవత్సరాలకు పూర్వం భర్త కూడా పోయాడు. ఆమెకు సంతానం లేదు. మారుతి కుమారుని వెంట వెడుతూ శైలజను హాస్టల్లో చేర్చింది. తనతో చదువుకునే గోపాల్ అనే యువకుడు, శైలజను ఆరాధించి, ప్రాణంగా చూచుకొనేవాడు. అతనికి చిన్నతనంలోనే వివాహం అయింది. చట్టరీత్యా ఆ భార్యకు విడాకులు యిస్తానని వాదించాడు దానికి శైలజ అంగీకరించలేదు. అతనికి యెన్నో విధాలుగా నచ్చజెప్పి, భార్యను తెచ్చుకునే వాగ్దానం తీసుకుంది. కనీసం తనతో కలసి నర్సింగ్‌హోమ్‌లో పనిచేయమని కోరాడు.

"అది అసాధ్యం గోపీ, నాన్నగార్కి మరణశయ్యపై వాగ్దానం చేశాను" అన్నది. అక్కడ ప్రాక్టీసు పెడితే యెదురయ్యే ఇబ్బందులు గోపాలుకు తెలుసు. తన తండ్రితో చెప్పి, ఆమెను గవర్నమెంటు డాక్టరుగా పోస్టింగు చేయించాడు. తను సూర్యాపురం వెళుతున్నానని జయమ్మకు ఉత్తరం రాసింది. ఒంటరిగా పంపలేదు. నేను వస్తానని ఆమె రాసింది.

బండి ఆగడం, 'శైలూ' అన్న పిలుపు వినడంతో ఆలోచనలు కట్టిపెట్టి ఇటు తిరిగింది.

"వచ్చావా పిన్నీ!" ఆనందంగా వెళ్ళి మరచెంబు, బ్యాగు అందుకుంది. జయమ్మ పెట్టెలోకి యెక్కించే సామాన్లు చూచి ఆశ్చర్యపోయింది.

"ఇదంతా ఏమిటి పిన్నీ?"

"ముందు ఎక్కనియ్యి." ఆమె యెక్కి సామానులు సర్దింది.

"మరి అక్కడికి వెళ్ళాక మనకు బంధువులెవరమ్మా, స్వాగతం చెప్పి, వంటలు వార్పులు చేసేది?"

"అదేమిటి పిన్నీ! చినతాతగారి కొడుకులూ, అత్తయ్య లేరూ?

"చూద్దువుగాని పదమ్మా" అన్నది గుంభనంగా నవ్వుతూ.

"నేను అత్తయ్యకు ఉత్తరం వ్రాశాను."

"కొడుకులుంటే వచ్చేదేమో. తన కూతుర్లు మూడో క్లాసులూ ప్యాసవలేదు, డాక్టరీ చదివిన మేనకోడలికి స్వాగతం పలుకుతుందా? మీ నాన్నపోయి పది సంవత్సరాలు అయింది కదా, యెన్నిసార్లు వచ్చారే?" శైలజ జవాబు చెప్పలేదు. మౌనంగా తల వంచుకుంది. జయమ్మ హృదయము ఆర్ద్రమయింది. శైలజ తల హృదయానికి హత్తుకుంది.

"పెద్ద చదువులు కష్టపడి చదివావు. ప్రపంచాన్ని అర్థం చేసుకునే తెలివితేటలు అబ్బలేదు. ఈ పల్లెలో యెలా నెగ్గుకువస్తావో?" అన్నది కంపార్టుమెంటులోని వారు తమ వంకే చూస్తున్నారని తెలియగానే, ఇద్దరూ సర్దుకుని కూర్చున్నారు.

## 2

సూర్యపురం చిన్నిస్టేషన్. సిటీకి పాలు పెరుగు కూరలు తీసుకువెళ్ళే జనం దిగారు. ఊరికి స్టేషనుకు ఒక మైలు దూరం. సామానుతో బండి దిగిన శైలజకు పరిచయమున్న ముఖమే కన్పించనేలేదు. 'పిన్నిమాటే నిజం' అనుకుని బాధగా నిట్టూర్చింది.

"శైలూ! ప్లాస్క్ బండిలోనే ఉండిపోయిందే" జయమ్మ అరిచింది. అప్పటికే గార్డు విజిల్ వేశాడు. బండిలో వున్నతను ఫ్లాస్క్ తీసి అందించాడు.

"థ్యాంక్స్" అన్నది. బండి కదిలిపోయింది. ఫ్లాస్క్ తెచ్చి సామాన్లలో పెట్టింది. తను పుట్టి పెరిగిన ఊరు, ఈరోజు అపరిచితురాలుగా అడుగు పెడుతోంది.

"నమస్తే..."

"నమస్తే..." యాంత్రికంగా జవాబు చెప్పి తల యెత్తింది. యెదురుగా ఓ స్ఫురద్రూపి అయిన యువకుడు నిలబడి వున్నాడు. అతన్ని చూడగానే ఉలిక్కిపడింది. యెప్పుడో, ఎక్కడో చూచినట్టు అన్పించింది. అతని దుస్తులు అతి సాధారణంగా ఉన్నాయి. పైజామా, లాల్చీ వేసుకున్నాడు. నీకు లొంగుతానా అనుటు జుట్టు నుదుటిపై పడుతోంది



"మీరు....?"

"నేను ఈ ఊరిలో పంచాయితీబోర్డు ప్రెసిడెంటు దగ్గర గుమస్తాను"

యెందుకో క్షణం ఆమె హృదయాన్ని నిరాశలాంటిది ఆవహించింది. మరుక్షణమే మామూలుగా అయింది.

"నా పేరు రాజు, మీరు డాక్టరు శైలజాదేవి అనుకుంటాను."

"ఒట్టి శైలజను మాత్రమే."

అతను చిన్నగా నవ్వాడు. అతని నవ్వులో ఏదో ప్రత్యేకత కన్పించింది.

"ప్రెసిడెంటుగారు మీ కోసం బండి పంపారు."

"థ్యాంక్స్" సామాన్లన్నీ బండిలో పెట్టాడు అతను. టిక్కెట్టు యిచ్చి బయటకు వచ్చి, బండిని చూచి జడుసుకుంది.

"ఈ బండిలోనా యెక్కేది?"

"ఇక్కడ ఉండేవి ఇవేనండీ" జయమ్మకు జవాబు యిచ్చాడు.

"అయితే మేం నడిచి వస్తాం" అన్నది శైలజ.

"అది ఆరోగ్యానికి మంచిదే కాని, ఈ ఊళ్ళో కాస్త మంచి దుస్తులు ధరించినవారెవరూ నడువరు. అందరూ వింతగా చూస్తారు" అన్నాడు.

"మైగాడ్" విధిలేక పిన్నికి చేయూతనిచ్చి బండి యెక్కించింది. తను యెక్కబోయింది. మరుక్షణమే కాలు జర్రున జారింది. వెంటనే రాజు పట్టుకున్నాడు. ఆమె సన్నని నడుము పట్టి బొమ్మను లేపినట్టు లేపి బండిలో వదిలాడు.

"థ్యాంక్స్" అంది అలవాటుగా, అతను జవాబు చెప్పకుండా మరోదిక్కు చూస్తున్నాడు. బండి వెనకాల అతనను నడుస్తున్నాడు.

"యెవరు రాజుబాబూ" దారమ్మట ఎందరో అడగటం, రాజు ఓపిగ్గా జవాబు చెప్పడం జరుగుతోంది.

"యెవరబ్బాయివి బాబూ?" జయమ్మ అడిగింది. ఆ ఊర్లో కొందరిని యెరుగును. ఆమె బాల్యం అక్క దగ్గర గడిచింది.

"మాదీ ఊరు కాదండీ. బ్రతుకు తెరువుకోసం వచ్చాను" అన్నాడు.

"అలాగా?"

"రాజూ యెవరు వచ్చేది?" ఓ యువకుడు దర్పంగా అడిగాడు.

"కొత్త డాక్టరు గారు."

"అలాగా?.... అన్నట్లు హరిహరరావు కూతురు వస్తుందని విన్నామే,
అన్నాడు బండి దగ్గరగా వస్తూ.

"నమస్తే? నేను వారి అమ్మాయిని."

"ఓ... నీకు గుర్తుండి ఉండదు. నేను ఊరిలో కల్లా ధనవంతుడయిన
వీరభద్రం కొడుకును."

అతని వాలకం చూస్తే శైలజకు అసహ్యం కల్గింది. ఏకవచనంతో
సంబోధించడం అంతకన్నా నచ్చలేదు.

"సుందరంగారూ! స్త్రీలను గౌరవించి మాట్లాడటం మీ విధి."

"చాల్లేవోయ్" వెకిలిగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.

"మీరు రకరకాల మనుష్యులను చూడాలి మరి" అన్నాడు.

"ఏమో నాయనా, గడుసుగా ఉండటం రాదీ పిల్లకు. యెలా నెగ్గుకు
వస్తారు ఇలాంటి వారు?"

"కాలం, పరిస్థితులు అన్నీ నేర్పుతాయి. మీరు దిగులు పడకండి."

"అంతే అనుకోవాలి."

"ఏమిటి పిన్నీ సోది?"

"ఏం లేదులే. ఏం చదివావు అబ్బాయి?"

"పెద్దగా ఏం చదువలేదండీ. ఏదో బ్రతుకు తెరువు కోసం..." అన్నాడు

బండి ఊరు ప్రవేశించింది. లీలగా ఏవో జ్ఞాపకాలు... తను బడికి వెళ్ళటం
ఆడటం గుర్తుకు వచ్చింది. బండి ఓ భవంతి ముందు ఆగింది.

"రామ్మా! రా" వెంకయ్య యెదురు వచ్చాడు. చెంగున బండి దిగి అందరికీ
నమస్కరించింది. వెంకయ్యతో పాటు అతని ఆశ్రిత జనం ఉన్నారు.

"ప్రయాణం కులాసాగా జరిగిందా?"



"బాగానే జరిగిందండీ" అతనితోపాటు ఇంట్లోకి వెళ్ళింది.

"సామాన్లు యెక్కడ పెట్టించమంటారు?" రాజు వచ్చి అడిగాడు.
ప్రెసిడెంటుగారు శైలజవైపు చూచాడు.

"మా ఇల్లు నివాస యోగ్యంగా ఉందా?"

"నాకు అంతగా తెలియదమ్మా. మీ మేనత్త యెవరో టీచరుకిచ్చిందట,
ఈ మధ్య ఖాళీగానే ఉంది. యెందుకూ శ్రమ? మా ఇంట్లో ఒక గది అయితే
చాలదూ!"

"మీ అభిమానానికి కృతజ్ఞతలు, నాన్నగారు తనింట్లో దీపం వెలిగించే
వారు లేరని చాలా విచారిస్తూ ప్రాణం వదిలారు. ఆయన అంతిమకోర్కె ప్రకారం
ఆ ఇంట్లోనే ఉంటాను."

"అలాగే. లైటు లేదు కిరసనాయల్ దీపాలు."

"మరేం ఫరవాలేదు."

"రండి...." అతను లోపలికి తీసుకువెళ్ళాడు. "ఏమేవ్? ఈపూట
వీళ్ళిద్దరూ ఇక్కడే భోజనాలు చేస్తారు."

"మంచిది" ఆవిడ బయటికి రాలేదు. మర్యాదలు చెయ్యలేదు. ఒకసారి
వీరి వంక చూచి మళ్ళీ తనపనిలో లీనమయింది. జయమ్మకు అక్కడ వుండాలని
లేదు.

"వెంకయ్యగారూ! బావగారిపైనున్న అభిమానంతో నైతేనేం అమ్మాయి
ఈ ఊరి ఆడబడుచు అన్న మర్యాద వల్లనైతేనేమి బండిని పంపి, మీ గుమాస్తాను
పంపి, మీ సహృదయత చాటుకున్నారు. ఇంకా మిమ్మల్ని శ్రమ పెట్టటం భావ్యం
కాదు. క్యారియరు తెచ్చాము. భోజనాల ప్రయత్నాలు వద్దు" జయమ్మ నిక్కచ్చిగా
చెప్పింది.

"ఈ ఊరు వస్తూ క్యారియరు తేవాలా?"

"మీరింత మర్యాద చేస్తారని మాకు తెలుసా? ఇందరు బంధువులు
ఊళ్ళో ఉండి అది అనాధలా...." ఆమె కంఠం పూడుకుపోయింది.

"మీ బాధ నాకు తెలుసు. ఆనాడు నాకింత తెలివి ఉంటే హరిహరరావును
ఊరు వదలనిచ్చేవాడినా?"

"గతించిన విషయాలు యెందుకు, మళ్ళీ తీరికగా వస్తాం." శైలజ కదిలింది.

"మీ ఇష్టం మరి."

"నమస్తే" ఇద్దరూ వెనుతిరిగారు.

"అదేమిటమ్మాయ్? అలా వెళ్ళిపోవటం ఏం మర్యాద వంటకూడా అయిపోవచ్చింది" చెంగుకు చేతులు తుడుచుకుంటూ వచ్చింది ఆయన భార్య.

"మరేం ఫరవాలేదు పిన్నిగారు. ఈ ఊళ్లో ఉండేదాన్నేగా." జీతగాడు వెంటరాగా ఇద్దరూ ఇంటివైపు వెళ్ళారు. ఇళ్ళల్లోని ఆడవారు వింతగా తొంగిచూడ సాగేరు. అప్పటికే ఇల్లుచేరిన రాజు సామాన్లు సర్దిస్తున్నాడు. ఇల్లు చూడగానే ఆఖరుసారిగా తండ్రి ఆ ఇంటిని వదులుతూ పడిన ఆవేదన గుర్తుకు వచ్చింది. శైలజ కళ్ళు నిండుకున్నాయి. జయమ్మ యెరిగిన యిల్లే లోపలికి వెళ్ళింది. మధ్య గదిలో గోడలు పొగచూరి ఉన్నాయి.

"ఇదేమిటి?"

"ఈ ఇంట్లో ఉన్న మాస్టరు పెళ్ళానికి, ఈ పెద్ద ఇల్లంటే భయమట, అందుకే ఇక్కడ వంట పెట్టుకున్నారు.

"అవునులే వారికెందుకు ఇల్లు విషయం? శైలూ! అలా నిలబడి పోయావేం?"

"వస్తున్నా పిన్నీ." ఇంట్లోకి వెళ్ళింది.

"మరి మాకు సెలవు ఇప్పిస్తారా?" రాజు వచ్చి వినయంగా అడిగాడు

"అలాగే అబ్బాయి, ఒక చిన్న సహాయం చెయ్యి నాయనా! ఇద్దరు కూలీలను పంపగలవా?"

"ప్రయత్నిస్తాను. రేపు ఉదయం మాత్రం తప్పక పంపుతాను. వస్తాను డాక్టరుగారూ." అతను వెళ్ళిపోయాడు. బయటి హాలు శుభ్రం చేయించారు అక్కడే సామానులు పెట్టించింది.

"ఒంటిగంటవుతుందే! మొదట భోజనం చెయ్యి, తరువాత సర్దుకుందాం."

"నాకు ఆకలిగా లేదు పిన్నీ."



"మొదటిరోజు ప్రశాంతంగా ఉండు తల్లీ. యెంత విచారించినా గతించిన విషయాలు ఫలానికి రావు" చేతులు కడుగుకుని వచ్చింది.

"నువ్వూ రా పిన్నీ." ఇద్దరికి వడ్డించింది.

"పిన్నీ! ప్రెసిడెంటుగారి భార్య అలా ఎందుకు ప్రవర్తించింది."

"లౌక్యమే తల్లీ! ఇంకా యెన్ని చూడాలో? కలతలకు, కబుర్లకూ ఊళ్ళు మూలపట్టు" అన్నది.

ఇంతలో యెవరో వచ్చారు. శైలజ లేచి వెళ్ళింది. ఓ పన్నెండేళ్ళ కుర్రవాడు నిల్చుని వున్నాడు.

"ఏం కావాలి?"

"రాజుగారూ ఈ పెరుగూ, పళ్ళూ ఈ యింట్లో యిచ్చి రమ్మన్నారు."

"అలాగే. చాలా ధన్యవాదాలని చెప్పు" అన్నది బుట్ట, గిన్నె అందుకుని. ఆ కుర్రాడు వెళ్ళిపోయాడు.

"యెవరమ్మా?"

"రాజు పంపాడు..." చెప్పింది.

"అబ్బాయి ముఖం చూస్తే జమీందారి కళ వుట్టిపడుతుంది. దురదృష్టం చూడు గుమాస్తాగిరి చేస్తున్నాడు" అన్నది సంబరంగా. భోజనాలు పూర్తి అవగానే యిద్దరూ మంచాలు దులపటం మొదలు పెట్టారు.

"డాక్టరమ్మగారూ?" ఇందాకటి నౌకరువచ్చాడు.

"ఏం కావాలి?"

"పాత డాక్టరు రేపు వెళ్ళిపోవాలట. మిమ్మల్ని రమ్మన్నారు."

"పది నిమిషాల్లో వస్తాను" అని చెప్పి వచ్చింది. త్వరగా తయారయి అతని వెంట ఆస్పత్రికి వెళ్ళింది.

"గుడ్ ఆఫ్టర్ నూన్, నా పేరు వాజిద్ ఆలీ" పాత డాక్టర్ తనను తాను పరిచయం చేసుకున్నాడు.

"గుడ్ ఆఫ్టర్ నూన్. నా పేరు శైలజ."

"మీ గురించి విన్నాను, మీ వల్ల నాకీ పల్లెనుండి విముక్తి లభించింది. ధన్యవాదాలు" అన్నాడు.తరువాత స్టాఫ్‌నంతా పరిచయం చేశాడు. స్టోర్ చూపించాడు. స్టాక్ చెక్ చేసుకునేసరికి అయిదు గంటలయింది.

"మీరు వెళ్ళి రెస్టు తీసుకోండి. రేపు ఉదయం చూసుకుందాం."

"థ్యాంక్స్" అన్నది తల భారంగా ఉండటం మూలాన ఇంటికి త్వరగా వెళ్ళిపోవాలని బయటకు వచ్చింది.

"డాక్టరు గారూ! మా అమ్మాయికి నొప్పులు వస్తున్నాయి, ఆగిపోతున్నాయి త్వరగా రండి." ఓ వృద్ధురాలు ఆదుర్దాగా వచ్చింది.

"చూడవ్వా! డాక్టరూ మనిషే. అతనికీ అన్నపానాలు కావాలి. మరో గంట అయ్యాక ఆస్పత్రికి తీసుకురా."

ఆమె జవాబుకయినా యెదురుచూడకుండా లోపలికి వెళ్ళాడు.

"యెక్కడికి? నేను వస్తాను" లోపలికి వచ్చింది మెడికల్ కిట్టు కోసం.

వాజీద్ నవ్వాడు.

"కొత్తకదూ! ఉత్సాహంగానే ఉంటుంది మరి."

అతనికేం జవాబు చెప్పక ముసలమ్మ వెంట నడిచింది. అక్కడ చేరిన అమ్మలక్కలంతా దారి వదిలారు. శైలజ పరీక్ష చేసింది.

"ఏంటమ్మగారూ?"

"ఏం భయంలేదు. తొలిసారిలా ఉంది..... మీరంతా కాస్త బయట ఉంటారా?" అయిష్టంగా అందరూ దూరం జరిగారు. సిరెంజ్‌లో మందు ఎక్కి తండ్రిని తలుచుకుంది. "నాన్నా! నీ కోర్కె మేరకు ఈ ఊరు వచ్చాను. ఎలాం ఒడిదుడుకులయినా ఎదుర్కొనే ధైర్యం ప్రసాదించి, నన్నాశీర్వదించు" ఇంజక్ష చేసి, జాగ్రత్తగా మరోసారి అంతా చెక్ చేసింది. తను పట్టిన ఫస్టుకేస్.

ఏడు గంటల ప్రాంతంలో ఆ యువతి ప్రసవించింది. తల్లిని, బిడ్డ క్షేమంగా చూచాక భారం తీరిపోయింది.

"అమ్మా! మీరు హరిబాబుగారి అమ్మాయట కదా? అంతా బా మేతల్లీ" ముసలమ్మ కాళ్ళు పట్టుకుంది.



"ఛ, ఇదేం పని! లే ముందు, తప్పుకదూ."

"ధర్మరాజు, అందుకే తొందరగా పోయాడమ్మా! ఆయన ఊర్లో ఉండగా మాలాంటివారికి యెంత ధైర్యం..." మరో స్త్రీ చెప్పింది.

"అమ్మాయి జాగ్రత్త. రాత్రికి పాలు, రొట్టె ఇవ్వు".

"రొట్టెకు ముప్పావలా కావాలి. పాత బియ్యపు గంజి ఇచ్చేదా తల్లీ?"

"వద్దు." క్షణం ఆలోచించి తన పర్స్ తెరచి ఒక రూపాయి తీసి వృద్ధురాలి చేతిలో పెట్టింది.

"ఇంకా శ్రమ యెందుకు?"

"మరేం ఫరవాలేదు" బ్యాగు తీసుకుని ముందుకు నడిచింది.

"ఇంటి వరకు వస్తాను పద తల్లీ."

"నువ్వెళ్ళి, నీ బిడ్డను చూచుకో. డాక్టరుగారిని ఇల్లు చేర్చే భారం నాది" తల వంచుకుని నడుస్తున్న శైలజ తల యెత్తింది. రాజు నిల్చుని వున్నాడు.

"మీకేమయినా అవసరమేమో అని మీ యింటికి వెళ్ళాను. పిన్నిగారు కంగారుపడుతుంటే మీకోసం వచ్చాను."

"అలాగా! సమయమే తెలియలేదు" అతనితో ఆ నిర్మానుష్యమైన వీధిలో నడుస్తుంటే అదోలా అన్పించసాగింది. ఇల్లు చేరగానే జయమ్మ మందలించింది.

"ప్రాణాలకంటే మన విశ్రాంతి యెక్కువా."

"సరేలే. మొండి వాదన, స్నానం చెయ్యి."

"మరి నేను వెళ్ళిరానా?"

"మంచిది రాజూ, నేను చెప్పిన పని మరిచిపోకు."

"యెంత మాట." అతను వెడుతుంటే వెనుక నుండి చూస్తూ ఉండిపోయింది శైలజ.

## 3

"మీ ఆస్పత్రిలో ఉంటే ఇవ్వండమ్మా. నా దగ్గర డబ్బులు లేవు" దీనంగా అడిగాడు నడివయస్కుడు. అతనికి టి.బి. వచ్చే సూచనలు వున్నాయి. అందుకే మందులు రాసింది. అవి స్టాకులో లేవు, అతను తన అసహాయతను వెల్లడించాడు.

ఫొటో తీయించడానికి డబ్బులు లేవంటే గోపాల్‌కు ఉత్తరం వ్రాసి, అంతా ఉచితంగా కానిచ్చింది.

"మరి ఎలాగో చూడు. ఆస్పత్రిలో ఉంటే తప్పక యిచ్చేదానినే."

"నా జీతం అప్పులకే పోతుంది. మా యింటిది కూలి చేసి పిల్లలను, నన్ను సాకుతోంది. నా మందుల కేడిది?" దీనంగా చూచాడు. అన్నిరకాల జబ్బులకు మందులున్నాయి! బీదరికానికి మందు లేదు. ఓ నిట్టూర్పు వదిలింది. తన పర్సులోంచి పది రూపాయలు తీసి యిచ్చింది.

"చల్లగా ఉండు." అతను దీవించాడు. అతను కనుమరుగు అవగానే కాంపౌండరు వచ్చాడు.

"వాడు మందులు కొనడు డాక్టరుగారూ" నసిగాడు.

"అదేం?"

"తప్పతాగుతాడు. రాత్రికి పెళ్ళాన్ని చితకతంతాడు."

"అతనలాంటివాడు కాదు" అన్నది. కాంపౌండరు ఒకసారి ఆమెను చూ లోపలికి వెళ్ళాడు. మిగతా రోగులను చూచి, ఆస్పత్రిలో ఉన్న పేషెంట్ల దగ్గరకు వెళ్ళింది.

"అమ్మా! వీళ్ళిచ్చే నీళ్ళ పాలతో ఆకలి చావదు" ఒక వృద్ధురాలు దీనంగా చెప్పింది.

"చాల్లే ఇంటిదగ్గర అవి కూడా దొరకవుగా" నర్సు కసురుకుంది. శైల నర్సు వంక కోపంగా చూచింది.

"సరే మరో కప్పు పాలు ఇవ్వమని నేను చెబుతాను" వృద్ధురాలికి అభయ యిచ్చింది. రౌండ్స్ పూర్తి చేసుకుని బయటకు వచ్చేసరికి పన్నెండు దాటింది. వరండాలోకి చూచించి, రోగులు యెవరూ లేరు. వెను తిరుగబోతూ ఆగిపోయింది. స్టోరుగది కిటికీలోంచి, ఓ చెయ్యి ప్లాస్టిక్ బుట్టను గోడవారగా జారవిడిచింది. అదేమిటో కుతూహలంగా చూడాలని అక్కడికి వెళ్ళింది. అది తీసుకు వచ్చింది. దాన్నిండా మందులూ, టాబ్లెట్లూ, పెన్సిలిన్ ఇంజక్షన్లూ ఉన్నాయి. అయితే ఆ కాంపౌండరుదన్నమాట. అతన్ని పిలిచి అడిగింది.



"నాకేం తెలియదు డాక్టరుగారూ?"

"స్టోరు తీసే అవకాశము మనిద్దరికే ఉంది?"

"మీరు అలా అంటే ఏం చెప్పను? పై తాళం చెవితో యెవరయినా తీయొచ్చుగా!" నిజమేననిపించింది.

"ఇక నుండి యిలాంటివి జరగకూడదు. జాగ్రత్తగా ఉండండి" హెచ్చరించి, ఇంటికి వచ్చేసింది. మర్నాడు నిజంగా కాంపౌండరు చెప్పిందే నిజం అయింది. డబ్బు తీసుకున్న వ్యక్తి తప్పతాగి, భార్యను తన్నాడట. తల ద్వారానికి కొట్టుకుని రక్తం వచ్చిందట, కట్టు కట్టడానికి తీసుకు వచ్చారు. జరిగే వ్యవహారం చూస్తుంటే తల తిరిగిపోసాగింది. తను మూర్ఖురాలిలా అతనికి డబ్బెలా యిచ్చింది. అన్యమనస్కంగా పేషెంట్లను చూస్తోంది.

"అమ్మా! రచ్చించండి" ఓ యువతి వచ్చింది.

"ఏం జరిగింది?" చేస్తున్న పని ఆపి చూసింది.

"కడుపులో నొప్పి."

"పరీక్ష చేసింది. ఏం అంతు పట్టలేదు."

"ఏం తిన్నావ్?"

"ఏం లేదు!"

"నిజం చెప్పు".

"కూసింత నలతగా ఉంటే కాంపౌండరు ఆస్పత్రికెళ్ళినాను."

"కాంపౌండరు ఆస్పత్రి ఏమిటి?"

"ఏయ్ పిల్లా ! ఏమిటా గొడవ?" కాంపౌండరు ఉరిమి చూస్తూ గదిమాడు.

"మీరుండండి" కాంపౌండరును గదమాయించింది. "చెప్పేది సరిగ్గా చెప్పరాదూ" ఆ యువతిని అడిగింది.

"ఈయన గూడెంలో ఆస్పత్రి పెట్టినారు." అప్పటికి అర్థం అయింది. మందులు మాయం కావటానికి కారణం. కాంపౌండరును చీవాట్లు వేసి తనపని తను చేసుకుపోయింది. సాయంత్రం కూడా అన్యమనస్కంగానే పని చేసింది.

"ఏమిటి శైలూ! అలా వున్నావు?" జయమ్మ అడిగింది.

"ఏం లేదు పిన్నీ కొత్తకదూ" అంది. జయమ్మ పర్యవేక్షణలో ఇంట్లో కరంటు పెడుతున్నారు. రాజు చాలా సాయం చేస్తున్నాడని చెప్పింది. ఒకసారి పిలిచి మాట్లాడాలి అనుకుంది.

"సోమశేఖరం గారింట్లో జబ్బుట. రమ్మన్నారమ్మ." ఓ ఆజానుబాహు డయిన యువకుడు వచ్చి చెప్పాడు. అతను గుండెలు తీసిన బంటుట. అందుకే రౌడీలను పోషిస్తాడట.

"ఆస్పత్రికి రాకూడదూ?" జయమ్మ విసుక్కుంది.

"ఫరవాలేదు పిన్నీ, రోగి ఫలానా అని తెలిశాక వెళ్ళటం మన ధర్మం" బ్యాగు అతనికిచ్చి, వెనకాలే నడిచింది. గేటుదగ్గర రాజు యెదురు వచ్చాడు. నమస్కరించి, ప్రశ్నార్థకంగా చూచాడు. మరుక్షణమే ఏదో అర్థం అయినట్లు తలూపాడు.

"మీరు వెళ్ళిరండి. లెక్కలు పిన్నిగార్కి చెబుతాను."

అతని వెంట వెళ్ళింది. బయటనుండి చూడగానే ధనవంతుల యిల్లని తెలిసిపోతుంది.

"ఓ డాక్టరమ్మా!" లేవకుండానే లేచినట్లు చేశాడో నడివయస్కుడు. అతని నోట్లో పైపు వెలుగుతోంది.

"నమస్తే! ఎవరికి జబ్బు?"

"కూర్చోండి, నిదానంగా చూడవచ్చు. ఒరేయ్ కాఫీ పట్రా."

"వద్దు రోగులను చూచేటప్పుడు కాఫీ త్రాగే అలవాటు లేదు."

"సంఘంలో మసలాలంటే యెన్నో మంచి అలవాట్లు నేర్చుకోవాలి" అదోరకంగా నవ్వాడు.

"ఊ... . ఎలా వుంది పని?"

"బాగానే వుంది" అన్నది.

"కాంపౌండరు మా మనిషి, కావల్సినవాడు, కాస్త కనిపెట్టి ఉండండి" పైపులోంచి నుసి దులిపాడు.

"నా కర్థంకాలేదు."



"పెద్ద చదువులు చదివారు. ఈ మాత్రం అర్థంకాదా? గూడెంలో అతనేదో బీదవారికి సేవచేస్తుంటే మీరు అడ్డు తగిలారట."

"అతని పనులతో మాకేం ? ఆస్పత్రిలో మందులు మాయం చేయొద్దన్నాను."

"అతను మందులు మింగుతున్నాడా?"

"వాటిని అమ్మిన డబ్బు."

"అమ్ముతున్నాడని రుజువు చేయగలరా?"

"అవసరం వస్తే అన్నీ నిరూపిస్తాను. ఇంతకూ మీ యింట్లో జబ్బెవరికి?" చికాకుగా అడిగింది.

"నీ వల్ల కాదులే...." అతనిమాట పూర్తి కాకుండానే బ్యాగు అందుకుని చరచరా బయటికి వచ్చింది. తమ యిల్లు వున్న వీధిలోకి మరలేటప్పుడు వెనుక యెవరో వస్తున్నట్టు పసికట్టింది. వెనక్కు తిరిగి చూడగానే ఆకారం మాయం అయింది. ఎందరిలో వున్నా ఆ నడక గుర్తుపట్టగలదు. ఎందుకు అతను తనను అనుసరించినట్లు? ఈ విషయంలో మరీ వికలమయింది మనసు.

"ఏమ్మా! పేషెంటుకు చాలా సీరియస్‌గా ఉందా?"

"పేషెంటు లేదు, ఏం లేదు" జరిగిన విషయం చెప్పింది.

"అందుకేనా అంత బాధపడ్డావు. ఉద్యోగం అన్నాక ఇలాంటి అనుభవాలు తప్పవు. లే భోజనం చేద్దువుగాని."

"పిన్నీ! రాజు ఏవో లెక్కలు చూపాలన్నాడు, వచ్చాడా?"

"నీకు కన్పించాడా? రాలేదమ్మా." ఈ విషయం మరీ ఆశ్చర్యపరిచింది. రాజును వెంటనే పిలిపించి, తనను అనుసరించిన విషయం కనుక్కోవాలి అనుకుంది.

## 4

నాల్గురోజులు గడిచాయి! ఆ రోజు ఆస్పత్రినుండి వచ్చి టీ త్రాగి వరండా మెట్లపై ట్రాన్సిస్టర్ పెట్టుకుని కూర్చుంది. జయమ్మ పక్కింటివారితో కలిసి ఆలయానికి వెళ్ళింది. పాటలు వింటూ తలయెత్తింది. తననే గమనిస్తున్న రాజును చూడగానే, మరచిపోయిన కోపం మళ్ళీ వచ్చింది.

"నువ్వా?" అంది కొంచెం కఠినంగా.

"అవునండీ...." కలవరపాటుగా చూపులు తప్పించాడు.

"ఏమైనా పని వుందా?" అతను ఆశ్చర్యపోయాడు. యెప్పుడూ చిరునవ్వుతో పలుకరించే శైలజ, ఈ రోజు కఠినంగా మాట్లాడుతోంది. ఆమె ముఖంలో ప్రసన్నత మాయం అయింది.

"పిన్నిగారు నాకు కొంత డబ్బిచ్చారు. వైరుకొన్నాం, మిగిలింది ఇద్దామని వచ్చాను."

"ఓహో! ఆవిడ లేదు."

"మళ్ళీ వస్తాను." అతను వెనుతిరిగాడు.

"రాజూ!"

"అతనాగి వెనక్కు వచ్చాడు. ఏమిటన్నట్టు చూచాడు.

"ఓ ప్రశ్నకు జవాబు కావాలి."

"అడగండి."

"మొన్న సోమశేఖరం ఇంటినుండి నన్ను యెందుకు వెంబడించావ్?"

"మీరు చూచారన్నమాట."

"అవును, నాకు చాలా చికాకుగా ఉంది."

"అది సహజమేగా. చెప్పకపోతే మీకు కోపం వస్తుంది. వారంతా పశు బలంతో పనులు చేస్తారు. యెంత డాక్టరయినా మీరు స్త్రీలు, అబలలు, పరిస్థితుల విషమిస్తే..."

"అక్కడ పరిస్థితులు విషమిస్తాయని కలవచ్చిందా?"

అతను చిన్నగా నవ్వాడు. ఆ నవ్వును చూస్తే విచలిత అవుతుంది శైలజ. తలవంచి నేలమీద గీతలు గీయసాగింది.

"మధ్యాహ్నమే కాంపౌండరు .ప్రెసిడెంటు గారింటి దగ్గర ఇదంతా ఏకరువు పెట్టాడు. ఈ విషయం సోమశేఖరంగారికి ఒదిలిపేశారాయన. మీకు సాయంత్రం శ్రీముఖం వస్తుందని తప్పక తెలుసు."



"సారీ రాజూ! నిన్ను తప్పుగా అర్థం చేసుకున్నాను."

"ఫరవాలేదు. నేను మొదటే హెచ్చరిద్దాం అనుకున్నాను. సాటివారు చెపితే అందం, చందం. మాలాంటి వారం చెబితే అంత బావుండదని ఊరుకున్నాను.

"రాజూ నాకలాంటి భావన యెప్పుడూ రాదు. నాకీ పల్లెటూరి వాతావరణం తెలియదు. నిస్సంకోచంగా సలహా ఇవ్వవచ్చు" అన్నది.

"మీరు చాలా సరళ హృదయులు" అతను మందహాసం చేశాడు.

"కూర్చో రాజూ."

"పరవాలేదు. నేను వెళ్ళిపోతాను, పిన్నిగారు వచ్చాక వస్తాను."

"అలాకాదు కూర్చో, నాకు చిన్నప్పటి నుండి, స్నేహితులతో ఉండటం అలవాటయింది. ఇక్కడ పిచ్చి యెత్తినట్లుగా ఉంది" అతను పూర్తిగా క్రింది మెట్టుపై కూర్చున్నాడు.

"వెంకయ్యగారు యెలాంటివారు?"

"కొన్నాళ్ళుపోతే మీకే తెలుస్తుంది."

"భయం లేదు. నాకు తొందరగా మనుష్యులు అర్థం కారు. అందుకని" అన్నది. అతను తలతిప్పి ఆమె వంక చూచాడు అమాయకంగా, పచ్చిపాలవలె తెల్లగా వున్న ఆమె కళ్ళు చూస్తే నిజంగా ఆమె ముగ్ధ అనిపించింది.

"అతను స్వతహాగా చాలా మంచివాడు. అతని చుట్టూ తిరిగే గ్రహాలు ఆయన మంచితనాన్ని దుర్వినియోగం చేస్తారు."

"సోమశేఖరం, కాంపౌండరు బంధువులా?"

"ఊళ్ళోని అవినీతి పరులంతా అతని బంధువులే."

"చాలా జాగ్రత్తగా ఉండాలన్నమాట" నిట్టూర్చింది.

"పాత డాక్టరు చాలా మంచివాడే. ఈ ఊరి వారి రాజకీయాలు భరించలేక అతను వారిలో ఒకరుగా మారిపోయాడు."

"ఇదంతా చూస్తుంటే యెందుకు వచ్చానా అన్పిస్తోంది."

"చూడండి మీకు చెప్పగలవాడిని కాను. అయినా చెప్పక తప్పదు. మీరొక పవిత్రాశయంతో ఈ ఊళ్లో అడుగుపెట్టారు. అది సాధించటం అంత సులువు కాదు. మంచికి, చెడుకు సంఘర్షణ తప్పదు."

"అది నిజమేకాని, యిందాక నువ్వన్నట్టు అబలను, వారి పశుబలం ముందు నిలువగలనా?"

"మీరు మీ రక్షణ విషయంలో నిశ్చింతగా ఉండండి. నా రక్తంలోని ఆఖరిబొట్టు కూడా అబలల రక్షణార్థం ధారపోస్తాను. మీరు నమ్మండి."

"థాంక్స్ రాజూ! ఈ పల్లెలో కూడా నాకో సహృదయుడయిన స్నేహితుడు లభించాడంటే యెంతో సంతోషంగా ఉంది" అన్నది. అతని ముఖంలోని ఆవేశం చూస్తే భయం వేసింది. నరాలన్ని పొంగి వున్నాయి. ఇద్దరూ చాలాసేపు మౌనంగా గడిపారు. గేటుతీసుకుని ఓ కాషాయవస్త్రధారి ప్రవేశించాడు.

"హరి ఓమ్... ఏమి అందమైన జంట. శివపార్వతుల్లా ఉన్నారు. కాశీయాత్ర చేయాలని సంకల్పించాను. ఏదయినా దానం..." అంటూ పాత్ర ముందుకు చాపాడు.

అతని మాటలకు ఇద్దరూ కలవరపడ్డారు. శైలజ ముఖంలోకి ఎరుపురంగు వచ్చేసింది. కలవరపాటు అణచుకుని ఇంట్లోకి వెళ్ళి అతనికి ఒక రూపాయి తెచ్చి యిచ్చింది. రాజు కూడా జేబులో చేయిపెట్టి చేతికందిన చిల్లర అతని ముందు పోశాడు. భిక్షకుడు ఆనందంగా దాన్ని తీసుకుని జోలిలో వేసుకున్నాడు

"యాత్రల నుండి వచ్చేసరికి పుత్రలాభం కల్గుతుంది" అంటూ ఆశీర్వదించి వెళ్ళిపోయాడు. రాజు అక్కడ ఉండలేనట్టు వెడతానని చెప్పకుండా వెళ్ళిపోయాడు. శైలజ అక్కడే కూర్చుంది. ఆమె హృదయం మూగగా నిట్టూర్చింది. తనను అత్యధికంగా అభిమానించే గోపీ వివాహితుడు. తను అత్యధికంగా అభిమానించే వ్యక్తి విద్యాహీనుడు. సృష్టిలో విపర్యయాలు చిత్రంగా ఉంటాయి.

"శైలూ! దీపం లేకుండా కూర్చున్నావేమిటే?"

"చీకటి పడిందా పిన్నీ?"

"ఇదెక్కడి చిత్రమే" ఆమె నవ్వింది. ప్రసాదం, గన్నేరు పువ్వు చేతిలో పెట్టింది.



"నీ దేవుడిని ఏం కోరుకున్నావ్ పిన్నీ?"

"చెప్పనా?"

"చెప్పమనే కదా!"

"మా ముగ్ధకో గట్టి జంటను ప్రసాదించమని."

"ఈ స్తంభం చాలా గట్టిగా ఉంది. దీనికి కట్టేస్తావేమిటి ఖర్మ" భయం నటించబోయి నవ్వేసింది.

"ఏం వేషాలే! చూడు వెతుకుతానో లేదో" ఛాలెంజి చేస్తున్నట్టు ఇంట్లోకి వెళ్ళిపోయింది. కరంటు ఫిటింగ్ అయింది. మరో వారం రోజులకు కనెక్షన్ యిస్తామన్నారు. జయమ్మ దీపాలు వెలిగించింది. వాకిట్లో బండి వచ్చి ఆగింది. అందులోంచి దిగిన స్త్రీని చూచి శైలజ పోల్చుకోలేదు. కాని జయమ్మ పోల్చుకుంది.

"ఓ నువ్వా జానకమ్మ వదినా? మేనకోడలంటే యెక్కడలేని ఆపేక్ష కలిగినట్టుందే?" హాస్యంగా అంటూ ముందుకు వెళ్ళింది.

"ఆనాటికీ ఈనాటికీ ఏం మారలేదే జయా!" నవ్వింది జానకమ్మ. శైలజ హాల్లో చాపవేసి, అత్తపాదాలు స్పృజించింది.

"దీర్ఘసుమంగళివై, నా అన్న వంశాన్ని నిలుపవే!" ప్రేమగా శైలజ తలపై చేయి వేసింది. అందరూ కూర్చున్నారు.

"శైలజ రాసిన ఉత్తరం అందలేదా?"

"అందింది. నాకు వంట్లో బావుండక జవాబు రాయలేదు. వస్తుందిగదా, నా దగ్గరకు రాక ఎక్కడికి పోతుంది, నాకంటే అయినవారెవరున్నారు అనుకున్నాను. సరాసరి వెంకయ్య యింటికి వెళ్ళారట. అది విని మా పెద్దమనిషి మండిపడటం. మా అమ్మాయి వెళ్ళవద్దన్నది. అయినా రక్తసంబంధం ఇలా వచ్చాను."

"నెల రోజులకు రక్త సంబంధం గుర్తుకు వచ్చిందా?"

"పోసియ్యి పిన్నీ, అత్తయ్యకు తీరలేదేమో" శైలజ అడ్డుకుంది.

"నా తల్లే యెంత మాటన్నావు! అంతా అన్నపోలికే." మెటికలు విరిచింది జానకమ్మ.

"మీరంతా ఒకటేలే. అత్తా కోడళ్ళు మాట్లాడుతుండండి. బియ్యం పడేసి వస్తాను."

"ఇదిగో జయా! నా కోసం వండకు."

"మేం అంటరాని వారమా?"

"శైలమ్మా! మీ పిన్ని చిన్నప్పటి నుండి యింతేనే పుల్లవిరుపు మాటలు… అదీను, ఇదేం పరాయి ఇల్లా? నా పుట్టిల్లు" అన్నది గర్వంగా.

"వదినవుగా హాస్యం ఆడుతుందిలే అత్తయ్యా."

"ఆడనీ నాకేం భయం. తీరిక చేసుకుని ఒకసారి రావే శైలజా, వదిన… మరదళ్లూ అంతా యిక్కడే వున్నారు."

"అలాగే వస్తానత్తయ్యా" జానకమ్మ తన కష్టసుఖాలు చెబుతుంటే వింటూ కూర్చుంది. భోజనాలు అయ్యాక, మరోసారి రమ్మని చెప్పి వెళ్ళిపోయింది.

"రేపోసారి వెళ్దామా పిన్నీ?"

"ఏం ప్రేమే మీ అత్తది?"

"నీకు చాలా పట్టింపు పిన్నీ."

"ధర్మతల్లి బయలుదేరింది."

"కోపం వచ్చిందా పిన్నీ?"

"నీ అమాయకతకు నవ్వు వస్తుంది."

"నువ్వు అనుకున్నంత అమాయకురాలిని కాదు పిన్నీ." అన్… అభిమానంగా.

"నెల రోజులనుండి కలుగని ఆప్యాయత అకస్మాత్తుగా వచ్చిందేమి…

"ఎందుకో నీకర్థం అయితే చెప్పు."

"నేను చెప్పడం ఎందుకులే. నువ్వే విందువుగాని రేపు వెళ్ళి."

"రేపు వెళ్ళటానికంగీకరించావన్న మాట.!!" పక్కమీద వాలింది. రో… పని అయిపోగానే గండం గడిచినంత హాయిగా వుంటుంది. ఇండ్లకు ర… డబ్బున్నవారి పిలుపు. మమ్మల్ని చూడలేదని డబ్బులేని వారి గుణుపు. ఆ తరు… …రోజులు వరకు ఎక్కడికి కదలటానికి వీలులేక పోయింది.



వాకిట్లో ఆగిన బండి చూచి యెదురు వచ్చింది జానకమ్మ. రెండిళ్ళ మధ్య మైలుదూరం. నడువగలనని శైలజ మొండికేసినా జయమ్మ వినలేదు.

"వచ్చావు యెలాగో" అన్నది.

"ఎలాగేమిటి బండిమీదే వచ్చా" నన్నది జయమ్మ.

"నీ ఛలోక్తులకేం రా." ఇంట్లోకి వెళ్ళారు. జానకమ్మ కూతుర్లు ముగ్గురూ వంటినిండా నగలతో తమ ఐశ్వర్యాన్ని చాటుతున్నారు. శైలజ నవ్వింది. వారిని పదేళ్ళప్పుడు తండ్రిని చూడటానికి వస్తే చూసింది. శైలజను చూస్తే డాక్టరన్న నమ్మకం కలుగనట్లు వుంది. అతి సాధారణమైన చుక్కల వాయిల్ చీర తెల్ల జాకెట్టు వేసుకుంది. చెవులకు రింగులు, చేతులకు రెండేసి గాజులు, మెడలో సన్నని చైను తప్ప మరే ఆడంబరం లేదు. హాస్పిటల్‌కు వెళ్ళేటప్పుడు తప్ప, ఉత్తపుడు వాచీ కూడా పెట్టుకోదు.

"ఏమమ్మోయ్ మరదలా! మా కాబోయే తమ్ముడికి బాగా కూడబెతున్నావా ఏం" పెద్దకూతురు అడిగింది.

"యెందుకు వదినా?"

"మాలాంటి వారం కూడా నైలాన్‌లు, సిల్కులు కడుతుంటే, డాక్టరువుగా! అంత కాపీనం దేనికమ్మా?"

"అది ఒకరొకరి అభిరుచిలే" కాఫీలు వచ్చాయి.

"మీరందరూ వుండగానే ఓ మాట అడుగుతాను జయా! దానికి మిగిలిన ఆప్తులం నీవూ, నేనే కదా."

"కానియ్యి. ఆలస్యం దేనికి?"

"ఆఁ ఏం లేదు, యెంత చదువు చదివినా ఆడపిల్ల పెండ్లి చేసుకోవాలి కదా!"

"ఆడపిల్లే ఏం ఖర్మ. మొగాడికీ పెళ్ళి అవసరమే."

"నాకు మాటలు రావే. సూటిగా అంటాను ఆఁ..... పెద్దమ్మాయి ఆడబడుచు పోయింది, ఆమె భర్తకు ముప్పై ఏళ్ళకు మించి వుండవు. బి.ఏ.

చదివి టీచరుగా చేస్తున్నాడు. ఒకే పిల్ల. అమ్మమ్మ దగ్గరే వుంటుందనుకో. శైలజను యిస్తే ఇక్కడే పడి ఉంటాడు."

"శైలజను ఏలుకునేవాడు కావాలి, పడి ఉండేవాడు కాదు" జయమ్మ పుల్ల విరిచినట్టు చెప్పింది.

"కోపం యెందుకే."

"యెవరికీ కోపాలు వద్దు. నేను మిమ్మల్ని చూచిపోదామని వచ్చాను. వివాహం చేసుకునే రోజు మీకు తెలియజేస్తాను" శైలజ అన్నది.

"అంత కోపం యెందుకు? అతనికి పెళ్ళాం దొరకదా?" జానకమ్మ కూతురు తుర్రున లేచి పోయింది. శైలజ ఏదో అనబోయింది. పినతల్లి వారించటంతో ఊర్కుంది. మరో పది నిముషాలు ముళ్ళమీద ఉన్నట్టుండి లే వచ్చేశారు. గేటు ముందు వెంకయ్య నిలుచుని ఉన్నాడు. అతన్ని చూడగానే జయమ్మ బొమలు ముడిపడ్డాయి.

"నమస్తే!"

"నమస్తే! మా యింటివైపు రావటమేలేదు?" అన్నాడు వారితో పా ఇంట్లోకి వస్తూ.

"తీరిక దొరకదు."

"మీ బంధువును చూడటానికి తీరిక దొరకలేదూ. మేం యెంత మర్యా యిచ్చినా పై వారమే కదా." జానకమ్మ భర్త, వెంకయ్య బద్ధ విరోధులని రా చెప్పినమాట గుర్తుకు వచ్చింది జయమ్మకు.

"మీరలా అనుకోవద్దు. నాకంతా బంధువులే. అత్తయ్య వచ్చిం వెళ్ళాను."

"మా ఆవిడరాలేదని కదూ ఆరోపణ, అదెక్కడికి వెళ్ళదు పొలం గురి దావా పడేద్దామా? నీవు అంగీకరిస్తే మంచి ప్లీడరును మాట్లాడుతాను" వెలిగించుకున్నాడు.

"ఆలోచిద్దాం" అన్నది.

"ఆలోచించు" చాలాసేపు తన గొప్పతనం చెప్పుకున్నాడు. జయ కాఫీ తెచ్చింది. కాఫీ త్రాగి లేచాడు.





"అందరిళ్ళమ్మట తిరగటం అంత మంచిది కాదమ్మా!" హెచ్చరించి వెళ్ళిపోయాడు.

"వీడింటి చుట్టూ తిరిగితే ఒరిగేదేమిటో?" జయమ్మ సణుక్కుంది. శైలజకు తల తిరిగిపోసాగింది. స్వతంత్ర భారత దేశంలో పౌరులకు స్వతంత్రంగా ఒకరింటికి వెళ్ళే హక్కు లేదన్నమాట! భోజనం సరిగ్గా చేయలేక పోయింది. 'ఒక మంచి కార్యం సాధించాలంటే అడుగడుగునా సమస్యలే.' అన్న రాజు మాటలు గుర్తుకు రాసాగాయి. ఆ రోజు తరువాత మళ్ళీ కన్పించలేదు. యెందుకనో? రేపోసారి కబురు పంపాలి అనుకుని నిదుర పోయింది.

## 5

సాయంత్రం రోగులు యెక్కువ రావటంతో చీకటి పడేవరకు ఉంది. ఇంటికి వెడదామని బయలుదేరింది. నర్సు 'రోజీ' పిల్లాడికి బావుండలేదని మందు తీసుకుని వెళ్ళిపోయింది. ఆ రోజు కాంపౌండరు రానేలేదు. వాచ్‌మెన్‌కు చెబుతుండగా మసక చీకట్లో యిద్దరు మనుష్యులు ఓ వ్యక్తిని నడిపించుకు వచ్చారు. అతన్ని చూడగానే ఆశ్చర్యపోయింది! 'రాజూ' అన్న కేక ఆమె నోటినుండి అప్రయత్నంగా వెలువడింది.

"అవునమ్మా. చాలా రక్తం పోయింది." వాళ్ళు అప్పటికే మెట్లు ఎక్కారు. వెనుతిరిగి ఆస్పత్రి తీసింది. అతను నీరసంగా ఉన్నాడు. వాళ్ళు తెచ్చి చెకింగ్ బెడ్‌పై పడుకోబెట్టారు. త్వరగా రక్తం తుడిచి కట్టు కట్టసాగింది.

"మీలో ఒకరు ఇక్కడ ఉండండి. రెండోవారు మా యింటికివెళ్ళి వేడిపాలు తీసుకురండి" అన్నది.

"పాలు. అవి వద్దు డాక్టర్...."

"రాజూ నీవు నా పేషంటువి. నోరు మూసుకుని చెప్పినట్టు విను" కసురుకుంది. డెట్టాలుతో కడిగి కట్టు కట్టింది. కట్టు పూర్తి అవుతుండగా ఆదుర్దాగా జయమ్మ వచ్చింది.

"రాజును కొట్టటానికి యెవరికి చేతులు వచ్చాయే."

"ఉష్! పెద్దగా మాట్లాడకు పిన్నీ, అతని చెవులు గింగురుమంటాయి."

"ఈ పాలు తాగు రాజూ" గ్లాసులో పోసి యిచ్చింది. శైలజ చేతులు కడుక్కుని వచ్చింది. పాలగ్లాసు అందుకుని కృతజ్ఞతా పూర్వకంగా చూచాడు అతన్ని తీసుకు వచ్చిన మనుష్యులలో ఒకతను వచ్చి అతని బట్టల దుమ్ము దులిపాడు. శైలజ ఓ ఇంజక్షన్ కూడా చేసింది.

"ఇప్పుడు చెప్పు రాజూ! ఈ అత్యాచారం చేసింది యెవరు?"

"యెవరయినా స్నేహితులు మాత్రం కాదులెండి." నవ్వటానికి ప్రయత్నించాడు.

"అది తెలుసు. యెలా జరిగింది?" జయమ్మ రెట్టించింది.

"తెలుసుకుని లాభం ఏమిటమ్మా?"

"ఇతనో మొండి ఘటం. మీరయినా చెప్పండి" బయట నిలబడిన వ్యక్తి వంక చూచింది.

"మాకేం తెలియదమ్మా? ప్రెసిడెంటుగారి పొలాలు వెంబడి వస్తున్నాం మా కంటే ముందు రాజుబాబు నడుస్తున్నారు. తోటమలుపు దగ్గిర అబ్బా అ అరుపుకు మాకు తెలివివచ్చి చూద్దుకదా, రక్తం కారుతోంది. గోడ ఆసరా చేసుకుని తోటమూలకు నిల్చున్నారు. డాక్టరమ్మ ఉంటారో ఉండరో అ జడుసుకుంటూ వచ్చాం. వారున్నారు భగవంతుని దయవల్ల." అతను చేతు జోడించి, లెంపలు వాయించుకున్నాడు.

"నయం ప్రాణం తీసేవారు."

"మంచి వాళ్ళకు రోజులు కావమ్మా! నాకు తెలుసు ఆ సుందరం బా చేయించాడు."

"రంగన్నా ఊరి విషయాలన్నీ నీకే కావాలి." రాజు విసుగ్గా చూశా రంగన్న తగ్గిపోయాడు.



"విని మనసులు పాడు చేసుకోవటం తప్ప, లాభం లేదు. రంగన్నా నువ్వు నాతోరా. బంగారయ్య డాక్టరమ్మ గార్ని పంపి వస్తాడు." శైలజకు కోపం లాంటిది వచ్చింది.

"రోజూ నా కెవరూ కాపలా రావటంలేదు. మేం వెళ్ళగలం రంగన్నా, మీ బాబుగార్ని జాగ్రత్తగా తీసుకువెళ్ళు." స్టెతస్కోప్ తీసుకుని చరచరా బయటకొచ్చింది. జయమ్మ అనుసరించక తప్పలేదు.

"యెందుకే కోపం?"

"పెద్దగొప్ప! ఎవరో చెబితేనేం పోజులు" అన్నది విసుగ్గా.

"పాపం ఏం కావాలన్నా ఇంటి మనిషిలా చేస్తాడే, రాత్రికి వచ్చి వేడిగా అన్నం తినమంటే పోయేది."

"రంగన్నా, బంగారయ్యా ఉన్నారుగా."

ఇంటికి వచ్చి స్నానం పూర్తి చేసింది. అప్పటికే కోపం చల్లారిపోయింది. రాజు చెప్పింది నిజమే. తెలుసుకుని ఏం లాభం? తన కోపానికి నవ్వుకుంది.

"పాపం రాజు ఆకలితో పడుకుంటాడేమో పిన్నీ."

"రంగన్నో, బంగారయ్యో పెడతారులే" పిన్నీ తన మాట తనకే తిప్పికొట్టిందని తెలుసుకుంది. మాట్లాడక తిరిగి పడుకుంది. బయట యెవరో పిలిస్తే విసుగ్గా లేచింది. జయమ్మ వంట ఇంట్లో ఉంది.

"యెవరూ?"

"నేను ప్రక్క ఇంట్లో పనిచేస్తానమ్మా. రాజుబాబు మీకు ధన్యవాదాలు చెప్పమన్నారు. క్యారియర్ రేపు పంపిస్తారట."

"క్యారియరా!"

"అదేనండీ! ఇందాక అమ్మగారు నా చేతికిచ్చి పంపారు" అని తుర్రుమన్నాడు. పిన్ని చతురతకు నవ్వుకుంది.

మర్నాడు రాజును చూసి ఆస్పత్రికి వెళ్దామని తయారయింది. దారిలోనే మాలగూడెం నుండి మనిషి వచ్చాడు. ఎవరో కనలేక ఆయాసపడుతున్నారని,

అక్కడ కాన్పు చూసి ఆస్పత్రికి వచ్చేసరికి జనం కిటకిట లాడుతున్నారు. అందరికి ఇంజక్షను మోజే.

"సూదిమందయితే తగ్గునేమో డాక్టరమ్మా."

"ఈ జ్వరానికి సూది మందు అక్కరలేదు." ఆవిడ ముఖం చిన్నబోయింది.

"బలానికి టానిక్కులు రాసిస్తావా?"

"చూడండి! మీ జ్వరం తగ్గాక రాస్తాను. మందు, టానిక్కు ఒకేసారి పుచ్చుకోకూడదు" అమెకు నచ్చచెప్పింది.

"ఆ గోలీల కంటె పొడవుగా వుండే గోలీలు మంచివటగా డాక్టరమ్మా?" ఓ సేఠుగారు అడిగారు.

"అన్ని రోగాలకు పొడవు గోలీలు యివ్వరు."

"ఓహో! అందమైన డాక్టరు ఆస్పత్రిలో ఉంటే అందరికీ రోగాలు వస్తాయిలా ఉందే...." నవ్వుతూ సుందరం వచ్చాడు.

"మీరు అవతల వెయిట్ చెయ్యండి."

"నన్ను అలగా జనంలో కూర్చోమంటావా?"

"మీకు ఖరీదయిన జబ్బా?"

"నేనెవరో తెలుసా?"

"నన్ను కూడా కొట్టిస్తారా?"

అతను ఉలికిపడ్డట్టు చూశాడు. ఇక వాదన కూడదు. మంచితనంతో సాధించాలని, బయటకు వచ్చి స్థంబానికి ఆనుకుని నిల్చున్నాడు. అందరు వెళ్ళేసరికి ఒంటిగంట అయింది. ఆఖరు పేషెంటుగా అతనే మిగిలాడు.

"క్షమించాలి, మిమ్మల్ని చాలాసేపు నిలుచోబెట్టాను."

"ఫరవాలేదు. మీరు తెలివయినవారు."

"అంటే?"

"ఇప్పుడు మన మాటలకు అంతరాయం కలుగదు." ఉవ్వెత్తుగా వచ్చిన కోపాన్ని బలవంతంగా మింగింది.

"మీరు సైకాలజిస్టులా ఉన్నారే." నవ్వింది. ఆ నవ్వు అతనికి వ్యంగ్యం



"ఇంతకీ ఏం జబ్బో చెప్పారు కాదు."

"అది మీరు నిర్ణయించాలి."

"బాధేమిటో?"

"ఒక జబ్బుని చెప్పనా?"

"అబ్బా? అన్ని జబ్బులున్నాయా?"

"అందమైన ఆడపిల్లలను చూడగానే గుండె దడ, తీయని బాధ..."

"చాలు, రోగ లక్షణాలు పూర్తిగా తెలిశాయి." త్వరగా నాల్గు పంక్తులు రాసి, ఆ కాగితం కవరులో పెట్టింది దానిపై అడ్రసు రాసింది. అతనికిచ్చింది.

"మందులు యిక్కడ లేవా?"

"మీ జబ్బు చాలా ముదిరిపోయింది. ఎర్రగడ్డ ఆస్పత్రిలో మా ప్రొఫెసరున్నాడు. అతనికి ఉత్తరం రాశాను" అన్నది. నవ్వు ఆపుకుంటూ, గోడ దిక్కు తిరిగింది నర్స్.

"డాక్టర్?"

"నౌ యు కెన్ గో."

అతను కోపంగా లేచి, కవరును ముక్కలు ముక్కలుగా చించి పారేశాడు. ఏవో అనబోయేలోపల రాజు, రంగన్నా వచ్చారు. అందరినీ కొర కొర చూస్తూ వెళ్ళిపోయాడు.

"యెలా వుంది రాజూ?"

"కీచకుడు యిక్కడవతరించాడే?" ఆమెకు సమాధానం చెప్పకుండానే అడిగాడు.

"అలాంటివి తెలుసుకున్నందు వల్ల లాభంలేదు."

అతను నవ్వుకున్నాడు. తనమాట తనకు తిప్పి కొట్టినందుకు.

"ఎలా ఉంది?"

"మీ దయవల్ల చాలా నయం అయింది." అతని గాయానికి మళ్ళీ కట్టుకట్టింది.

"మీకు చాలా శ్రమ యిస్తున్నాను."

"అయితే పనివదిలి ఇంట్లో కూర్చోమంటావేమిటి నా వృత్తిధర్మం నేను నెరవేరుస్తున్నాను. మధ్యాహ్నం అయింది. ఇంటికి పద భోజనం చేద్దువుగాని."

"మన్నించండి తల్లీ. ఈపూట మా ఆడవారు వండుతున్నారు." రంగయ్య చెప్పాడు.

"మీ ప్రెసిడెంటుగారు వచ్చారా?"

"వారి నౌకరుతో సానుభూతి వచనాలు పలకమని చెప్పి పంపారు. మాలాంటి వారి గుడిసెలకు ఆయన వస్తారా?"

"సరే. వెళ్ళి విశ్రాంతి తీసుకో." ఇంటివైపు నడుస్తుంటే రాజు అ మాటలే పదే పదే గుర్తుకు వస్తున్నాయి. తను వీలు చూచుకొని పోయి రావాల్సింది అతని గుడిసెకు.

# 6

ఊరంతా మలేరియా వ్యాపించి ఉంది. ఒక్క క్షణం ఊపి పీల్చుకొనటానికి వీలులేదు. మూడు గంటలకు ఆస్పత్రి మూసి ఇంటి వచ్చేసరికి, యెదురింటావిడ, జయమ్మ హోరా హోరీగా పోట్లాడుతున్నా ఆకలివల్ల అసలే చికాకుగా ఉంది.

"ఏమిటి పిన్నీ?"

"చూడవే! ప్రతిరోజూ ప్రహరీగోడచుట్టూ బాగు చేయిస్తాను. సాయంత్ర అయ్యేసరికి పెంటకుప్పలా చేయిస్తుంది. పిల్లలందరూ అక్కడే కక్కుసుకు పోతా దొడ్లోకి పంపరాదూ అంటే పోట్లాడుతోంది."

"పోట్లాడక ! గోడదాటి నీ ఇంట్లోకి వస్తే అను, బజారంతా తాత జాగీరులా మాట్లాడుతోంది."

"చూడమ్మా! పిన్నికేం తెలియదు మీరు వెళ్ళండి నేను చెబుతాను."

"ఏమిటే! నన్నే దోషిని చేశావు!"

"ఇంట్లో మాట్లాడుకుందాం పద పిన్నీ" ఇద్దరూ లోపలికి వచ్చా

కంచాలు బోర్లించి వున్నాయి.



"నాకు ఆలస్యం అయితే నువ్వు తినేసెయ్యకూడదు పిన్నీ?"

"నువ్వు ఆటలాడి వస్తున్నావ్. నేను రాళ్ళు పగలగొడుతున్నాను తింటానమ్మా తింటాను." వ్యంగ్యంగా అంది.

"బాబోయ్! పిన్నికి కోపం వచ్చింది." బాత్ రూమ్ వైపు వెళ్ళింది. భోజనాలు అయ్యాక, విశ్రాంతి తీసుకుంటుండగా ఇందాక పోట్లాడినావిడ భర్త వచ్చాడు.

"మీ ఆవిడ అన్న మాటలు సరిపోలేదా, నువ్వు వచ్చావ్."

"అందుకు కాదమ్మా, మా పెద్దోడికి చాలా జ్వరం వచ్చింది. కాస్త డాక్టరమ్మను పిలుద్దామని."

"డాక్టరూ మనిషే. ఇప్పుడే వచ్చి విశ్రాంతి తీసుకుంటోంది."

"సరేనమ్మా మళ్ళీ వస్తాను."

"అక్కరలేదు. ఆగు" బ్యాగు తీసుకుని, అతని వెనకాల వెళ్ళింది. పిల్లవాడు చలితో వణికిపోతున్నాడు. తల్లి శైలజను చూడగానే లేచిపోయింది. సిగ్గు కాబోలు.

"యెప్పటినుండి జ్వరం?"

"సాయంత్రం వచ్చేవాడు ఆటలు చాలించి. ఈ పూట నాల్గు గంటలకు ముందే వచ్చాడు. ఏమిటని చూస్తే చలికి ఒణికిపోతున్నాడు. ఒల్లు పేలిపోతుంది."

ఊరంతా అదే జ్వరం. జ్వరం చూచి, టాబ్లెట్లు యిచ్చింది. ఇంజక్షను కూడా చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పింది.

"వాళ్ళమ్మను పిలవండి, ఆహారం ఏమివ్వాలో చెబుతాను."

"ఏమే- ఇలారా" కేక వేశాడు.

"ఏమిటి?' ఆవిడ సంకోచంగా వచ్చింది.

"రాత్రికి అన్నం, రొట్టెలాంటివి ఇవ్వకండి. పాలు కాఫీ ఏదడిగినా ఇవ్వండి. జ్వరం తగ్గకపోతే వచ్చి చెప్పండి."

"అలాగే సాయంత్రం ఏదో అన్నాను..."

"మీరు తడబడనవసరం లేదు. మధ్యాహ్నం పోట్లాట విషయమేనా? బాగా గుర్తు చేశారు" ఆవిడ భయంగా చూచింది, భర్తతో చెబుతుందేమోనని.

"మా పిన్నిది క్రొంచెం కరుకు స్వభావం. దొడ్డి, మూత్రం వలన నష్టం యెవరికి? ఏ అంటు వ్యాధి అయినా పిల్లలకు త్వరగా సోకుతుంది. మా ఇంట్లో పిల్లలు లేరు. మీ మంచిగూర్చే చెప్పింది. మలమూత్రాలు బహిరంగంగా విసర్జించడం ఆరోగ్యానికి మంచిది కాదు."

"అసలు సంగతేమిటి?" అతను భార్యవంక చూచాడు.

"వంటింటి రాజకీయాలు లెండి" అన్నది.

"నిజమేనమ్మా! ఇక నుండి పిల్లలను మరుగు దొడ్లోకి పంపుతాను."

"చాలా మంచిది, పొరపాటు అందరివల్లా జరుగుతుంది. దా దిద్దుకోవటం గొప్పవారి లక్షణం, వస్తాను."

"ఆ బ్యాగ్ ఇటివ్వండి నేను తెస్తాను." అతను బ్యాగ్ అందుకున్నాడు

ఆ రోజు నిశితం ఇంటికి వస్తూనే టీ త్రాగి మళ్ళీ ఆసుపత్రికి వెళ్ళింది. దారి కిరువైపులా మ వీధులు గమనించింది. ఎటు చూచినా చెత్తా, చెదారం. పారుతున్నా విసర్జన, మురుగు కాలువలు నిండి, కొన్ని ఇండ్ల ముందు నుండి ఎవరూ వాటిని గూర్చి పట్టించుకునేలా లేరు. పదినిముషాల్లో ఆసుపత్రి చేర ఆ రోజు అరగంట పట్టింది. ఆమె మనసంతా చికాకుగా ఉంది. భారతదేశం పల్లెలు బాగుపడవు కాబోలు.

అక్కడ పని పూర్తి అయ్యేసరికి ఏడుగంటలు దాటింది. రాజు భుజ ఓ స్త్రీ వేళ్ళాడుతోంది. అతని వెనకాల నల్గురైదుగురు స్త్రీలు, పురుషులు వచ్చా

"నా కొంప కూల్చావుకదే తల్లీ...." ఓ స్త్రీ ఏడుస్తోంది.

"ఏమిటిది రాజూ! ఏమయింది?"

"మా ప్రక్కన ఉండే రాముడి భార్య. భర్త చేసేది బంట్రోతు పని. ఏళ్ళు దాటలేదు. నల్గురు పిల్లలు. మళ్ళీ గర్భం వచ్చింది. ఏదో నాటు మం మింగింది గర్భస్రావం కోసం. అది వాతం కమ్మింది" అంత హడావిడి రాజు మాటలకు ముగ్ధురాలయింది.



పడుకోబెట్టాడు. "మీరు కాసేపు మౌనంగా ఉండండి" ఏడ్చేవారిని అదిలించాడు.

ఆ స్త్రీని పరీక్ష చేసిన శైలజకు ముచ్చెమటలు పోశాయి.

"ఆలస్యం అయింది రాజూ" అంటూనే ఇంజక్షన్ చేసింది, నర్సు సాయంతో ఆమె బట్టలు మార్చింది. అయినా బ్లీడింగు ఆగలేదు.

"డాక్టరమ్మా!"

"ఉష్ ! మాట్లాడకు" ఆ అమ్మాయి భర్తను నర్సు అదిలించింది.

"ఆపరేషన్ చేసి పిండం తీసెయ్యవచ్చుగా" గుమ్మంలో నిలబడి రాజు సలహా యిచ్చాడు.

"అంతవరకు ప్రాణం నిలుస్తుందా?" మెల్లగా గొణుక్కుంది. పల్స్ చాలా బలహీనంగా ఉంది. రోగి భయంకరంగా అరుస్తూంది. ఇంజక్షన్ పనిచేసిందిలా వుంది. అరుపులు ఆగిపోయాయి.

"యెలా ఉందమ్మా?"

"ఏం చెప్పలేను!" శైలజకు తెలుసు కొడికట్టిన దీపంలా వున్న ప్రాణంలో వేడి తగ్గిపోతోందని. నిస్సహాయంగా రోగి చెయ్యి పట్టుకుని నిల్చుంది. ఆ చెయ్యి కర్రలా బిగుసుకు పోయింది.

"డాక్టర్!" నర్సు పిలిచింది.

"అయామ్ సారీ! టెల్ దెమ్ టు టేక్ ఎవే! ప్రక్క గదిలోకి వెళ్ళిపోయింది. ఉద్యోగంలో చేరాక మొదటి మరణం ఇది.

బయట ఏడ్పులు హృదయ విదారకంగా విన్పిస్తున్నాయి. అరగంటకు నెమ్మదిగా ఏడ్పులు దూరం అయ్యాయి.

"డాక్టర్".

"యస్ నర్స్"

"మీరు చాలా అప్‌సెట్ అయ్యారు."

"ఆలస్యంగా తెచ్చారు నర్స్."

"మన ప్రయత్నలోపం లేదు. రండి మిమ్మల్ని వదిలిపోతాను" యాంత్రికంగా లేచింది. నర్స్ వెంట ఇల్లు చేరింది.

"వెళ్ళొస్తాను మేడమ్."

అప్పటికి తన ఆలోచనల నుండి తేరుకుంది.

"ఒంటరిగా యెలా వెళ్తావు?"

"మా ఇల్లు దగ్గరే మేడమ్. టేకిట్ ఈజీ" రోజీ వెళ్ళిపోయింది.

"ఏమమ్మా అలా వున్నావు?"

"ఏం లేదు పిన్నీ. పని యెక్కువయింది, తల భారంగా ఉంది."

"యెక్కడ చూచినా జ్వరాలే కదా, స్నానం చెయ్యి."

స్నానం చేసింది. భోజనం చెయ్యాలని లేదు. తను కూర్చోకపోతే పిన్ని తినదు. అందుకే బలవంతంగా కూర్చుంది. 'నువ్వు పడుకో పిన్నీ' అని మెడిక జనరల్ తిరగేస్తూ ఆలోచిస్తోంది. దేశంలో అనావృష్టి, దారిద్ర్యం, రోగాలు వీటికి విముక్తి లేదా? సగం రోగాలు అజాగ్రత్త వల్ల వచ్చేవి. ఈ మనుష్యుల జాగ్రత్త నేర్పేది యెలా? ఏం తోచక బయటికి వచ్చింది, గేటు తీసి యెదురి వారిని కేకవేసింది.

"డాక్టరమ్మగారా! అబ్బాయికి జ్వరం కాస్త తగ్గింది."

"సంతోషం, అందుకే పిలిచాను." గేటువేసి వెనక్కు వచ్చింది. జయ అలసిపోయిందేమో నిదురపోయింది. గతవారమే పట్నం నుండి తెప్పించి టేబిల్ లైటు వేసుకుని హాల్లో కూర్చుంది. కరంటు వచ్చాక ప్రాణానికి హాయి ఉంది. జరిగిన విషయాలు అన్నీ గోపాల్‌కు రాశాక మనసు శాంతించి కవరు మూసేస్తుండగా అడుగుల చప్పుడు అయింది. వెనుతిరిగింది. రా వచ్చాడు.

"ఇంత రాత్రివేళ తలుపు తీసిపెట్టారేం?"

"పరధ్యాస రాజూ."

"నాకు తెలుసు మీరు చాలా మెత్తని మనసుగల వారు. అందుకే చ పోదామని వచ్చాను."

"దహన సంస్కారాలు పూర్తి అయ్యాయా?"

"రేపు ఉదయం చేస్తారు. ఆ అమ్మాయి పుట్టింటివారు రావాలి."



"కూర్చో రాజు."

"ఇప్పుడు కాదు. అత్యవసరంగా పని ఉందండి వెంకయ్యగారు కబురు పంపారు. మీరు తలుపులు వేసుకోండి" తలుపులు వేసుకున్నాక అతను వెళ్ళిపోతూ గేటు వేసుకున్నాడు. ఇక ఆలోచిస్తే తలనొప్పి వస్తుందని నిద్రమాత్ర మింగి పడుకుంది.

"యెప్పుడూ పడుకోదు" అంటూ జయమ్మ కుదిపితే లేచింది. అప్పటికే ఎనిమిది దాటింది. మాత్ర ప్రభావం వల్ల యింకా మత్తుగానే ఉంది.

"ముందే లేపొద్దా పిన్నీ?"

"ఏం ముంచుకు పోలేదు." త్వరగా తయారయి పిన్ని యిచ్చిన కాఫీ త్రాగాక తల భారం తగ్గింది.

ఆ రోజు ఆదివారం. ఉదయమే ఆస్పత్రి పని. సాయంత్రం వచ్చి బయట కూర్చుంది. పినతండ్రి, పిన తండ్రి కొడుకులు వచ్చారు. చాలా ప్రేమగా 'అమ్మాయీ' అంటూ మాట్లాడి తమ ఇంటికి ఆహ్వానించి వెళ్ళిపోయారు. జయమ్మ విరుచుకు పడింది.

"వేషాలంట వేషాలు! దావా వేస్తానని తెలిసి వస్తున్నారు."

"రానీ పిన్నీ! దావా లేకుండానే పని జరగవచ్చుగా."

"ఎంత ధర్మాత్ములే!" విసురుగా లోపలికి వెళ్ళిపోయింది. ఆమె తీవ్రతకు నవ్వుకుంది. పిన్నే లేకపోతే? ఆ ఆలోచన కూడా భరించలేదు తను.

"నమస్తే."

"రా! రాజూ, మీ వెంకయ్యగారూ త్వరగా వదిలారే."

"ఆయన లేరు. బడి విస్తరణకు అప్లికేషన్ పెట్టారట. పని యెంతవరకు వచ్చిందో చూడాలని వెళ్ళారు."

"ఆదివారం ఆఫీసులన్నీ బంద్‌గా..."

"మీకు తెలియదు. పెద్దమనుష్యుల పనులు ఆఫీసుల్లో జరగవు. ఇళ్ళ దగ్గరో, క్లబ్బులలోనో జరుగుతాయి."

"కూర్చో" మరో కుర్చీ చూపించింది. అతను దగ్గరలో వున్న మట్టి అరుగు దులిపి కూర్చున్నాడు.

"చాలా ఫార్మాలిటీస్ పాటిస్తావు." నవ్వింది.

"ఏమిటో మాట్లాడాలన్నారు."

"వీధిలో నడుస్తుంటే చికాకుగా ఉంది రాజూ! ఈ అశుభ్రత పోగొట్ట ఉపాయమే లేదా? శుభ్రతకు దారిద్ర్యం అడ్డు వస్తుందా?"

"రాదు, ఉన్నవారి వీధులు ఏం గొప్పగా ఉన్నాయని ? మీ బాబాయి గారుండే వీధిలో అడుగు పెట్టలేక, వీధిలోకి గొయ్యి తీసి, మరుగుదొడ్లు కట్టారు ఈగలు వాసన భరించలేం. డబ్బు లేదా, ఖర్చు చెయ్యరా అనుకుంటే, పండుగల పేరిట, పబ్బాల పేరిట దండిగా ఖర్చు చేస్తారు. స్త్రీలంతా యాభై రూపాయలకు మించిన చీరలే కడతారు. ఒక వంక ఈ గోల, రెండో వంక పేడకుప్పలు!"

"అందుకే బయట నుండి యెవరొచ్చినా మొదట మన దేశంలో అశుభ్రతనే హేళన చేస్తారు."

"ఈ విషయం అర్థంకాదా వీరికి అంటే అన్నీ తెలుసు. అందరి సుపుత్రులు బి.ఎస్సీలు, డాక్టరీలు, బి.ఏ.,లు చదువుతున్నారు."

"మనమేదో ఆలోచించాలి రాజూ."

"తెలియని అమాయకులకు తెలియజెప్పవచ్చు. మిడిమిడి జ్ఞానస్తుల కేమ చెబుతారు! టైటుఫ్యాంట్లు, చేతికి వాచి, చేతిలో పత్రిక పట్టుకుని తిరగట విద్యావంతుల లక్షణం అనుకునే యువకులూ, మ్యాచింగ్ దుస్తులతో సినిమ తారలను అనుకరిస్తూ తిరిగే యువతులూ, వారిని చూచి మా పిల్లలంత నాగరికు లేరని మురిసే పెద్దలూ, ఉన్నంతవరకూ మన ఊర్లు బాగుపడవు" అన్నాడు

"నువ్వు మంచి వక్తవు రాజూ!"

"మీకు పరిహాసంగా ఉంది. నేను ఊళ్ళో అడుగుపెడుతూనే రంగన్న పరిచయం అయింది. అతని భార్య తల్లిని మరిపించింది. అందుకే వెంకయ్యగా మేడ గది ఇస్తానన్నా, తెలగలవారి గుడిసెల దగ్గర గుడిసె వేసుకుని ఉంటున్నా మొదట అక్కడి చెత్తా, చెదారం, దుర్గంధం చూస్తే పారిపోవాలనిపించింది

"ఇంకా వారు విద్యా హీనులు, ధనహీనులు పాపం."



"అయినా వారు నా మాటను మన్నించారు. అయితే చాలా శ్రమ పడ్డాం అనుకోండి. మీరంతా అంటారే "రోమ్ వాజ్ నాట్ బిల్ట్ ఇన్ ఏ డే" అలాగే, రెండు సంవత్సరాలకు ఆ ఇల్లూ, వీధులు శుభ్రం అయ్యాయి, అందరూ శ్రమదానం చేశారు. సెప్టిక్ లాట్రిన్స్ కట్టటానికి."

"అయితే ఒక వీధిలో సాధించావ్. యెంతవరకు చదివావు రాజూ!"

"యెందుకలా అడుగుతున్నారు."

"ఊరికనే...."

"నాకు తెలుసులెండి. ఇంగ్లీషు సామెత వాడానని అడుగుతున్నారు. ఏదో అక్కడా ఇక్కడా వింటాంగా! నేనుండేది పంచాయితీ ఆఫీసులోనే కదా, ఉపాధ్యాయులు వస్తుంటారు."

"అయితే చదివి పరీక్షలకు కట్టకూడదూ?"

"ఈ రోజులలో చదువును చూస్తే, విద్యా విహీనుడుగా ఉండటమే మేలు అనిపిస్తుందండీ."

"మీదేవూరు?" అతన్ని నిశితంగా చూస్తూ అడిగింది.

"ఆ వివరాలు అవసరం అనుకుంటే మీకే ముందు చెబుతానులెండి. మీ బాబాయి వాళ్ళు వచ్చి వెళ్ళారట. వారితోనే శుభ్రత కార్యక్రమము మొదలు పెట్టండి."

"ఇక్కడ టీచర్లను కొందరిని చూడాలి రాజూ."

"వారెవరి వల్లా సహకారం లభించదు. అంతా కుటుంబాలున్నవారే. ఇంటికి రాగానే ప్రయివేట్లపని."

"మా బాబాయి వాళ్ళొచ్చారని నీకు యెలా తెలిసింది?"

"ఊరిలో ఏ మూల ఏం జరిగినా హెడ్ క్వార్టరు కందుతుంది!"

"వెంకయ్యగారింటికా?" ఆశ్చర్యంగా చూసింది.

ఇంతలో ఆంబోతు ఘింకారం చేస్తూ గేటులో ప్రవేశించింది. శైలజ కుర్చీ వెనకాల పచ్చని మొక్కలు కన్పించాయి. అటే పరుగు తీసింది. దాని వేగం చూసి శైలజకు యెటూ తప్పుకోవటానికి వీలులేక పోయింది.

"రాజూ!" అంటూ కేకవేసి అతని వైపు ఉరికింది. ఆమె తల అతని ఛాతీని గుద్దుకుంది. అతను ఒక క్షణం అలాగే తన్మయత్వంలో మునిగిపోయాడు. మరుక్షణమే ఆమెను దూరం జరిపి, ఆంబోతువైపు ఉరికాడు.

"రాజూ, వద్దు."

"మీరు వరండాలోకి పదండి...." కుమ్మడానికి వచ్చిన రెండు కొమ్ములను బలంగా పట్టుకున్నాడు. ముఖం నరాలన్ని ఉబ్బాయి. దాన్ని ఆపాడు. ఇంతలో గేటులోంచి మనుష్యులు దూసుకు వచ్చారు.

"ఇదెక్కడి పశువురా తండ్రీ. కొంచెం ఏమారనివ్వదు."

వారు తాళ్ళు తెచ్చి దాన్ని కట్టారు.

శైలజకు వణుకు తగ్గింది. ముందుకు వచ్చింది. రాజు వంక ప్రశంసాపూర్వకంగా చూచింది.

"ఎవరిదీ దున్నపోతు?"

"ఇంకెవరిది. సోమశేఖరంగారిది మీరిలా వదలి ఎవరి ప్రాణాలు తీస్తారయ్యా?"

"కట్లు తెంచుకుంది." వారు మరో మాటలేక వెళ్ళిపోయారు.

"ఇతని చుట్టూ అన్నీ క్రూరమృగాలేనా?" ఆ రోజు వచ్చిన యువకుడి తలుచుకుంటూ అంది.

"ఇతరుల కొంపకు నిప్పుపెట్టేవారికి ఎప్పుడూ ఎవరు తంతారోనని భయమే!" రాజు తేరుకున్నాడు. ఆమె మాత్రం ఇంకా ఏదో పులకింత అనుభవించినట్టే ఫీలవుతుంది. 'ఛ' తను ఇంత బేల అయిందేమిటి? మందలించుకుని యథాస్థానంలో వచ్చి కూర్చుంది.

"నాకు సెలవు యిప్పించండి. మళ్ళీ కనిపిస్తాను." ఇటు తిరగకుండా వెళ్ళిపోయాడు.

ఏమిటి? ఆ రోజు అంతే. అతను భావావేశానికి లోనవుతున్నాడా? అది చూపలేక వెళ్ళిపోతున్నాడా?

"అమ్మాయ్ పకోడీలు వేశాను" జయమ్మ పిలిచింది.



"పిన్నీ, నువ్వు ఇందాక బయటికి రాలేదు. ఎంత గండం గడిచింది!" జరిగింది చెప్పింది.

"భగవంతుడు రాజును చల్లగా చూడనీ తల్లీ" అన్నది. అంతా విని సాయంత్రం ఓసారి వెంకయ్య ఇంటికి వెళ్ళింది. అతని భార్య ఈసారి బాగానే మాట్లాడింది.

"ఏదైనా మందుంటే చెప్పమ్మా ఒకటే నీరసం."

"రేపు రాజును పంపండి, మందు పంపుతాను."

"పిన్నిగారూ, ఊరంతా చలి జ్వరాలు వస్తున్నాయి. బాబాయిగార్కి ఇందరు తెలుసుకదా, ఇంటి చుట్టూ చదారం, గుబురు మొక్కలు తీయిస్తేం!"

"వాటివల్ల జ్వరాలు వస్తాయా?"

"దోమలు వస్తాయి, వాటివల్ల చలి జ్వరాలు వస్తాయి."

"ఏమోలే. ఈసారి గూడం జనం వచ్చినప్పుడు తీయమంటాను."

"ఎవరితోనన్నా చేయించు. అది నా కనవసరము, శుభ్రంగా ఉండాలి. ఊరి కంతటికి పెద్ద వెంకయ్యగారు ఆయన యిల్లు ఆదర్శంగా వుండాలి." శైలజ ఆశించినట్లే ఆమె ముఖం వెలిగిపోయింది.

"అలాగే తల్లీ. పాతకాలపు భవనమా, ఏదో ఇలా గడిచిపోతుంది. ఉండు కాఫీ త్రాగి వెడుదువుగాని" అలాగే ఇదిక్కడ పెట్టు, అదక్కడ పెట్టు అంటూ సలహాలు యిచ్చింది. ఆమె ఉన్న అరగంటలో పాతికమంది ఆశ్రిత జనులు వచ్చారు. ఆయన లేడని పంపింది.

"వస్తాను పిన్నిగారూ!"

"అలాగే అప్పుడప్పుడు రామ్మా."

"తప్పక. మీరు చెప్పాలా! రాగానే మీ దగ్గరకు రాలేదా? మీరు తీరిక చేసుకుని రండి."

"అలాగే వస్తాను." ఆవిడ్ని చిరునవ్వుతో సాగనంపింది. ప్రతివారితో ప్రేమగానే జయించడం ఉత్తమము అనుకుంది. బంట్రోతును తీసుకుని వస్తుంటే దారిలో సుందరం కన్పించాడు.

"నమస్తే."

"నమస్తే." ముఖం ముడుచుకున్నాడు.

"మీకింకా ఆ రోజు కోపం పోనట్టుందే? జోకులు కేకుల్లా తీసుకోవాలి" చిరుగా నవ్వింది. సుందరం కరిగిపోయాడు.

"మీ ఇంటికి పిలుచుకు పోరాయేం?"

"నాకు సిగ్గుగా వుంది పిలువటానికి మా ఇంట్లో వాళ్ళెవరూ చదువుకోలేదు."

"బావుంది, చదువు రానంత మాత్రాన సిగ్గుపడాలా. దొంగతనం చేస్తే, నీతి మాలి ప్రవర్తిస్తే సిగ్గుపడాలి గాని," అతను తేలుకుట్టిన దొంగలా చూచాడు. ఇక పిలువకపోతే బావుండదని తమ యింటికి పిలిచాడు. వాళ్ళు ఇంటికి వెళ్ళేసరికి తండ్రి ఏవో వడ్డీ లెక్కలు చేస్తున్నాడు.

"ఓ డాక్టరమ్మా!"

"నమస్కారం" అన్నది వినయంగా.

"మనిల్లు చూస్తానంది నాన్నా" సుందరం చెప్పాడు. రాజు సుందరం మాటలలో ఎంత తేడా! అందరిని మన్నించి మరీ మాట్లాడుతాడు రాజు.

"అలా నిలబడి పోయావేం." అతని వెనకాల లోపలికి నడిచింది. హాల్లో ఖరీదయిన సోఫా అడ్డదిడ్డంగా పడి వుంది.

"ఏమేవ్" అన్నాడు గట్టిగా.

"వస్తున్నా!" ఓ యువతి వచ్చింది. వంటినిండా బంగారం ఉంది. శైలజను చూస్తూనే ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి.

"నమస్తే" ప్రతి నమస్కారం చేయకనే లోపలికి వెళ్ళిపోయింది.

"నేను అందుకే పిలువనిది."

"పరవాలేదు" అన్నది. "నీ లీలలు తెలుసు కాబట్టి అలా ఏవగించుకుంది" అని మనసులో అనుకుని.

"మీ అమ్మగారిని చూస్తాను."

""ఆవిడ ఇంతకంటే చాదస్తురాలు" అన్నాడు.



"అమ్మా!"

"ఏమిట్రా? మల్లెవతో పిల్లను ఎంటేసుకొచ్చిన వంట. నాగమణి ఏడుస్తుంది." అంటూ బయటికి వచ్చింది. శైలజ నమస్కరిస్తే తలాడించింది ఎగాదిగా చూడసాగింది.

"నేనీ ఊళ్ళో క్రొత్త డాక్టరునమ్మా. హరిహర రావును యెరుగుదురా వారి అమ్మాయిని."

"ఆయనను యెరక్కపోవటం ఏమిటి? బంగారం వంటి మనిషి. గుమస్తాను నమ్మి, అంతా పోగొట్టుకుపోయాడు. వదినా, వదినా అంటూ ప్రాణం పెట్టేవాడు, రామ్మా" అని ఆప్యాయంగా పిలిచింది.

"అయితే మీరు పెద్దమ్మగారన్నమాట. అన్నయ్యగారు పిలుచుకు వచ్చారు. ఏది వదిన? మాట్లాడాలి." సుందరం ముఖం మాడిపోయింది.

"నాగమణీ! రావే" ఆవిడ పిలిచింది.

"ఏమత్తయ్యా?" ఆవిడ కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"నీకు యెక్కడలేని అనుమానమే! డాక్టరమ్మట, అంబలా మా యింటికి వచ్చావు. దీన్ని పరీక్ష చేయమ్మా, పెళ్ళై నాల్గు ఏళ్ళు, ఇంతవరకు పిల్లా, పీచు లేదు" అన్నది సంబరంగా.

"ఎన్నేళ్ళు?"

"ఇరవై ఒకటి."

"మంచిది. రేపు అన్నయ్యతో ఆస్పత్రికి పంపండి. అన్నీ పరీక్ష చేసి, ఆపరేషన్ అవసరమనుకుంటే చేద్దాం."

"అలాగే తల్లీ, పట్నం తీసుకుపోరా 'అని పోరితే వింటాడా? ఒక్కడూ, పిల్లా, పీచు మా ముందు తిరిగితే సంబరం."

"కాదు మరీ. చీకటయింది. వెళ్ళిరానా?" లేచింది.

"సుందరం..." జాడేలేదు. "ఒరేయి సీతాలు! డాక్టరమ్మను పంపించరా" ఆవిడ చెప్పింది. దూరం అవుతోంటే. ఆమె మాటలు చెవుల్లో పడ్డాయి.

"ఏమయ్యా! విన్నావా? ఈమె మన హరిబాబు కూతురట. అంతా తండ్రిపోలికే" సీతాలు ఊరి విషయాలు చెబుతుంటే వింటూ ఇల్లు చేరింది.

“చీకటి పడింది రాలేదే అని చూస్తున్నాను.” జయమ్మ వాకిట్లో నిల్చుని అంది.

“ఊరి పెద్దలను దర్శించుకు వచ్చాను పిన్నీ” అంది లోపలికి వెడుతూ.

# 7

రాజు మనసంతా అశాంతిగా ఉంది. మాటి మాటికి శైలజ నవ్వే గుర్తుకు వస్తుంది. ఆమె ఆకర్షణ నుండి తప్పించుకోవాలని వెళ్ళడం మానాడు. ఈ రోజు చాలా అవసరమైన పనంటూ కబురు చేశారు. వెళ్ళక తప్పదు. గతం వర్తమానమూ కళ్ళముందు కదలాడుతున్నాయి. బలవంతంగా ఓ నిట్టూర్పు వదిలి, బట్టలు మార్చుకున్నాడు. నెమ్మదిగా శైలజ ఇంటివైపు బయలుదేరాడు. వరండాలో కుర్చీలలో కూర్చుని కాఫీ త్రాగుతున్నారు.

“రా..... రాజూ! ఇక నీకు కావల్సిన చోటికల్లా ఇతనితో వెళ్ళు గోపీ” అన్నది సంబరంగా. రాజును చూస్తూనే గోపాలం బొమలు ముడిపడ్డాయి. రెండు నిమిషాలకు ప్రసన్నంగా విప్పుకున్నాయి.

“హల్లో రాజశేఖర్!... మీరు నన్ను గుర్తించలేదా?”

“నా పేరు రాజు. మీరే నన్ను గుర్తించడంలో పొరపాటు పడ్డారు.”

“ఇట్ ఈజ్ ఇంపాసిబుల్ ! మీరు డాక్టరు వ్యాసమూర్తి కుమారులు. తిరుపతి కాలేజీలో ఎం.ఏ. చదువుతున్నారు...”

శైలజ పకా పకా నవ్వేసింది.

“మీరు పొరపడుతున్నారు. నేను గుమస్తా రాజును. కావాలంటే ఊరంతా గుర్తిస్తుంది” చిరునవ్వుతో సమాధానం యిచ్చాడు.

“నా మతి పోగొట్టేలా వున్నావు. మాకు ఊరంతా తిప్పి చూపి, చేసిన మర్యాదలు మరచిపోగలనా? శైలూ గుర్తుందా? నేను వారం రోజులు అత[illegible] [illegible]వుంటే, అందరూ ఉడుక్కున్నారు.” గోపి శైలజ వంక చూచాడు



“అదెలా సాధ్యం? సినిమా కాదు! ఒకే వ్యక్తి డబుల్ రోల్ వెయ్యటానికి!... రాజూ! ఒకమాట చెప్పు, నీకంటే పెద్దవారు గాని, చిన్నవారు గాని తోబుట్టువులున్నారా?”

“అంత అదృష్టం నాకు లేదు. నేను ఒక్కడిని. పుట్టగానే అమ్మకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఆకలి బాధతో అల్లాడుతూ మరణించింది. “రాజూ.... రాజూ... అంటూ ఆ దృశ్యం యీ జన్మలో కాదు, మరో జన్మలో కూడా మరిచిపోలేను.” ఆ మాటలన్నప్పుడు అంత గంభీరంగా ఉండే రాజు పసివాడిలా కన్పించాడు. అతని కళ్ళమ్మట నీరు వచ్చేసింది.

“సారీ రాజూ, నేనే యెక్కడో పొరపడ్డాను. ఫర్ గెట్ఇట్. మరిచిపో–” గోపీ లేచి రాజు భుజం తట్టాడు.

“పిలిపించారట?” మామూలుగా అవుతూ అడిగాడు రాజు.

“ఉదయం నేను ఆస్పత్రిపనులు చూచుకుంటాను. ఇతనికి తోటలూ, దొడ్లూ చూపించు. దగ్గరలో పొలం దొరికితే కొంటాడట... ఇతని భార్య” శైలజ పరిచయం చేసింది.

“అలాగే ఒక అరగంటలో వచ్చేస్తాను. వెంకయ్యగారికి చెప్పాలి. యీలోగా మీరు తయారు అవండి.”

రాజు వెళ్ళిపోయాక కూడా గోపీ పరధ్యాసగానే గడిపాడు.

“ఇంకా నీ తిరుపతి రాజశేఖరం గూర్చి ఆలోచిస్తున్నావా?”

“నా కళ్ళు ఎంత మోసం చేశాయి!”

“నాల్గు సంవత్సరాలనాటి మాట కదూ బావా?” అతని భార్య అంది.

“గుర్తించడంలో పొరపాటు పడ్డానంటావా?”

“అంతే గోపీ, మీరు తెమలండి.” ఆమె ఆస్పత్రికి వెళ్ళిపోయింది. అదే విషయము జయమ్మతో కూడా చర్చించాడు గోపాల్. ఆ రోజంతా ఆనందంగా హుషారుగా గడిచిపోయింది. రాజుకూడా వారితోనే భోజనం చేశాడు. గోపీ వచ్చిన జీపులోనే చుట్టుప్రక్కల గ్రామాలు తిరిగాడు. రాత్రికి భోజనాలు కాగానే

గోపీ ప్రయాణం అయ్యాడు. రాజు సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. జీపు దగ్గర గోపీ, శైలజ నిల్చున్నారు.

"త్వరగా తెములు."

"పిన్ని వడియాలు.... ఏవో యిస్తుంది." లోపల నుండి అతని భార్య జవాబు యిచ్చింది.

"శైలూ!"

"ఏం గోపీ! ఆడవారు ఆలస్యం అని ఉపన్యాసం ఇస్తావా?"

"అదికాదు శైలూ! రాజుతో జాగ్రత్త."

"ఏం? అతను."

"అతని వ్యక్తిత్వం నాకు చాలా నచ్చింది. చదువు అట్టే లేకపోయినా సంస్కారవంతుడు. కాని వజ్రం బంగారంలో పొదిగితేనే శోభనిస్తుంది.

"తిన్నగా చెప్పరాదూ?"

"అతను నీ సమక్షంలో తన్ను తాను మరిచిపోతాడు. నీవు నవ్వినప్పుడల్లా మైమరచి చూస్తాడు."

"ఇవన్నీ యెప్పుడు గమనించావ్? అతను అనుచితంగా ప్రవర్తించడు. నాకు బాగా నమ్మకం ఉంది. అతను తన పరిధిదాటి ఒక్క అంగుళం ముందుకు రాడు. నిశ్చింతగా ఉండు" ఇంతలో చేతిలో రెండు మూడు కాగితం సంచులు పెట్టుకొని గోపీ భార్య వచ్చింది. జయమ్మ కూరగాయలు బుట్టలో తెచ్చి పెట్టింది. మరోసారి చెప్పి వాళ్లు వెళ్ళిపోయారు.

రాజు చెప్పినట్లు, వారి వీధి శుభ్రంగా ఉందా? చూడాలనుకుంది. సమయమూ, సందర్భమూ కలిసి రావటం లేదు. గోపీ వెళ్ళిన మర్నాడు సాయంత్రం పని ముగించి బయటికి వస్తుండగా రంగన్న యెదురు వచ్చాడు.

"ఏం లేదు మా యింటిదానికి ఒకటే జ్వరం. రెండు మాత్రలు ఇస్తే..."

"రోగిని చూడకుండా యెలా?"

"...బాబుకు మాత్రలు ఇస్తాడమ్మా."



"ఊరునిండా డాక్టర్లే" అని గొణుక్కుంది. "మరి ఈ రోజు మీ రాజుబాబునే అడక్కపోయావా?"

"అతను లేదమ్మా, ప్రొద్దున్నే ఊరెళ్ళాడు."

"సరే పద, మీ ఇంటికి వస్తాను."

"అమ్మా!"

"రోగిని చూడంది మందెలా ఇవ్వను?"

"ఆ బ్యాగిట్టా ఇవ్వండి" అతని వెనకాల తెలగాల బస్తీలో కాలు పెట్టింది. రాజు చెప్పింది శుభ్రంగా ఉంటుందని... కాని పదిరెట్లు బావుంది. ప్రతి ఇంటిముందు వత్తుగా చల్లిన కల్లాపి, తీర్చిదిద్దిన ముగ్గులు, జాజుపెట్టిన గడపలకు అందమైన బొట్లూ, వెళుతూ బావి దగ్గర ఒక్క నిమిషం ఆగింది, చుట్టూ సిమెంటుతో కట్టిన చప్టా చూడు ముచ్చటగా ఉంది. అలసటగా ఉంటే యెక్కడయినా కూర్చోవచ్చు.

"ఇదే మా గుడిసె డాక్టరమ్మా! కాస్త ఒంగొని రండి" లోపలనుండి రాజు కంఠం విన్పించింది.

"నిన్నీ దశలో వదిలి యెక్కడికి పోయాడు?"

"మందు తెస్తానన్నారు."

"నేను వెళ్ళి మాత్ర పట్టుకొస్తాను. నువ్వు పడుకోమ్మా."

"నా తండ్రీ! నువ్వు వచ్చావు అంతే చాలు."

"పిచ్చిదానివమ్మా" వెనుతిరిగి డాక్టరమ్మను చూచి ఆశ్చర్యపోయాడు. చిరునవ్వు నవ్వుతూ చేతులు జోడించాడు.

"ఇన్నాళ్ళకు ఒక మంచి పని చేశాడు మా అయ్య" రంగన్న వైపు చూచాడు.

"నేను రమ్మనలేదు..."

"సరే, ఆవిడను చూడనివ్వండి" పరీక్ష చేసి మాత్రలు యిచ్చింది.

"ఈ మాత్రలు వాడాక జ్వరం తగ్గకపోతే మరోసారి కన్పించు. ఇంజక్షన్ ఇస్తాను" అంటూ...

లేనేలేదు. వాటినే పొందిగ్గా అమర్చారు. ఓ మూల దండెం. చిరిగిన బట్టలే ఒద్దికగా పెట్టారు.

"ఇదిగో ఈ రెండు ఉంచండి" రెండు రూపాయలు తీశాడు రంగన్న

"ఏమిటిది?" తీక్షణంగా అడిగింది.

"అతనికి తెలియదు లెండి. పాత డాక్టరు ఇంటికి వస్తే అయిదు రూపాయలు విజిటింగ్ ఫీజు తీసుకునేవారు. అందుకే ఇవ్వబోయాడు, కోపగించు కోకండి."

"బావుంది" లేచింది.

"అమ్మా! మీ రుణం..."

"డాక్టరుగా నా విధి నేను నిర్వహించాను నేను వెళ్ళగలను. ఆమెకు పే... పాలు త్రాగించు."

"నేను పంపిస్తాను. నువ్వు కాసిన్ని బియ్యం ఒండు. సుబ్బడు మా... ఆకలితో వస్తాడు" రాజు బ్యాగు అందుకున్నాడు.

"ఏం రాజూ! ఇంతదూరం నడచి వచ్చాను కదా! కాఫీ అయినా ఇస్తా... రమ్మని అన్నావా?"

"మీరు కోరాలే కాని కాఫీ ఏమిటి, కొండమీది కోతినైనా తెస్తాను. పదండి... అదే నా గుడిసె" అతని వెనకాల నడిచింది. ఆ పరిసరాలు చూచి మైమ... పోయింది.

"అది గుడిసె అనేకంటే కుటీరం అంటే బావుంటుంది. ఈ కుటీ... ఇంత బాగుంటుందని తెలిస్తే, ప్రెసిడెంటుగారిని అడిగి ఇక్కడే ఉండేదా..." అన్నది. లోపలికి వెళ్ళి మరీ ఆశ్చర్యపోయింది. శుభ్రంగా, కుర్చీలు మం... యెవరో గుమస్తా నివాసంలా లేదు, ధనవంతుల గెస్ట్ రూమ్‌లా ఉంది...

"మీరు పేపరు తిరుగవేయండి. నేను అయిదు నిమిషాల్లో వస్తా...

"కాఫీకి తాపత్రయపడతావు కాబోలు. తమాషాకు అన్నానులే."

... నే చెప్పినట్లు వినాలి."



"మంచిదే" నవ్వింది. అన్నట్టే అయిదు నిమిషాల్లో అతను తిరిగి వచ్చాడు. చేతిలో ట్రే, తళ తళలాడే కప్పులు, వాటినిండా పాలు, ఒక ప్రక్కన 'నెస్ కాఫీ' రెండో ప్రక్కన పంచదార ఉన్నాయి. వాటిని చూచి శైలజ ఒక్కసారి సిగ్గుపడింది. తను డాక్టరు అయినా, గ్లాసులో కాఫీ పోసి ఏదో అతనిపై దయ చూపుతున్నట్టు చేతికి యిస్తాను. ఇతను చూడు.

"మీరేదో ఆలోచిస్తున్నారు? పంచదార ఎంత వెయ్యమంటారు? ఒకటా, రెండా!"

"ఆ....ఏం లేదు. ఒక స్పూన్ చాలు" అన్నది.

కాఫీ కలిపిపెట్టి, ఒక డబ్బాలోంచి వేయించిన వేరు శనగపప్పు తీసి ముందుంచాడు. తన కప్పు అందుకున్నాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నావు రాజూ?"

"మీ డాక్టర్ గోపాల్ యేటి అవతల పొలం ఇంత ధరయిచ్చి కొనడానికి యెందుకు సిద్దపడ్డారో అర్థం అవుతోంది."

"ఎందుకు?"

"అది చెప్పటం మంచిదికాదు" కాఫీ సిప్ చేస్తూ అన్నాడు.

"అలాంటప్పుడు ఆ విషయం కదపాల్సింది కాదు."

"పొరపాటు జరిగిపోయింది."

"అలా అంటే కాదు."

"అతడు మిమ్మల్ని ఆరాధిస్తాడు. అది తప్పునికాదు. కాని వివాహితుడు" శైలజకు గోపీ వెళ్ళిపోతూ చేసిన హెచ్చరిక గుర్తుకు వచ్చింది. ఫక్కున నవ్వింది.

"ఎందుకు?" అన్నాడు. ఆమెవంక అలా మైమరచి చూడసాగేడు.

"ఏదో గుర్తుకు వచ్చిందిలే" కాఫీ కప్పు క్రిందపెట్టింది.

"వెడదామా?"

"మీ ఇష్టం. మాటవరుసకు వుండమనలేదని నాపైన నిందవేయకండి."

"ఆ భయం అక్కరలేదు" అని లేచింది. ఆమె చూపులు ప్రక్క గోడమీద నిల్చాయి. పెన్సిల్‌తో గీసిన బాపూజీ చిత్రం యెంతో సహజంగా వుంది.

"అది ఎవరు గీసారు? యెంత బావుందీ?"

"మీకు నచ్చితే తీసుకోండి" అని ఊడదీసి పట్టుకున్నాడు.

"అబ్బా! ఈ ప్రపంచంలో నచ్చినవన్నీ తెచ్చి ఇస్తావేమిటి?" అతనామె మాట విననట్టూ ముందుకు నడిచాడు. అతన్ని అనుసరించక తప్పలేదు.

# 8

బోనులో సింహంలా పచార్లు చేస్తున్నాడు వెంకయ్య. అతన్ని పీకల దాకా యెగదోసి జారుకున్నారు అశ్రితజనం.

"పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు అంటే మాటలనుకుందేమో ఈ పిల్ల డాక్టరమ్మ. ఇక నా తడాఖా చూస్తుంది."

తనను కాదన్నట్టు ఏవో లెక్కలు రాసుకుంటున్నాడు రాజు. తను వినాలనే వెంకయ్య అలా అన్నాడని తెలుసు. అయినా అతనేం కలుగజేసుకోలేదు.

"వింటున్నావా రాజూ?" ఈసారి గట్టిగా అడిగాడు.

"ఏమిటండీ."

"ఇందాక అందరూ చెప్పింది వినలేదూ?"

"ఏం చెప్పారూ?"

"నీవెక్కడి వెర్రిమాలోకానివిరా నాయనా! అదే ఆ పిల్ల డాక్టరమ్మకు నేను యెంత సాయం చేశాను."

"చేశారు."

"ఆ పిల్ల ఏదో ఊరివాడి కూతురు కదా అని దావా వేయించాలని ఏర్పాట్లు చేస్తే. దాయాదులతో రాజీ పడిందట."

"మనపని తేలికయిందిగా బాబుగారూ."

"ఏమిటి నువ్వనేది?"

"మీరు పెద్దలు నల్గురికి సహాయం చెయ్యగల స్థితిలో వున్నారు. సహాయం అర్థిస్తే చేయండి, వారు తమంతట తాము పరిష్కరించుకుంటే సంతోషించాలి.



"చదివేస్తే ఉన్నమతి పోయిందట, ఇదా నువ్వు చెప్పేది. నా పరువు మాటేమిటి?"

"చూడండి బాబుగారూ! తనకంటే బలహీనులను సాధించడం పరువు కాదు. ఇందాక వంతపాటలు పాడేరు. వారంతా మీ క్షేమార్థులనుకుంటే మీరు భ్రమపడ్డారన్న మాటే. అదే నోళ్ళతో ఇప్పుడు సోమశేఖరంగారి దగ్గర మిమ్మల్ని దుయ్యబడుతుంటారు.

"ఆc......"

"మీకు నమ్మకం లేకపోతే నావెంట ఓ రోజురండి. మన అధికారాన్ని అల్పుల మాటలు విని దుర్వినియోగం చెయ్యటం పరువునష్టం."

"నిజమే రాజూ!" అన్నాడు తలాడిస్తూ.

"రేపోసారి డాక్టరమ్మగార్ని పిలిపించి, అమ్మాయీ! నల్గురు మెచ్చే పని చేశావు అనండి చాలు."

"కేసు ఉపసంహరించుకోవటం నల్గురు మెచ్చే పనేమిటయ్యా?"

"అయితే మీకు వివరాలు పూర్తిగా తెలియవు."

"నీకు తెలిస్తే వెంటనే యెందుకు చెప్పలేదు?"

"ఇందాక వచ్చిన మహానుభావులు చెబుతారనుకున్నాను. ఆమె దాయాదులు, ఇన్నేళ్ళు పొలంపై వచ్చిన లాభం తిన్నందుకు అయిదువేలు ఇస్తామన్నారు. అంతకంటే తమవల్ల కాదు క్షమించమన్నారు. ఆమె ఆ అయిదు వేలు కూడా అంగీకరించలేదు."

"మంచి పని చేసింది. మామిడితోటమీద వచ్చిన లాభం కాదు. వాళ్ళ కూలిపోను."

"వినండి పూర్తిగా. ఆమె తనకు డబ్బు వద్దని, ఆ వీధిలోని మురికి కాలువలు, పాయిఖానాలు తీయించి, అయిదు వేలకు తమ డబ్బు కొంత కలిపి అంతా బాగుచేయించమంది.

"వాళ్ళు అంగీకరించారా?"

"అంగీకరించటమే కాదు, యెంత ఖర్చయినా, శ్రమ దానం చేసి అయినా మంచినీటి బావుల చుట్టూ చెప్టాలు కడతామని మాట కూడా యిచ్చారు."

“ఊc..... ఈ అమ్మాయి అసాధ్యురాలే. ఎందరు ప్రయత్నించారు ఆ పాయిఖానాలు తీయించాలని. ఆ మూక యెవరి మాటయినా విన్నదీ!"

“మరి చూడండి ఊర్లో వున్నత ఆశయాలున్న విద్యార్థికులుంటే ఎం లాభమో!"

“నిజమేనోయ్!" ఆయన ఆనందంగా చుట్ట వెలిగించారు. ఆయన చి కూతురు వచ్చి భోజనానికి రమ్మని చెప్పింది.

“రాతలు కట్టిపెట్టోయ్, పద. భోజనం చేద్దాం."

“నేనెందుకండీ..."

“చూచావా! నేను కొడుకులు లేరని ఎంత కొడుకులా చూచుకున్నా ను దూరంగా వుంటావు."

“మీకు కోపం వచ్చింది, పదండి" లేచాడు. వింత కుర్రాడు. ఎవ యింత కష్టం కలుగనీయడు! అనుకున్నాడు వెంకయ్య. ఆ సాయంత్రమే శైల కబురు చేశాడు. జయమ్మ కూడా వచ్చింది. ఆమె యెందుకు వచ్చి ఊహించాడు రాజు.

“పిలిచారట." అన్నది పొడిగా తాము యెవరికి లొంగి ఉండము భావన ధ్వనింపజేస్తూ.

“ఏం లేదమ్మా! నీ ఆశయాలు అభినందిస్తున్నాను. నీలాంటివారు ఒకరున్నా ఊరు బాగుపడుతుంది."

“శైలజ తెల్లబోయింది. తనూహించిన దానికి విరుద్ధంగా జరి అందరితో తను గొడవ పడాల్సి వస్తుందని చాలా చికాకు పడింది. తేరుకొని రాజును, వెంకయ్యను మార్చి మార్చి చూచింది.

“చాలా ధన్యవాదాలు మీ సహృదయానికి" అన్నది.

“ఏమేయ్! టీ పంపించు."

‘ఎందుకు? మేం లోపలికి వెళ్తాం" స్త్రీలు ఇద్దరూ లోపలికి

గంట తరువాత బయలుదేరారు.

“రాజూ! వెళ్ళి వారిని ఇంటిదగ్గర దిగవిడిచిరా!"



“అలాగేనండి" దొంతర్లుగా పడివున్న దస్తరాలు బొత్తిగా పెట్టాడు. అతి సాధారణమైన పైజామా, లాల్చీతో అతను యెంతో హుందాగా కన్పించాడు. దనస్సులా వంగిన కనుబొమలు, ఒత్తయిన జుట్టు, స్త్రీలను రెచ్చగొట్టే అందం అది.

“రండి." అతను దారితీయగా శైలజ, జయమ్మ అనుసరించారు, ఇంటికి వచ్చాక శైలజ ‘థాంక్స్' అంది.

“నేను మీ కోసం రాలేదుగా, యెటూ ఇంటికి వెడుతున్నాను."

“అందుకు కాదూ, మీ ప్రెసిడెంటుగారిని ఇంత త్వరగా అంగీకరింప జేసినందుకు, అతను తన మాట పొల్లు పోయిందని చిందులు తొక్కుతాడను కున్నాను."

“అదంతా మీ మంచితనం వల్ల జరిగింది, మరి వస్తాను."

“అలాకాదు, భోజనం చేసి వెళ్ళాలి."

“ఇప్పుడు వద్దు ఉదయం కూడా ఇంట్లో భోజనం చెయ్యలేదు."

“భార్యా పిల్లలు యెదురు చూస్తూంటారు కదూ?" వెక్కిరించింది.

“అదేం లేదు. పిన్నీ! రాజుకు కూడా వంట చేయి."

“అది నువ్వు చెప్పాలా?" జయమ్మ వంటింట్లో దూరింది.

“రా కూర్చో రాజూ" అంది.

అతను గడపమీద కూర్చోబోయాడు.

“ఇలా కుర్చీలో కూర్చో."

“ఇక్కడే బావుంది."

“ఉహుc.... " తను లేచి అతని చెయ్యి పట్టుకుంది. అతను మృదువుగా విడిపించుకుని వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

తన చర్యకు తనే సిగ్గుపడింది.

“మీ పొలం యెవరికి కవులుకు ఇవ్వదలచారు?"

“ఆ విషయంలో నిన్ను సలహా అడుగుదామని మరిచేపోయాను. యెవరినయినా మంచి కౌలుదారుని కుదుర్చు రాజూ."

"కౌలుదారుగా నేను రాత కోతలు పూర్తి చేస్తాను. గంగన్న చేస్తాడు సాగు."

"నీ ఇష్టం."

ఇక సంభాషణ ముందుకు సాగలేదు. అతను నేలచూపులు చూస్తూ కూర్చున్నాడు. ఆమె అతన్ని చూస్తూ కూర్చుంది.

"వంట అయిపోయింది" జయమ్మ పిలుపుకు ఇద్దరు ఉలిక్కిపడి లేచారు. అందరికి టేబుల్ పైనే వడ్డించింది. తను వద్దన్నా వినదని అతను వారితో పాటే కూర్చున్నాడు. భోజనం అయింది.

"మీరు రేపొకసారి పనులు అయ్యాక మా వీధికి రాగలరా?"

"తప్పక, యెవరికి సుస్తీ?"

"పాండు అని ఓ రైల్వే పోర్టరు, వాడి భార్య చాలా అందమయింది. యెక్కడికి వెళ్ళినా ఒళ్ళు హూనం చేస్తాడు. ఆ భయానికి జ్వరం వచ్చినా ఇల్లు కదలటం లేదు. లేడీ డాక్టరే కదా అన్నా వినడు. వాడితో వాదించటం కుక్కతోక పట్టుకు గోదావరి ఈదటమే."

"తప్పక వస్తాను."

మర్నాడు వెళ్ళి ఆవిడను పరీక్షించి మందు వేసింది. అటు నుంచి ఆలయం వీధికి వెళ్ళింది. అక్కడే తండ్రి దాయాదులుండేది. పని చురుకుగా సాగుతుందన్న నిదర్శన కన్పించింది. పాయిఖానాలు కన్పించటం లేదు. తేలికగా నిట్టూర్చింది.

"రాజూ! ఒక వీధి శుభ్రపడితే తృప్తిపడటం లాభం లేదు."

"వీధి వీధికి విరాళాలు మీరివ్వగలరా?"

"అదే ఆలోచిస్తున్నాను. ఒకసారి వీరభద్రంగారింటికి వెళ్ళాలి రాజూ."

"మీరు వెళ్ళిరండి. నేను వస్తే జరిగే పనికూడా జరుగదు. ఈ ఉదయం అతను చేసే దొంగవడ్డీ లెక్కలు బయటపెట్టాను. నన్ను ఏం అనలేక వెంకయ్యగారితో చీవాట్లు వేయించాడు."



"వెంకయ్యగారికేం అధికారం చీవాట్లు వెయ్యటానికి?" ఆమె కళ్ళు రోషంగా కదలాడాయి.

"ఆయన భోళామనిషి. వీరందరిలాంటి దుష్టుడు కాదు. ఆయనకు శివమెత్తినప్పుడు ఊర్కుని తరువాత మనం ఏం చెప్పినా వింటాడు."

"ఐసీ?" అతను ఊరిలోకి, శైలజ వీరభద్రం ఇంట్లోకి వెళ్ళారు.

## 9

"ఆ వెంకయ్యకంటే మనం దేంట్లో తీసిపోయాం." మీసం మెలివేశాడు వీరభద్రం.

"అలా అని యెవరన్నారు! అంతగా శివమెత్తి పోతున్నారు" అతని భార్య విసుక్కుంది.

"కాదే, పోయినసారి యెదురు యెవరూ లేరుకదా అని సమితి ప్రెసిడెంటు అయ్యాడు. మళ్ళీ ఈసారి తనే అవ్వాలని వీధిలో మురికి కాలువలు బాగుచేయిస్తున్నాడు. మాల గూడెం వారికి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీలు తెస్తున్నాడు."

"తెచ్చుకోనీ, మనకేం?"

"వెర్రిమాలోకం? ఈ రోజు మాలగూడెం అతన్ని దేవుడులా కొలుస్తుందే!"

"మరి మంచిపని చేస్తే కొలువరూ!"

"కీలకం అంతా నాకు తెలుసు నాన్నా, ఆ రాజు గాడే దీనికంతా మూలకారణం. ఆ సోమశేఖరం గారూ కూడా అదే మాటన్నారు. వాడిని సఫా చేయిస్తే... సుందరం మధ్యలో అడ్డు వచ్చాడు.

"చప్. వెధవ సలహాలు, శైలజమ్మ చెప్పలే. గాంధీని చంపామని, లింకన్ను చంపామని విర్రవీగేవారు మూర్ఖులు. వారి మంచితనం ప్రజల్లో ఉంటుందట. మంచిని చంపగలమట్రా సన్యాసీ?"

"ఆ శైలజమ్మ పిచ్చి మీకు బాగా తలకు యెక్కింది."

"కౌలుదారుగా నేను రాత కోతలు పూర్తి చేస్తాను. గంగన్న చేస్తాడు సాగు."

"నీ ఇష్టం."

ఇక సంభాషణ ముందుకు సాగలేదు. అతను నేలచూపులు చూస్తు కూర్చున్నాడు. ఆమె అతన్ని చూస్తూ కూర్చుంది.

"వంట అయిపోయింది" జయమ్మ పిలుపుకు ఇద్దరు ఉలిక్కిపడి లేచారు. అందరికి టేబుల్ పైనే వడ్డించింది. తను వద్దన్నా వినదని అతను వారితో పా కూర్చున్నాడు. భోజనం అయింది.

"మీరు రేపొకసారి పనులు అయ్యాక మా వీధికి రాగలరా?"

"తప్పక, యెవరికి సుస్తీ?"

"పాండు అని ఓ రైల్వే పోర్టరు, వాడి భార్య చాలా అందమయింది యెక్కడికి వెళ్ళినా ఒళ్ళు హూనం చేస్తాడు. ఆ భయానికి జ్వరం వచ్చినా ఇ కదలటం లేదు. లేడీ డాక్టరే కదా అన్నా వినడు. వాడితో వాదించటం కుక్క పట్టుకు గోదావరి ఈదటమే.

"తప్పక వస్తాను."

మర్నాడు వెళ్ళి ఆవిడను పరీక్షించి మందు వేసింది. అటు నుం ఆలయం వీధికి వెళ్ళింది. అక్కడే తండ్రి దాయాదులుండేది. పని చురుకు సాగుతుందన్న నిదర్శన కన్పించింది. పాయిఖానాలు కన్పించటం లేదు. తేలిక నిట్టూర్చింది.

"రాజూ! ఒక వీధి శుభ్రపడితే తృప్తిపడటం లాభం లేదు."

"వీధి వీధికి విరాళాలు మీరివ్వగలరా?"

"అదే ఆలోచిస్తున్నాను. ఒకసారి వీరభద్రంగారింటికి వెళ్ళాలి రాజూ"

"మీరు వెళ్ళిరండి. నేను వస్తే జరిగే పనికూడా జరుగదు. ఈ ఉదయం అతను చేసే దొంగవడ్డీ లెక్కలు బయటపెట్టాను. నన్ను ఏం అన వెంకయ్యగారితో చీవాట్లు వేయించాడు."



"వెంకయ్యగారికేం అధికారం చీవాట్లు వెయ్యటానికి?" ఆమె కళ్ళు రోషంగా కదలాడాయి.

"ఆయన భోళామనిషి. వీరందరిలాంటి దుష్టుడు కాదు. ఆయనకు శివమెత్తినప్పుడు ఊర్కుని తరువాత మనం ఏం చెప్పినా వింటాడు."

"ఐసీ?" అతను ఊరిలోకి, శైలజ వీరభద్రం ఇంట్లోకి వెళ్ళారు.

# 9

"ఆ వెంకయ్యకంటే మనం దేంట్లో తీసిపోయాం." మీసం మెలివేశాడు వీరభద్రం.

"అలా అని యెవరన్నారు! అంతగా శివమెత్తి పోతున్నారు" అతని భార్య విసుక్కుంది.

"కాదే, పోయినసారి యెదురు యెవరూ లేరుకదా అని సమితి ప్రెసిడెంటు అయ్యాడు. మళ్ళీ ఈసారి తనే అవ్వాలని వీధిలో మురికి కాలువలు బాగుచేయిస్తున్నాడు. మాల గూడెం వారికి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీలు తెస్తున్నాడు."

"తెచ్చుకోనీ, మనకేం?"

"వెర్రిమాలోకం? ఈ రోజు మాలగూడెం అతన్ని దేవుడులా కొలుస్తుందే!"

"మరి మంచిపని చేస్తే కొలువరూ!"

"కీలకం అంతా నాకు తెలుసు నాన్నా, ఆ రాజు గాడే దీనికంతా మూలకారణం. ఆ సోమశేఖరం గారూ కూడా అదే మాటన్నారు. వాడిని సఫా చేయిస్తే... సుందరం మధ్యలో అడ్డు వచ్చాడు.

"చప్. వెధవ సలహాలు, శైలజమ్మ చెప్పలే. గాంధీని చంపామని, ంకన్‌ను చంపామని విర్రవీగేవారు మూర్ఖులు. వారి మంచితనం ప్రజల్లో ంటుందట. మంచిని చంపగలమట్రా సన్యాసీ?"

"ఆ శైలజమ్మ పిచ్చి మీకు బాగా తలకు యెక్కింది."

"శైలజమ్మతో నీకు ఏ విషయంలో పోలికరా? ఊరు మీద తిరగడ మీరంతా మొగాళ్ళేనా? నోరు మూసుకో, వజ్రం రా పిల్ల!"

"తండ్రి అలాంటివాడే కదా!"

"మీరంతా అలా హోరతులేం పట్టనవసరం లేదు... ఆ అణాకాణి గుమ వెధవతో తిరుగుతుంది."

"నోరు ముయ్యరా." అతను పచార్లు మొదలుపెట్టాడు. అలా గం గడిచింది.

"ఏమేవ్!"

"ఆఁ వస్తున్నా."

"ఓ ఆలోచన వచ్చిందే!"

"చెప్పండి. అవతల అప్పడాలకు పిండి కలిపాను."

"నీ అప్పడాలు వాగులో కలువా! మాలగూడెం వెధవల మీద డబ్బుందే. అసలు లెక్కలయితే నాల్గయిదు వేలు, దొంగ లెక్కలయితే పది ఆ దొంగ లెక్కలు చూపి, ఆ డబ్బంతా నా కియ్యనక్కరలేదు. మీరే ఇ వాడుకోండి అంటే."

"బావుంటుంది. అక్కడ మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు. దొంగ లె చూపుతాడట."

"అదికాదే! పదివేలు పోనిచ్చుకున్నానంటే కాస్త గౌరవం కాదూ!"

"మంచిదే, అలాగే కానియ్యండి."

మర్నాడు వీరభద్రం నిర్ణయం విని గూడెం అంతా ఒక్క క్షణం స్త నిలబడిపోయారు. వీరభద్రం జీవితం డబ్బు. అతని ఊపిరి వడ్డీ. అలాంటి ఇంత డబ్బు వదులుకుంటాడంటే నమ్మకం కలగటం లేదు. దాని వె ఏదో ఎత్తు అనుకున్నారు.

"వెర్రి ముఖాలు! అలా చూస్తారేం? బీదలను పీడించడం నాకు సర ఏదో మీకు లెక్కా పత్రం తెలిసిరావాలని."

"మీ మేలు జన్మలో మరిచిపోం బాబుగారూ." గూడెం నమస్కరించాడు.



"ఆయన చేసిన మేలు ఏముందిరో? మన కడుపులు కొట్టిందే కదా!" ఒకడు గొణుక్కున్నాడు.

"ఊర్కోండెసె" అందరిని బెదరించాడు. దూరంగా తీసుకువెళ్ళి వాళ్ళందరితో మాట్లాడి, వారితో వీరభద్రంకు క్షమార్పణ చెప్పించాడు. వీరభద్రం ఆనందంతో ఇంటిముఖం పట్టాడు. అతని గుమాస్తా ముఖం మాడిపోయింది.

దారిలో శైలజ కన్పించింది.

"రెండు దాటుతోంది. ఇప్పుడా భోజనానికి వెడుతున్నావ్ అమ్మాయి."

"నమస్కారం పెదనాన్నా! ఇంత యెండలో మీరు యెక్కడికి బయలు దేరారు?"

"మాలగూడెం తల్లీ!"

"అలాగా? నేనోమాట చెబుతాను వింటారా? ఆ బీదవారికి ఒక నెలరోజుల గడువు ఇవ్వండి."

ముఖమంతా నోరు చేసుకు నవ్వాడు వీరభద్రం. తరువాత చుట్ట వెలిగించుకున్నాడు.

"వారి అప్పులన్నీ రద్దు చేశాను."

"నిజం?"

"నిజమేనమ్మా! అంటూ చదువుకున్న వాడెవడూ నాల్గు మంచి ముక్కలు చెప్పడు. నీ దయవల్ల ఏదో కొంత..." నసిగాడు.

"భగవంతుడు కరుణామయుడు పెదనాన్నా, మీ అందరిలో నా తండ్రి ప్రతిబింబం చూపుతున్నాడు." ఆమె కళ్ళు చెమర్చాయి.

"వెళ్ళి తొందరగా భోంచేయమ్మా."

"ఈ రోజు మీరు నాతో భోజనం చేయాలి."

"అదెలా తల్లీ. మేం వైశ్యులం."

"మీరు పెద్దలు, మీతో వాదించను. ఈ కులమతాలన్నీ మనం కల్పించుకున్నవి."

"నీకు బాధ కల్గింది సరేపద, ఒక గ్లాసు మజ్జిగ త్రాగి వెడతాను."

అతను ఆమె వెనుకాల ఇంట్లోకి వెళ్ళాడు. ఆమె స్నానం చేసి భోజనానికి కూర్చుం… సరసనే పళ్ళూ, పాలు తీసుకున్నాడు వీరభద్రం.

"పిన్నిగారూ! ఇవిగో కాకరకాయలు" చేతిలో సంచి క్రింద పె… వీరభద్రాన్ని వింతగా చూచాడు రాజు.

"రాజూ! పెదనాన్నగారెంత మంచి పని చేశారో తెలుసా."

రాజు ఏదో అనబోయాడు. శైలజ కళ్ళతోనే వారించింది.

అది గమనించిన రాజు ముక్తసరిగా "మంచిది" అన్నాడు.

"అతనికి నాపై కోపం తల్లీ!"

"అదేం లేదు. అతని తత్వమే అంత."

"మరి నేను వెళ్ళిరానా?"

"మంచిది" అతన్ని గుమ్మం వరకు సాగనంపింది. వెనక్కు వచ్చి రాజు… చూచి నవ్వింది.

"రాజూ! ప్రేమతో సాధించాలి. పగతో పగ ఆరదు."

"ప్రత్యక్షంగా కార్యరూపంలో మీరు చూపిస్తే కాదని అనగలనా?" అత… నవ్వాడు.

"రేపు కొందరు కూలీలను పంపు రాజూ. ఆ ఆస్పత్రిని బాగుచేయించా… ఆరోగ్యానికి నిలయమైన ఈ ఆస్పత్రిలో చెత్తా చెదారం చూస్తుంటే … తిరిగిపోతుంది."

"అలాగే" అతను వెళ్ళిపోయాడు.

## 10

సోమశేఖరం మంచి నిషాలో వున్నాడు. అతని యెదురుగుండా ఉ… పాతకాలం పట్టెమంచం మీద సన్నని దుస్తులు ధరించిన యువతి కూర్చు… వుంది.

"ఏంటి దొరా? గంటనుండి కూచున్న, నా మాటే మరిచిపోయారు."



"ఏం లేదు చుమ్కీ. నా గొడవలు నావి."

"నాతో చెప్పకూడదా?"

లేచివచ్చి అతని భుజంపై తల ఆన్చింది.

"ఊc.. ఆ ఆడదాని స్థలంలో మొగాడుంటే ఈపాటికి, నిన్ను ప్రయోగించి సర్వనాశనం చేసేవాడిని" మరో గ్లాసు ఖాళీ చేశాడు.

తలుపుమీద టకటక శబ్దం అయింది.

"రావచ్చు."

తలుపు తోసుకుని కాంపౌండరు వచ్చాడు. అతనికి మామూలే చుమ్కీ ఉన్నా జంకడు.

"ఎలా ఉంది వాతావరణం?"

"ప్రమాదంగానే వుంది. ఆ రాజుగాడి సహాయంతో ఆస్పత్రి అంతా బాగుచేయించింది. ప్రతిరోజూ యెంత స్టాకుందో స్వయంగా చూసుకుంటోంది."

"మరి నీ ఆస్పత్రి మూలపడ్డట్టేనా?"

"ఇంకా అడిగేదేముంది!"

"ఆ మాల వెధవల్ని పురికొలపక పోయావా?"

"అది జరిగే పనికాదు. ఇటు వీరభద్రం. అటు వెంకయ్య ఆమె కనుసన్నలలో మెలుగుతారు. మాల గూడెంలో ఇళ్ళు లేస్తున్నాయి. వాళ్ళందరికీ ఆమె దేవత. ఇక తెలగాలు ఆమె పొలం చేస్తున్నారు."

"ఊ! పిచ్చుకకు బ్రహ్మాస్త్రం యెందుకని ఊర్కున్నాను. ఇక లాభంలేదు. …ల్లే దాని పతనం కావాలి కాంపౌండరూ."

"యెలా?"

"ఒకరిద్దరి మందులలో ఏదయినా కలిపేయి, పోలీసులకు పట్టించవచ్చు."

"లాభం లేదండీ, మొదట నన్ను పట్టుకుంటారు."

"యెలా! ఇది ఊర్లో ఏ ముహూర్తాన అడుగుపెట్టిందో. మనం ఏది …నా వెంకయ్య వినిపించుకోడు. నాకు రోడ్డు కాంట్రాక్టు ఇప్పించలేదు. గత

సంవత్సరం రోడ్డు పోయిస్తే కూరుకుపోయిందట. బడి గదులు కట్టటం కూడా మరెవరికో ఇచ్చాడు."

"ఈ విషయంలో డాక్టరమ్మకంటే ఆ రాజుగాడి భాగమే యెక్కువ."

"ఊ! నా దగ్గిర ఈ పనికి మాలిన పహిల్వాన్లను పెంచుతున్నాను. వాడంటే భయపడి చస్తారు ఏం చేయాలి?"

"గుట్టుగా మట్టు పెట్టాలి."

"యెలా?"

"ఆ పని మీ చుమ్కీ చేయగలదు."

"నేనా!" చుమ్కీ పెద్దకళ్ళు మరింత పెద్దవిచేసి చూసింది.

"అవును చుమ్కీ! ప్రతి శనివారం లంబాడీల గుడిసెలకు వస్తాడు వా అక్కడ ఏమిచ్చినా తింటాడు. నేను మందిస్తాను. పాలలో కలిపి ఇవ్వు."

తలాడించింది చుమ్కీ "వాడటు వెళ్ళగానే నేను అస్పత్రిమీద దా జరుపుతాను. నా పంజానుండి యెలా తప్పించుకుంటుందో చూస్తా సోమశేఖరం అంటే తెలిసిరావాలి."

"ఆ రోజు ఉదయమే నేను సెలవు అడిగి ఊరికి వెడతాను."

"మంచిది. ఇన్నాళ్ళకు పరిష్కారమార్గం లభించింది." మరో గ్లా ఒంచుకున్నాడు.

"నా కింట్లో గడవటం కష్టంగా ఉంది."

"ఊఁ..." అతను రెండు పదులు విసిరాడు. వాటిని పదిలంగా పట్టుక చుమ్కీకి కన్నుగీటి వెళ్ళిపోయాడు.

"నేను యెంత మొత్తుకున్నా పది కంటే యెక్కువ యియ్యవు. ఈ యె చచ్చినోడికి అంత డబ్బు?" చుమ్కీ గుణిసింది.

"పోవే, నీలాంటి ఆడవాళ్ళు కో అంటే కోటిమంది, ఆడిలాంటి నమ్మ వాడు దొరకవద్దూ." పకా పకా నవ్వాడు. చుమ్కీ మూతి ముడుచుకుంది. వచ్చి లేవనెత్తి మంచం మీద కుదేశాడు.



మరో గదిలో అతని భార్య పూజ చేస్తోంది. భర్త పాపాలకు పరిష్కార మార్గం వెదుకుతోంది కాబోలు.

"మాణిక్యం" సన్నగా పెరటి తలుపు చప్పుడు అయింది. ఆమె తలపైకి ముసుగు లాక్కుని లేచి వెళ్ళింది. తలుపు తియ్యగానే ఓ ముసుగు యువకుడు లోపలికి వచ్చాడు.

"గేటు దగ్గర కాపలా వారు లేరూ?"

"గేటులోంచి యెవరు వచ్చారు? గోడదూకి వచ్చాను."

"యెవరూ చూడలేదు కదా?"

"ఏమో! చచ్చే ఆకలిగా ఉంది. మా యింట్లో ఏముంది ఆవకాయ అత్తెసరు అన్నం. మాంసం వండావా?"

"నీ మనసంతా దానిలోనే ఉంటుందని వండగానే అట్టిపెట్టాను. నువ్వు గదిలోకి పద" అన్నది. సుందరానికి మాణిక్యానికి పది సంవత్సరాల వయసు తేడా. సుందరం అంటే మాణిక్యానికి మోజు. ఆమె వయసుతో పనిలేదు. ఆయింట్లో కూరల వాసనలు సుందరాన్ని అటు లాక్కుపోతాయి. అన్నం కూడా పూర్తిచేసి తలెత్తాడు.

"ఈ రోజు ఊర్లో ఏ కొత్త పిట్టా కన్పించలేదా?"

"కన్పించిన పిట్ట లొంగటం లేదూ...." అన్నాడు గుణుస్తూ.

"సుందరం నేనో మాట అడగనా?"

"ఊఁ...."

"ఆ డాక్టరమ్మ నా కంటే అందంగా ,ఉంటుందా?"

"నువ్వు చూడలేదూ?"

"ఉహు. ఒకసారి వచ్చింది. వెంటనే వెళ్ళిపోయిందట."

"మీ ఆయన చెదరగొట్టి ఉంటాడు" వెకిలిగా నవ్వాడు.

"మీ మగవారంతా ఒక్కటే."

"ఆడవారు మాత్రం?" దీపం ఆర్పాడు. చీకట్లో చేసిన పాపాలు యెవరూ చూడలేరు. భర్తలు బయటివారికి సింహస్వప్నాలు. భార్యలు పూజా పునస్కారాలు

చేసన్తా సావిత్రీ, సీతలను మరిపిస్తారు. చీకట్లో అన్నీ చెల్లిపోతాయి. విద్యావంతురాలైన స్త్రీ, పురుషునితో సంకోచం లేకుండా మాట్లాడితే నైతిక పతనం చెందినదని విపరీతంగా అసహ్యించుకుంటారు. ఇది లోకం తీరు దానికి మార్పు చేర్పు చేయబోతే యెన్నో ఆటంకాలు.

## 11

"చందా! యెలా ఉన్నాయి వంటలు?"

"బావున్నాయి రాజుదొరా! రండి." చందాది పచ్చని పసిమి ఛాయ… కోర మీసంతో ఆరోగ్యంగా ఉంటాడు.

"ఏ వూరికి రా నేను దొరను?" నవ్వాడు.

"మాకు." రాజు తాను తెచ్చిన పిప్పరమెంట్లు పిల్లలకు పంచి పెట్టాడు… అందరూ దొరా దొరా అంటూ చప్పట్లు కొడుతూ కేరింతలు కొట్టసాగేరు.

"దొర, మాకు పట్నం యెరువు అందేటట్లుచూడు." మ్యాంగా అడిగాడు… (రసాయనిక యెరువుల పేరు.)

"తప్పక ప్రయత్నిస్తాను" కొంచెం ముందుకు నడిచాడు. "అరే చంద… రాంకాను ఆస్పత్రికి తీసుకురమ్మని చెప్పాను కదూ?"

"నేను రానన్నాను దొరా, సూదులు భయం."

"సూది మందు వద్దని డాక్టరమ్మతో నేను చెబుతాను. తప్పక రా."

"సూత్తాను."

"సూత్తాను." అనుకరించి వెక్కిరించాడు. "మ్యాంగా, చందా, రాం… పాడె తయారు చెయ్యండి." అందరు గొల్లున నవ్వారు.

"సూడు బేటా! నిత్తెం చెప్తుంటె వింటాడా?" వృద్ధురాలు బయటికి వచ్చి… లంబాడి గుడిసెలన్నీ తిరిగి అందరి క్షేమం అడిగాడు.

"నూటికి యేడాదికి యెంత వడ్డీ దొరా?" బాలే వచ్చాడు.

"…ఇస్తావన్నావు?"



"యెవరికి యాది ఉంది. నూటయాభై తీసుకెళ్ళి సావుకారు చేత పెడ్తే ఇంకా ఇరవై రెండు ఎల్తాయంటడు."

"అందుకే రాత్రిపూట ఊళ్ళో నడిపే బడికి వచ్చి నాల్గు అక్షరాలు నేర్చుకోండిరా అంటాను. ఒక్కడూ లెక్క చెయ్యడు. నూటికి యెనిమిది చొప్పున వడ్డీ తీసుకున్నాడు."

"నాయితండ్రులు! ఇంత జులుమా?"

"మీకు తెలివిలేకపోతే అంతే జరుగుతుంది."

"ఇగెట్లు!"

"వచ్చినట్టు కట్టు, యెవరు నీ సావుకారు?"

"సోమబాబు."

"సోమశేఖరమా! అతను రేపే నీ పశువులను సంతకు తోల్తాడు."

"రచ్చించు బాబో?"

"నువ్వు రాసిన కాగితం ఆయన దగ్గరుండగా నేనెలా రక్షించేది ? ఈ సారికి కట్టెయ్యి. మళ్ళీ అప్పు తీసుకునేటప్పుడు కాస్త చదువుకున్న వాని ముందు కాగితాలు రాసుకోండి."

"గంతేనా?"

"జర గీ మోండ రసీదులు చూచి, టమోటోల పైసలు యెన్ని జమ అయినయో చెప్పుదొరా" చందా కాగితాల బొత్తి తెచ్చిపెట్టాడు. అంతా చూచాడు. వెంకయ్యగారి టమోటోలను అమ్మిస్తున్నాడు. గంప ఏడు రూపాయలు. ఈ అమాయకులను చూచి నాల్గే వేశాడు. యెంత అన్యాయం, ధనానికి, దారిద్ర్యానికి జరిగే సంఘర్షణలో ధనలక్ష్మిదే పై చేయి అని తెలుసు. "కష్టేఫలే" అన్నారు. కష్టపడుతుంది యెవరు? అనుభవిస్తుంది ఎవరు? ఈ అన్యాయానికి అంతులేదా? ప్రతి మనిషిలో ఆత్మ పరిశీలన యెప్పుడు వస్తుంది?

"ఏం బాబూ" చందా పిలువటంతో ఈ లోకంలోకి వచ్చి అతనికి లెక్క చెప్పాడు. లేచి ఆఖరుగా వున్న గుడిసె దగ్గర ఆగాడు, అదే ఝురి గుడిసె. భర్త

పోయినప్పటి నుండి కూలి చేస్తూ కూతుర్ని పెంచింది. అందాల చుమ్కీ కూ
నాలీ కాదు, శీలాన్ని అమ్మి జల్సాగా జీవిస్తోంది. సాటివారు గోలచేస్తే వా
రాజు నచ్చచెప్పాడు.

"ఏమిటి చుమ్కీ! ఈ రోజు చాలా నిశ్శబ్దంగా వున్నావు?"

"ఏం లేదు దొరా" అంది. ఝురితో మాట్లాడుతున్న రాజునే తదేకం
చూస్తూ వుండిపోయింది. చుమ్కీ మనసులో ఒక తరంగం లేచింది.

"మా బొల్లావు ఈనింది. కాసిన్ని పాలు తాగుతారూ?"

"తప్పకుండా, త్వరగా ఇవ్వు" చుమ్కీ పాలు తెచ్చింది. అతని చే
ఇస్తుంటే, చేయి వణక సాగింది.

"చేతిలో ప్రాణమేలేదు. ఏం పిల్లలో ఏం లక్షణమో" అంది ఝురి.

"నాజూకు కదూ" పాలగ్లాసు అందుకున్నాడు. అతని అమాయకపై
కళ్ళు చూస్తే చుమ్కీ మతిపోసాగింది. గ్లాసు యెత్తాడు. వణికిపోయింది. "
ప్రాణాలు కాపాడిన మహానుభావుడి ప్రాణాలా తను తీస్తోంది?"

"దొరా పాలు త్రాగొద్దు" అరిచింది. పెదవుల దగ్గరనున్న గ్లాసు క్రింద
దిగింది.

"ఏమిటి చుమ్కీ!"

"దొరా!" చెట్టుకు తల ఆన్చి వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏం జరిగింది?" లేచి దగ్గరగా వెళ్ళి భుజంపై చేయి వేశాడు.

"దొరా! మన్నించు. దవాఖాన్ల వుండే మనిషిచ్చిన మందు పా
కలిపాను, మిమ్మల్ని చంపాలని" వెక్కిళ్ళతో చెప్పింది.

"నన్ను చంపితే నీకేం వస్తుంది చుమ్కీ?"

"కాదు... ఆ కసాయి ఓడు చెప్పిండు. కాళ్ళు చేతులు కట్టి డాక్టరమ్మ
ఎత్తుకు పోతారంట..." "ఆఁ" అని ఇక ఏం వినలేదు. పరుగులాంటి నడ
ఆస్పత్రి చేరాడు. వెనుకాల పేషెంట్లున్నారు. ముందు మాత్రం శైలజ, న
మాత్రమే ఉన్నారు. వాచ్‌మెన్ యెక్కడికి పోయినట్టు? దూరంగా వచ్చే రంగ
కొడుకును పిలిచాడు. అతని చెవిలో ఏదో చెప్పి ఆస్పత్రిముందు చెట్టుక
నిల్చున్నాడు. బయటివారికి ప్రత్యేకంగా చూస్తే కాని కన్పించడు. అతను అనుక



చీకటి పడుతుండగా మొదట సోమశేఖరం వచ్చాడు. అతని మనుష్యులు గుమ్మం దగ్గర నిల్చున్నారు.

"నమస్తే డాక్టర్!"

"మీరా? రండి. ఆరోగ్యం బావుండలేదా?"

"అవును" అన్నాడు. శైలజకు అసహ్యం వేసింది. అతను మాట్లాడుతుంటే సిగరెట్లు కంపు కొడుతోంది.

"నర్స్?"

"ఎస్ మేడమ్."

"ఇదిగో నర్స్. నేను డాక్టరుతో ప్రయివేటుగా మాట్లాడాలి."

నర్స్ అయోమయంగా చూచింది.

"నువ్వు ప్రక్కగదిలో కూర్చో నర్స్." శైలజ ఆజ్ఞవిని నర్సు వెళ్ళిపోయింది.

"ఇప్పుడు చెప్పండి."

"చెప్పడాని కేం వుంది. డాక్టరువు తెలుసుకోవాలి" అన్నాడు వ్యంగ్యంగా.

"ఆస్పత్రిలో ఏమిటీ న్యూసెన్స్?" చిరాకుగా అడిగింది.

"ఎంత డాక్టరువయినా స్త్రీవే. గుమ్మందిక్కు చూచావా?" గుమ్మంలో నిలబడిన రౌడీలను చూచి అప్రతిభురాలయింది.

"ఏమిటిది?"

"ఏముంది? సిగరెట్టు వెలిగించాడు. "తమరితో మర్యాదగా, రసికుడిలా సరసం జరుపుదాం అనుకున్నాను. నీకు కొంచెం తిక్కని తెలిసింది. అందుకే ఈ పద్ధతి అవలంభించాం."

"షటప్. గెట్ అవే" అరచింది. "డర్టీ రాస్కెల్. వంటరిగా పనిచేసే స్త్రీలంటే అంత చులకనా? ఈ పరిస్థితి వస్తే ప్రాణాలు విడువడానికి సిద్ధపడే వస్తాం" లేచి నిలబడింది.

"ఓహో!" అతను లేచాడు.

"డాక్టరమ్మగారూ! మా వీధిలోకి ఒక్కసారి రావాలి" నల్గురు తెలగాల యువకులు వచ్చారు. వారిని చూచి సోమశేఖరం కంగారు పడ్డాడు. -

“వెళ్ళండిరా. మీ వీధికి రావటానికి డాక్టరమ్మ చవకబారు మనిషా? రోగినే తీసుకురండి” సోమశేఖరం అదిలించాడు.

“మీరు మందు కొచ్చినట్టున్నారు. కానియ్యండి దొరా. మీరు వెళ్ళాక తీసుకు వెడతాం” అతనికేం పాలు పోలేదు. అతని మనుష్యులు ఇద్దరు అవతల వారు నల్గురు. తన పన్నాగం అర్థమయిందా? అబాసుపాలు కాదలుచుకోలేదు.

“ఇది బీదల ఆస్పత్రి. నాలాటివాడు ఉండతగడు. నాకేం సిటీలో ఆస్పత్రులు కరువా?” అతను బయటికి వచ్చి చరచర నడిచి పోయాడు. అతన్ని అనుసరించారు మనుష్యులు.

“అంతా మేకపోతు గంభీరంరా...” నల్గురు యువకులూ పగలబడి నవ్వారు.

“ఏమిటిదంతా?”

“వాడి మనుష్యులతో మిమ్మల్ని అల్లరి పెట్టాలని వచ్చాడు. మాకు తెలి వాడి అంతుచూద్దాం అని వచ్చాం.”

“మీకెలా తెలుసు?”

“అది నేను చెబుతానండి” రాజు వచ్చాడు. “నర్సును దిగబెట్టిరండి” అతని మనుష్యులు నర్సుతో వెళ్ళిపోయారు. చుమ్కీ చెప్పిన విషయాలు సవివరంగ చెప్పాడు.

“రాజూ!” ఆశ్చర్యం. భయం కోపం ముప్పిరిగొనగా అతని చే పట్టుకుంది.

“ఇప్పుడే రిపోర్టు ఇద్దాం.”

“మనకంటె ముందే వాడు వెళ్ళి పోలీసుల జేబులు తడిపి వుంటాడు

“తన బ్యాగు అతను తీసుకు నడుస్తుంటే యాంత్రికంగా అనుసరించింది

## 12

“అన్నీ బంధాలే రాజూ!” దిగులుగా కూర్చుంది జయమ్మ. మారుతి కోడలు ప్రసవిస్తుందని సాయం రమ్మని కొడుకు రా ఆ ఉత్తరం రాజుకు చూపింది.



“నీ అక్క కూతురిపై ఉన్న ప్రేమ మా మీద లేదు అంటారు. ఇది ఒట్టి సత్యకాలపు పిల్ల...”

“ఏమిటి పిన్నీ నన్ను దీవిస్తున్నావ్?”

“రండి. యెలా ఉన్నారు మీ పేషెంటు?” నవ్వుతూ పలకరించాడు రాజు. వీరభద్రం బ్లడ్ ప్రెషర్‌తో బాధపడుతుంటే వెళ్ళి చూచి వచ్చింది.

“నాల్గువేలు నష్టం వస్తే బ్లడ్ ప్రెషర్ ఎక్కువయింది. ఏం మనుష్యులో డబ్బుకు ప్రాణానికి లంకె.” ఉస్సురంటూ కూర్చుంది.

“మీ పుణ్యమాని మాలగూడెం డబ్బు వదులుకున్నాడు అతను. ఏదో మనసులో లేనిది అయిదు పైసలు వదలడు. వచ్చేయేడు వెంకయ్యగారి ప్రత్యర్థిగా నిలబడతాడు.”

“నీకు ఇప్పటినుండే దిగులుగా ఉందా?” నవ్వింది. “రాజూ! మా పిన్ని కొంచెం పాతకాలపు మనిషి నాకేం భయం? వెళ్లిరమ్మంటే వినదు. వాళ్ళు నన్ను శాపనార్థాలు పెట్టరా!”

“అవునండీ మీరు వెళ్ళిరండి. రంగయ్య భార్య వచ్చి మీ అమ్మాయికి తోడుగా ఉంటుంది. నాగరికత తెలియకపోయినా, కన్నతల్లిలా చూసుకుంటుంది.”

“రాత్రిళ్ళు ఇక్కడే పడుకోమను రాజూ, శైలూ ఏడు దాటితే బయటికి వెళ్ళకు. అంత అర్జంటయితే మన రాజును తోడు తీసుకుని పో.”

“మన రాజు... అతనిపై నమ్మకం బాగా కుదిరిందే!” నవ్వింది మరోసారి. రాజు రెప్పవేయక ఆమె మనోహరమైన నవ్వు చూచేవాడల్లా, ఆమె తిరగగానే చూపులు తిప్పుకున్నాడు. మర్నాడు జయమ్మను బండెక్కించి వచ్చారు శైలజ, రాజు. రంగన్న భార్య తులశమ్మ పనిలోకి వచ్చింది. రాజు అన్నది నిజమే, పనిమనిషిలా కాక, అత్యంత ప్రేమతో చూసుకుంటుంది. కొసరి కొసరి వడ్డిస్తుంది. తల చిక్కు తీస్తుంది. శైలజ నిశ్చింతగా ఊపిరి పీల్చింది.

“రాజూ! మీ అమ్మకు యెంత ఇవ్వమంటావ్?”

“మీరు నవ్వినా, నిజంగా నన్ను అమ్మలాగే చూసుకుంది, మీరు నిర్ణయించాలి.”

"నాకేం తెలుసు? నలభైరూపాయలు ఇవ్వనా?"

"మీ పిన్నిగారు అన్నట్లు మీరు అమాయకులు. అంత అక్కరలేదు. ఇర్వై రూపాయలు చాలు" అన్నాడు.

అలా ప్రతి పనిలో ఆమెకు అతని సలహా కావాలి. యెక్కడయినా కూరల పళ్ళూ కన్పిస్తే ఇవి డాక్టరమ్మకు కావాలి అనుకుని స్వంత ఇంట్లోకి తెచ్చిన తెచ్చేవాడు. చాలా రోజులకు తోచక మధ్యాహ్నము తన బాబాయిగారింటి వెళ్ళింది. వాళ్ళ గుణ గణాలు తెలిసినా బంధుత్వము పురస్కరించుకుని వెళ్ళింది వారి పిల్లలకు ఏం మాట్లాడాలో కూడా తెలియదు. ఒక విషయంలో ఆ చాలా ఆనందించింది. ఆ వీధి అంతా శుభ్రంగా వుంది. పాకీ దొడ్లతో కంపుకొ ప్రదేశం చక్కగా తయారయింది. విద్యావంతులు పల్లెలను యేవగించుకొ పట్నాలలో కృత్రిమ వాతావరణంలో జీవిస్తున్నారు, ఏ మాత్రం శ్రద్ధ వహించి పల్లెలు ఓ దారికి వస్తాయి అనుకుంది.

"ఏమమ్మాయి, పిలిచినా పలుకవు?" బాబాయి మాట విని తలెత్తి తను వారింటిముందు ఆగింది.

"నమస్తే బాబాయ్ ఏదో ఆలోచిస్తున్నాను."

"రా, కూర్చో" అతని కెదురుగా కూర్చుంది.

"నీ వివాహ విషయం ఆలోచించటం లేదా అమ్మాయ్?"

ఏమని జవాబు చెబుతుంది. అనవసర ప్రసంగానికి కోపం వచ్చి నిగ్రహించుకుంది.

"ఏం ఆలోచించలేదు."

"అన్నం నీరు యెంత అవసరమో, మనిషికి సుఖాలు, అనుభూతు అంత అగసరం. కానికొన్ని హద్దులుండాలి."

"మీ మాటలు నాకర్థం కాలేదు."

"నువ్వేం పరాయిదానివా? మా పెదనాన్న మనవరాలివి. రాత్రి రాజు నీ యింటికి వస్తున్నాడట...."

"ఎవరు చెప్పారు ఇంత పెద్ద అబద్ధం?"



"ఊరంతా చెప్పుకుంటున్నారు. కాలు జారితే నవ్వుతారు గాని నిజం నీ ముందు చెబుతారా? నేను అంటే నీకు రక్తం కలిసిన వాడిని కనుక ఓర్కోలేక చెప్పాను."

"మీరు చెప్పినా నాకేం కోపం లేదు. నా విషయాలు పట్టించుకునే వారున్నారని గర్వంగా వుంది. కానీ మీరు విన్నది నిజం కాదు."

"నిజం అయినా తప్పు ఏం ఉందమ్మా. నువ్వు డాక్టరువు. నీ జాగ్రత్తలో నువ్వుంటావు. ఈయనకేం తెలియదు" అతని భార్య అన్నది.

ఆ మాటల్లోని శ్లేష అర్థం చేసుకోలేనంత మూర్ఖురాలేం కాదు. విద్యావంతులను గూర్చి ఉన్న సంకుచిత అభిప్రాయాలకు జాలి కల్గింది. కొన్నిసార్లు యంతో ప్రగతి సాధించాం అనుకొనేవారే సంకుచితంగా ఆలోచిస్తారు.

"వస్తాను బాబాయిగారూ! మీ కూతురులాంటి దాన్ని. అన్యాయంగా నోటికి వచ్చినట్లు మాట్లాడటం అంత మంచిది కాదు."

త్వరగా ఇల్లు చేరింది. తనను అన్నారని కాదు, వీరి ఆలోచనలో మార్పు రాదా! సమయమే తెలియలేదు.

"అమ్మాయిగారూ అన్నం చల్లారిపోతుంది."

"నాకు ఆకలిలేదు తులశమ్మా."

"చిన్నాన్న గారింటి దగ్గర ఫలహారాలు బాగా తిన్నారా?" ముసి ముసిగా నవ్వుతూ వెళ్ళిపోయింది. గోడ గడియారం పదకొండుసార్లు మ్రోగినా నిదుర దగ్గరకు రానన్నది. లేచి కిటికీ ఊచలు పట్టుకొని చీకటిలోకి చూడసాగింది. ఆమె కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవి అయినవి. రాజు చిన్న బెడ్డింగ్ పట్టుకొని అతి నెమ్మదిగా తలుపు తీసుకొని లోపలికి రావటం కన్పించింది. అతను తీసినంత నెమ్మదిగా తలుపువేసి వరండాలో ప్రక్క పరుచుకొని పడుకున్నాడు. శైలజకు బాబాయి మాటలు గుర్తుకు వచ్చాయి. అయితే రోజూ వస్తున్నాడన్నమాట. తనెంత నమ్మికగా చెప్పింది అతను రావటం అబద్ధం అని. ఆ క్షణంలో ఆమెకు కోపం ముంచుకు వచ్చింది. బయటికి వచ్చి వరండాలో లైటు వేసింది.

"మీరు నిదురపోలేదా?" రాజు చటుక్కున లేచి కూర్చున్నాడు.

"నువ్వు ఈ ఊళ్ళో నన్ను నిదుర పోనిస్తావా?"

"అదేమిటి?"

"నిన్నిక్కడ యెవరు పడుకోమన్నారు?"

"........"

"రాజూ! నువ్వు సదుద్దేశంతో నాకు కాపలా కాస్తుండవచ్చు. లోక ఏమనుకుంటుందో ఆలోచించావా?"

అతను తన పొరపాటుకు క్షమార్పణ కోరుతాడు అనుకుంది. అత పెదాలపై చిత్రమైన నవ్వు వెలిసింది.

"లోకులు కాకులు అన్నారు. మనము పవిత్రంగా ఉంటే చాల అన్నింటికన్నా ముఖ్యం మీ రక్షణ. నా మాట విని వెళ్ళి పడుకోండి."

"రాజూ!"

"ఇప్పుడు తర్కం వద్దు. ప్లీజ్" స్నేహపూర్వకంగా పలికిన ఆ స్వ మధుర గంభీరంగా ఉంది. ఈ యువకుడు సాటి వారింట యెందుకు పుట్టలే అని ఓ నిట్టూర్పు విడిచి లోపలికి వెళ్ళింది. అంతే రాత్రివరకు నిదురపోలే మర్నాడు లేచి చూస్తే రాజు లేడు. యెందుకో అతనికి తన రక్షణపట్ల అ అనుకుంది.

మామూలుగా తన పని ముగించుకొని బయలుదేరబోయింది. రా చుమ్కీని భుజాన వేసుకుని తెచ్చాడు. వెనకాల తల్లి ఝురీ ఏడుస్తూ వస్తుం వేనకాల నలుగురు లంబాడీలు కూడ వచ్చారు.

"ఏమిటి రాజూ ఇది?"

"మీరే చూడండి." అతని కళ్ళలో నీరు చూసింది మొదటిసా అమానుషంగా అనుభవించారు చుమ్కీని. ఒళ్ళంతా రక్కులు, గాట్లు, రక్తస్రా డాక్టరే రెండు క్షణాలు కళ్ళు మూసుకుంది. తనకు చాతనయిన చికిత్స చేసి

"యెవరు ఈ రాక్షసులు రాజూ?"

"యెవరని చెప్పేది!" అతని గొంతు పూడ్చుకు పోయింది. "వారం వా లంబాడి గుడిసెలకు వెడతాను. అలాగే ఈ రోజు వెడితే కూతురు రాత్రి న



కన్పించడం లేదని ఝురి ఏడ్చింది. ఆ పిల్ల వెళ్ళే చోట్లన్నీ వెతికాం. వెంకయ్యగారి తోటలో అచేతనంగా కొన ఊపిరితో పడిఉంది."

"రాజూ! ఆపరేషన్ చేయాలి. విక్టోరియాకు తీసుకు వెడితే మంచిది."

"డాక్టరమ్మా! నీ కాళ్లు మొక్కుతా... నాకొక్కతే పిల్ల... మేం పెద్ద ఆస్పత్రికి పోలేం తల్లో..." ఝురీ ఏడ్వడం మొదలు పెట్టింది.

"ఝురీ! నేను వస్తాను..." రాజు వెళ్ళి పది నిమిషాల్లో వెంకయ్యగారి జీపుతో తిరిగి వచ్చాడు.

"రండి మిమ్మల్ని ఇంటిదగ్గర దించి వెడతాను." లంబాడీలు, స్పృహలేని చుమ్కీని తీసుకుని వెనుక యెక్కారు. రాజు ప్రక్కన శైలజ కూర్చున్నది.

"నీకు కారు డ్రైవింగ్ వచ్చా రాజూ!"

"ఏదో కొద్దిగా వెంకయ్యగారి డ్రయివరుకు జబ్బు చేసినప్పుడల్లా డ్యూటీ పడుతుంది." అతను జవాబు చెప్పేలోగా ఇల్లు వచ్చింది. శైలజ దిగిపోయింది. రాజుకు ఒకటే ఆలోచన, ఈ కిరాతకులను పోలీసులకు పట్టించకపోతే లాభం లేదు. కారు ఆస్పత్రి ముందు ఆగింది.

"బేగి తోలింద్రు దొర..." అన్నారు భయంతీరిన లంబాడీలు. చుమ్కీని ఆస్పత్రిలో చేర్పించి, ప్రాణభయం లేదని తెలిశాక అతను తిరుగుముఖం పట్టాడు.

"రాజు దొరా! ఇది సోముబాబు దగ్గరున్న వాళ్ళ పనే."

"నాకు తెలుసు చందా. వారిని పోలీసులకు అప్పగించాలంటే సాక్ష్యం కావాలి."

"సాచ్చం గీచ్చం లేదు. అదను దొరగ్గానే చంపి పడేస్తాం."

"వద్దు చందా. సోమశేఖరం దగ్గర నిజాన్ని అబద్ధం, అబద్దాన్ని నిజం చేయడానికి డబ్బుంది. అదను చూచి మట్టుపెట్టాలి."

"అవును దొరా" వాళ్ళు మాట్లాడుకుంటూ ఇల్లు చేరారు. ఝురికి ధైర్యం చెప్పి ఇంటిదగ్గర దింపి వచ్చాడు. రెండు రోజులు వెంకయ్యగారితో సిటీకి వెళ్ళి వచ్చింది. వెజిటబుల్స్ లేవని శైలజ అనగా విన్నాడు. అవీ, పళ్లు కొని

ఊరు చేరుతూనే శైలజ దగ్గరకు వెళ్ళాడు. అతనింట్లోకి వెళ్ళి సామాన్లు తులిశమ్మకు యిచ్చి ఆమె అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పాడు.

"తులశమ్మా" శైలజ గొంతు కర్కశంగా ఉంది.

"అమ్మా!"

"యెవరొచ్చినా వరండాలో కూర్చోబెట్టి నన్ను పిలవాలని చెప్పలేదా?"

"రాజుబాబు."

"రాజయినా మంత్రి అయినా యిక్కడ గౌరవ కుటుంబీకులు ఉండే ఇల్లని తెలియదా?" ప్రక్క గదిలోంచి అరచింది.

"ఏమిటండీ.... మీ ఆరోగ్యం బావుండలేదా?"

"అనవసరమైన మాటలు వద్దు. అందమైన ఆడపిల్లలకు సహాయం చెయ్యటం నీ అలవాటయినా చేయించుకోవటం నా కలవాటు లేదు." రాజు ముఖం కోపంతో ఎర్రబడింది.అతను బలవంతముగా కోపం అదిమిపట్టాడు. అతని ముఖ కవళికలే చెబుతున్నాయి.

"విద్యావంతులు, విద్యాహీనులు అంతా ఒక కోవకు చెందినవారు. చుమ్కీ నాకు చెల్లెలు లాంటిది ఊళ్ళో సోమశేఖరం లేవదీసిన పుకారు మీరు నమ్మి ఇంత అవమానం చేస్తున్నారు. మీ అందాన్ని ఆరాధించి మీకు సహాయం చేస్తున్నాను అనుకుంటే అది పొరపాటే. అలా బయటికి వెళ్ళి ఎవర్ని అడిగినా చెబుతారు. రాజు యెవరయినా సహాయం అడిగినా, అడక్కపోయినా చేస్తాడనుకోవటం వింటారు" అతను తిరిగిచూడక వెళ్ళిపోయాడు. శైలజ రాయిలా నిలబడిపోయింది. అతనెంతో వినయంతో తనను నిర్దోషిగా నిరూపించుకో ప్రయత్నం చేస్తాడని అనుకుంది. అతనికెంత తలబిరుసు! ఏం చూసుకుని? వెం విచక్షణ మేల్కొంది. ఆ రోజు అంతా బాధపడింది తనను స్నేహితులం 'స్నేహప్రియ' అంటారు. ఏనాడు యెవరి మనసునొప్పించని తాను ఈ రో ఇంత కఠినంగా యెందుకు మాట్లాడింది? ఆలోచించగా, ఆలోచిం సమాధానం దొరికింది. ప్రేమ, అనురాగం ఉన్నచోట ద్వేషం, కోపం కూడా కుతుకు వస్తుందని.



రాజు ఊరెళ్ళిన అయిదారు రోజులనుండి రంగయ్య పడుకుంటున్నాడు. ఆ రోజు అతనే రావటంతో నిస్పృహగా నిట్టూర్చి ప్రక్కమీదికి దొర్లింది.

సోమశేఖరం రాజుకు చుమ్కీకి సంబంధం అంటగట్టి నీచంగా ప్రచారం ప్రారంభించాడు. రాజు వలన సహాయం పొందినవారు, "ఈన్నోరుపడ ధర్మరాజు వంటి రాజు నంటాద్రా" అని నమ్మలేదు. రాజు పనులవల్ల తను చర్యలకు ఆటంకం కల్గినవారు, "అందరూ బయటికి పెద్ద మనుష్యులే" ఏదో పని ఉన్నట్టు లంబాడిగూడెం వెళ్ళేవాడంటూ విమర్శించారు. రాజు అలాంటి వాటిని లెక్కచెయ్యడు. ఊళ్ళో వారి సేవమాని తనను చూచుకోమని వెంకయ్యగారు కోపగించాడు.

వారం రోజులకు బలహీనంగా, కాంతిహీనమైన కళ్ళతో ఊరు చేరింది చుమ్కీ ఆ పిల్ల మాటలపై నమ్మకం లేదన్నారు పోలీసులు. అదంతా డబ్బు మహిమ. రాజు పనులన్ని వదిలి సోమశేఖరం మనుష్యులను కాపలాకాశాడు. ఒకరోజు అతని శ్రమ ఫలించింది. సోమశేఖరం దూరపు బంధువుల తోటలో దూరి ద్రాక్ష మొక్కలు నరికి కాపలా వాడిని చితకతన్నుతూ పోలీసులకు చిక్కాడు. ఈసారి వెంకయ్య కలుగజేసుకున్నాడు. దాంతో దుష్టులకు శ్రీకృష్ణ జన్మస్థానం ప్రాప్తించింది. వారిని ప్రేరేపించింది తను కాదని నిరూపించుకోవడానికి సోమశేఖరం చేతి చమురు వదిలింది. సోమశేఖరం మరో పుకారు తీశాడు, సుందరం, డాక్టరమ్మ కలిసి రాత్రిళ్లు షికారు తిరుగుతారని.

"డాక్టరమ్మ నడతను గూర్చి నీ అభిప్రాయం రాజూ?" హఠాత్తుగా వెంకయ్య ప్రశ్న విని తెల్లబోయాడు.

"మీరు ఊరివారి మాటలు నమ్ముతున్నారా?"

"వీరభద్రం అయిదువేలు ఆమె మాటపై వదులుకున్నాడంటే..." అడిగాడు.

"మీరు నా మాటమీద ఎన్నో పనులు చేస్తారు."

"గట్టివాడవే. నిన్ను చూడగానే పుత్రవాత్సల్యం కల్గుతుంది."

"అలాగే వీరభద్రంగార్కి డాక్టరమ్మపై కలుగవచ్చు" ఇలాంటివి వదిలేయటం మంచిదని తన పనిలో నిమగ్నమయ్యాడు. ఆ రాత్రి పుస్తకం పట్టుకుంటే ఎంతకు నిదురరాలేదు. లాంతరు ముందు అలాగే కూర్చున్నాడు.

"రాజుబాబూ."

"ఎవరూ?"

"నేను బాబూ!" తెలగాల అబ్బాయి వచ్చాడు.

"ఏమిట్రా?"

"సుందరం బాబు డాక్టరమ్మతో కలిసి తోటలో కెళ్ళాడంట, ఈరభద్రం బాబు, డాక్టరమ్మ చిన్నాయనలు ఆరిని పట్టుకోడానికి వెళ్ళారు."

"ఛ, ఛ, డాక్టరమ్మ అలాంటివారు కారు. నోరు మూసుకో" అతని ఆలోచన పరి పరి విధాలుగా పోతోంది. నిమిషాలు లెక్కపెడుతూ కూర్చున్నాడు. రంగన్న కొడుకు ఆదుర్దాగా వచ్చాడు.

"మీరన్నది నిజమే రాజుబాబూ! డాక్టరమ్మ పేరు పాడు చేశారు. తోటలో ఉన్నది సోమబాబు ఇల్లాలు. నవ్వుతారు, గొప్పోరి గోత్రాలన్ని గిట్టనే ఉంటా కామోసు."

"సోమశేఖరం భార్య మాణిక్యమా?"

"అవును దొరా! ఆ యమ్మకేం పొయ్యేకాలమో తన కంటె – మనకెందు పాపం తగుల్తది" లెంపలు వేసుకుని వెళ్ళిపోయాడు. మర్నాడు సోమశే ఎవరికి ముఖం చూపించలేక ఊరువదిలాడు. హైద్రాబాద్‌లో ఇల్లు కొని అ ఉంటున్నాడని వార్తలు. పనిలేక కొడుకిల్లా తయారయ్యాడని కొట్టు అప్ప తను యాత్రలకు బయలుదేరాడు వీరభద్రం. అతనికి జీవితం అంటే వి పుట్టింది. వెళ్లేటప్పుడు శైలజ దగ్గరికి వచ్చాడు.

"నా తల్లీ... నీ వల్ల నా కనువిప్పు కల్గిందమ్మా. 'సుతులు లేక గతులే అంటారు. ఆడపిల్లలయినా, మొగబిడ్డ అయినా తల్లిదండ్రుల పేరు ప్రతి నిలిపినవారే బిడ్డలు. బ్రతికే కాదు, మరణించికూడా హరిహరుడు తన మంచి నిలబెట్టుకున్నాడు" కన్నీరు ఒత్తుకున్నాడు.



"మీరు క్షేమంగా తిరిగిరండి పెదనాన్నా, ఈ డబ్బాలో మాత్రలున్నాయి. దారిలో తలనొప్పి, జ్వరం వస్తే వాడుకోండి" అతను అవి అందుకుని వెళ్ళిపోయాడు.

# 13

ఏదో ఒంటరితనం భరించలేనట్టుగా వున్నది. రాజు వస్తే బావుండును. అభిమానవంతుడు అంత అవమానం చేశాక యెలా వస్తాడు? ఆదివారం వస్తే మరీ బోరు. అలా అనుకుంటుండగానే గోపాల్ దిగాడు.

"హల్లో శైలూ."

"హల్లో గోపీ" ఆనందంగా యెదురేగింది. "తీరిక చిక్కిందా మహానుభావా?"

"ఏడ్చినట్టుంది ప్రశ్న! ఈ ఊరు వచ్చాక యెన్నాళ్ళు యెదురు చూచాం? ఒక్కసారి హైద్రాబాద్ వచ్చావా?"

"మీకు పట్నంనిండా డాక్టర్లు ఇక్కడ నేను ఒక్కర్తినే."

"ఉద్ధరించావ్..."

"శ్రీమతేది?"

"రెండు గంటల ప్రయాణం కోసం ఆవిడ కూడా యెందుకు, తల్లి పక్షానినే గర్వం కాబోలు. ఆవిడ నా ముఖం చూస్తుందా? నేను చెప్పింది వింటుందా?"

"కంగ్రాచ్యులేషన్స్. చెప్పావు కావు.",

"థ్యాంక్స్" గర్వంగా నవ్వాడు. నీవు లేంది బ్రతకలేను అన్న గోపి. పొలం తెచ్చిన మార్పు, అతను జీవితంలో రాజీ పడ్డాడు అదేచాలు. కాఫీలు అయ్యాక తనొచ్చిన పని చెప్పాడు.

"ఆ పొలం కొనాలనే నిశ్చయించుకున్నాను."

"రాజును పిలిపించనా? తులశమ్మా! పట్నం నుండి పొలం కొనడానికి గోపాలబాబు వచ్చాడని చెప్పి రాజును పిలుచుకురా."

అరగంటలో తులశమ్మ రాజుతో వచ్చింది. అతను ఇద్దరికి నమస్కరించి నిల్చున్నాడు.

"కూర్చో రాజూ." గోపీ కుర్చీ చూపించాడు.

"ఫరవాలేదు చెప్పండి."

"పొలం విషయంలో నేనో నిర్ణయానికి వచ్చాను."

"రండి అతనితో మాట్లాడుదాం." రెండో మాట లేదన్నట్లు ముందుకు సాగాడు. "అన్నట్టు మరిచేపోయాను. వెనుతిరిగివచ్చి జేబులో డబ్బు తీసి బల్లపై పెట్టాడు. "మీ పొలంలోని చింతచెట్టు లంబాడీలు తీసుకున్నారు. ఈ రోజు వసూలయింది." గోపితో సహా అతను వెళ్ళిపోతుంటే కళ్ళప్పగించి చూస్తుండి పోయింది. రెండుగంటల తరువాత గోపి ఉత్సాహంగా తిరిగి వచ్చాడు.

"రాజు దేవాంతకుడు శైలూ! ఈ ఊరి జనంతో... ఓ గాడ్! నేను బోల్తా పడుదును. రెండు మూడు వేల లాభం చేశాడు." అతని మాటలు విన్నట్లు లేదు.

"ఏమిటా పరధ్యాస?"

"ఏం లేదు గోపి. పిన్ని వెళ్ళిపోయిన దగ్గరనుండి బోరుగా వుంది."

"వచ్చేవారం రారాదూ?"

"స్టేషనుకు నడవాలంటే భయం."

"వచ్చిన డబ్బంతా ఏం చేస్తున్నావ్? ఓ కారు కొనరాదు."

"అదే ఆలోచిస్తున్నాను. అంతా కలిపి రెండుమూడు వేలుంటుందేమో" అన్నది నిరాశగా.

"డబ్బును గూర్చి ఆలోచన వద్దు. మేం లేమా?"

"రాజు రాలేదా?"

"అతనికేదో పని వుందంటూ దిగిపోయాడు. పల్లెలలోని జనానికి అతనంటే చాలా గౌరవం లాగుందే."

"ఎందుకుండదూ! రాత్రింబగళ్ళు వారి చుట్టే తిరుగుతాడు. తనదంటూ ఏం లేదు."



"నా కళ్ళు నన్ను మోసగించవు శైలూ! ఈసారి వెడుతూనే తిరుపతికి ఉత్తరం రాస్తాను" ఇతను.... ఆలోచనల్లో పడిపోయాడు.

"పోనీలే గోపీ. ఊరికో మనిషి రాజు లాంటి వారుండాలి. మనిషిని పోలిన మనిషి వుండరేమిటి?"

"భేష్ బావుంది. డాక్టరమ్మ లాంటివారు ఊరికి ఒకరుండాలి అని అతను అంటాడు."

"ఛా ఊర్కో అతనలా ఏం అనడు."

"నిజం వచ్చేవారం నీ వాహనంతో వస్తాను. తరువాత ప్రతివారం రాకపోతే నీ పని చెబుతాను."

"మామూలు కారు చూడు గోపీ! జీవితాంతం నీకు అప్పుతీర్చేలా చేయకు."

"అప్పుడే డబ్బంటే యెంత తాపత్రయం" వెక్కిరించాడు. "శైలూ ఓ మాట చెబితే వింటావా?"

"ఏం మాటది."

"మన స్నేహబృందంలో యెందరో నీవంటే ఇష్టపడతారు. నీ ఇష్టం చెబితే నేను మాట్లాడుతాను. నన్ను కనీసం ఓ అన్నలా, శ్రేయోభిలాషిగా భావించలేవా?"

"గోపీ!" ఆమె కళ్ళు అశ్రుపూరితం అయ్యాయి. "నాకు గర్వంగా వుంది గోపీ. నేనంటే ఇష్టపడే వారున్నారని నాకు తెలుసు. నేను ఎన్నుకున్న జీవితం అంటే ఇష్టపడేవారుండరు.

"నేను ప్రయత్నిస్తే."

"నా మనసుకు నచ్చిన వ్యక్తి తటస్థపడగానే నీకు చెబుతాను."

"మంచిది తొందరగా కానియ్యి. ఈ ఊరి వాతావరణంలో స్త్రీ వంటరిగా వుండటం మంచిదికాదు." అతను జీపులో వెళ్ళిపోయాడు. రెండుసార్లు రాజుకోసం కబుర్లు చేస్తే అతను లేడనో, చాలా పనిలో వున్నాడనో, వార్త మోసుకు వచ్చింది తులశమ్మ.

మనిషికి స్నేహభావం, శాంతంతో పాటు మోతాదుకు మించిన కోపం, అభిమానం ఉన్నాయి అనుకుంది. ఎందుకో ఒక్కసారి అతన్ని చూచి, తన తొందరపాటుకు క్షమార్పణ చెప్పుకోవాలనిపించింది. నాల్గురోజులు ద్వైదీభావాలతో సతమతం అయి, అయిదో రోజున వెంకయ్యగారింటికి బయలుదేరింది. అతను చాలా తొందరలో ఉన్నట్టు అటు ఇటు తిరుగుతున్నాడు. శైలజను చూస్తూనే నవ్వాడు.

"రామ్మా... కొంచెం ఇదేంటిదో చూడు. ఈ పిల్ల వాడికిప్పుడే జ్వరం రావాలా!" కాగితాలు ముందుపెట్టాడు.

"ఎవరికి జ్వరం వచ్చింది బాబాయ్?"

"మందుకు నీ దగ్గరకు రాలేదా? రాజుకమ్మా! అలా చూస్తావేం, రెండు రోజులనుండి పనిలోకి రాలేదు. "ఈ సాయంత్రం వెళ్ళి చూస్తాను." ఆమె మిగిలిన విషయాలు వినటంలేదు. మందు ఎక్కడ పుచ్చుకొన్నాడు? తులశమ్మ చెప్పలేదేం?"

"ఇదెక్కడిదో అర్జంటా!"

"అవునండి. మీరు భూములు తాకట్టుపెట్టి బ్యాంకులో తీసుకున్న డబ్బు తాలూకా వడ్డీ పెరుగుతుంది కట్టమని."

"ఇంగ్లీషులో ఏడుస్తారు, తెలిసి చస్తుందా?"

"మీ గుమస్తాకు మాత్రం తెలిసిందా?"

"రాజు ఏదో తనకొచ్చిన ఎబిసిలతో కాలం లాక్కువస్తున్నాడు తల్లీ. తెలివైనపిల్లవాడు."

"మీసిటీలోని ఇంటికిటాక్స్ పెరిగిందట. ఎంత పెరిగిందో వివరాలున్నాయి" చదివి చెప్పింది.

"అంతా ఖర్చు పద్దతే...." విసుక్కున్నాడు.

"మరి నేను వస్తాను."

"కూర్చో ఆస్పత్రికి నాల్గుగంటల తరువాత కదా వెళ్ళేది."

"నాకు వేరే పని వుందండి" త్వరగా ఇల్లు చేరింది. తులశమ్మను పిలిచింది.



"రాజుకు జ్వరంగా వుందా?"

"అవునమ్మా."

"నాతో చెప్పలేదేం?"

"మాట్లాడవూ? మరిచిపోయావా?"

"లేదమ్మా. రాజుబాబు వద్దన్నాడు. తనే ఏవో మాత్రలు తెచ్చుకున్నాడు."

"ఆయన వద్దంటే ఊర్కుంటావా? పద అతన్ని చూడాలి" బ్యాగు సర్దుకుని తయారయింది.

"అమ్మా నేను బయటనే వుంటాను. మీకు నేను చెప్పలేదని చెప్పండి" భయంగా చూసింది. ఇతను వీళ్ళను తను చెప్పుచేతలలో వుంచుకున్నాడు అని విసుక్కుంది.

## 14

అతను మూల్గుతూ మంచంలో దొర్లుతున్నాడు. అతని కాళ్ళ దగ్గర కూర్చున్న చుమ్కీ కాళ్ళు పడుతుంది. ఆ పిల్ల శైలజను చూస్తూనేలేచి కూర్చుంది.

"రండమ్మా! ఈ పూట అసలు కన్ను తెరవలేదు. నేను వచ్చి గంటయింది కన్ను తెరవలేదు." శైలజ కెందుకో అసంతృప్తిగా వుంది. తలదగ్గర బల్లపై టాబ్లెట్లున్నాయి. అవి చూచింది." అవి జ్వరానికి మంచివే.

అతను అలికిడి విని బలవంతంగా కళ్ళు విప్పాడు. అతను శైలజను చూచి నమ్మలేనట్టు కళ్ళు తాటించాడు. ఆమె మరేం మాట్లాడక ఇంజక్షన్ ఇచ్చింది.

"చుమ్కీ! వేడిపాలు ఇవ్వు. మందు ఆస్పత్రికి వచ్చి తీసుకురా" మరేం మాట్లాడక చర చర బయటికి వచ్చింది. ఆ రోజంతా అసంతృప్తిగా గడిచింది. మాటిమాటికీ మంచంలో పడుకున్న రాజు, అతని కాళ్ళ దగ్గర కూర్చున్న చుమ్కీ గుర్తుకు వచ్చారు. తనెందుకు ఇంతగా అతని వైపు ఆకర్షింపబడుతోంది. తమిద్దరి వివాహం అసంభవం అని తెలిసికూడా, తను ముందంజ వేస్తే సంభవం అవచ్చు. కానీ లోకం, సంఘం హర్షిస్తుందా?

"డాక్టర్!" నర్స్ వచ్చింది.

"ఎవరో యిల్లాలు నాటుమందు తిన్నది, గర్భస్రావం కోసం చాలా సీరియస్‌గా వుంది."

ఆ స్త్రీని ప్రాణంతో రక్షించేసరికి అర్థరాత్రి అయింది. ఆస్పత్రి వాచ్‌మెన్ ఇద్దరు స్త్రీలను ఇళ్ళవద్ద దింపాడు. ఇదే మొదటిసారి. ఆమె ఊరికి వచ్చింది లగాయతు యేనాడు ఒంటరిగా నడవలేదు. విసుగులేకుండా కబుర్లు చెబుతూ రాజు తోడు వచ్చేవాడు. మర్నాడు రోజూ కంటే, ముందుగా తయారయి రాజును చూడటానికి వెళ్ళింది. అతను మాంచి నిదురలో ఉన్నాడు. గది అంతా శుభ్రంగా వుంది. చుమ్కీ పని అని తెలిసిపోయింది. మంచం పొడవు తక్కువయింది కాబోలు, కాళ్ళు రెండూ బయట వున్నాయి. నెమ్మదిగా స్టూలు అతని కాళ్ళ క్రిందికి జరిపింది. దగ్గరగా వున్న పుస్తకాల షెల్ఫ్ దగ్గరకు నడిచింది. రెండు పుస్తకాలు చేతిలోకి తీసుకు చూసింది. "మాలపల్లి" "మాగ్జిం గోర్కీ" రాసిన పుస్తకాలకు అనువాదాలున్నాయి. పుస్తకాల మధ్య నుండి అతను గీసిన చిత్ర... జారి పడింది. పరీక్షగా చూసి ఉలిక్కిపడింది. తలంటుకున్న యువతి ... ఆర్చుకుంటుంది. తనే నెలరోజుల నాడు అలాగే వరండాలో నిల్చుని అతని... మాట్లాడింది. ఆనాటి రూపు ముద్రితం అయింది. క్రింద వ్రాసిన వాక్యం చూసి మరీ ఆశ్చర్యపోయింది. "అపురూప సౌందర్యం! అందని ఆనందం" అలికిడి కదిలేసరికి ఇటు తిరిగి కూర్చుంది.

"రాజూ!"

"ఆ..... మీరా!" మళ్ళీ శ్రమ తీసుకున్నారు" లేవబోయాడు.

"పరవాలేదు పడుకో" తను స్టూలు లాక్కుని దగ్గరగా కూర్చుంది.

"ఎలా వుంది?"

"మీ దయవల్ల రాత్రే పూర్తిగా జ్వరం తగ్గింది. నీరసంగా ఉంది."

"పోని, నా వల్ల ఆ మాత్రం ఉపకారం జరిగింది."

"ఏం అలా అంటున్నారు."

"ఇంత జ్వరంగా ఉంటే నాకు కబురు చేశావా?"

"ఇంకొక్క రోజు చూసియెలాగూ వచ్చేవాడినే."



"చెప్పకు కబుర్లు. నాతో చెప్పొద్దని తులశమ్మను కట్టడి చేయలేదా?" అన్నది నిష్ఠూరంగా.

"అలా చెప్పిందా?"

"ఆమె చెప్పాలా, నాకుతెలియదూ? నీవంటే ప్రాణం పెట్టే తులశమ్మ నీకింత జ్వరంగా ఉంటే నోరు మూసుకు కూర్చుంటుందా?" నిలదీసింది. అతను మాట్లాడలేదు.

"రాజూ! నాకు తెలుసు. నీకు నాపై కోపం వచ్చిందని. స్నేహితులు మధ్య క్షమార్పణకు చోటులేదా? నన్ను క్షమించు రాజూ! నేను చాలా సంకుచితంగా ఆలోచించాను."

"పరవాలేదులెండి. నాపై కోపం తెచ్చుకుని అలక సాగించేవారున్నారంటే చాలా ఆనందంగా ఉంది" అన్నాడు హృదయపూర్వకంగా నవ్వుతూ.

కోపం పోయినట్టేనా? బ్రతికాం" అన్నది తనూ నవ్వుతూ. చుమ్కీ పరుగులు తీస్తూ వచ్చింది. డాక్టరమ్మను చూడగానే దాని కళ్ళు మిల మిల మెరిశాయి.

"వచ్చారా తల్లీ! రాజుబాబు ఏమిచ్చినా త్రాగటం లేదు."

"నువ్వు తీసుకురా, నేను త్రాగిస్తాను." చుమ్కీ పాలు వెచ్చబెట్టి తెచ్చింది. శైలజ యిచ్చిన కప్పును ప్రసాదంలా తీసుకుని త్రాగేశాడు. చుమ్కీ అందిచ్చిన టవల్‌తో ముఖానికి పట్టిన చెమట తుడుచుకున్నాడు. చుమ్కీ బయట యెవరితోనో అరుస్తుంది.

"మీరు వచ్చి ఆరిని మాట్లాడిస్తారు. ఈ పూటే జర బాగుంది."

"ఏమిటే నీ పెద్దతనం..." బయటి వారిని పంపించి వేసింది.

"మీరు ఆస్పత్రికి వెళ్ళండి."

"నేను ఉంటే ఇబ్బందిగా ఉందా?"

"మీ సమక్షంలో యెలా ఉందో చెబితే చెంప పగులుతుంది."

"పగులగొట్టనులే, నిజం చెప్పు."

"వద్దులెండి. మీ చెంపదెబ్బ తినటానికి బలం పుంజుకున్నాక చెబుతాను."

"రాజూ! నిజం చెప్పు. నీది ఏ ఊరు?"

"ఈ ఊరు మాత్రం కాదు."

"మొండి మాటలు కాదు."

అతని ముఖం గంభీరంగా మారి ఎఱ్ఱగా తయారయింది. అది చూసి శైలజ నొచ్చుకుంది. ఇలంటి సమయంలో టాపిక్ యెత్తానే అని వెంటనే లేచింది.

"చుమ్కీ జాగ్రత్త" వెనుతిరిగి చూడకుండా వెళ్ళిపోయింది.

సాయంత్రానికల్లా నూటనాల్గు డిగ్రీల జ్వరం వచ్చింది రాజుకు. తులశమ్మ మాటలకు కంగారుగా వెళ్ళింది. మళ్ళీ యెప్పుడూ అతని ఊరు విషయాలు కదపకూడదని లెంపలు వేసుకుంది. అతనికి నార్మల్‌కు వచ్చేవరకు అక్కడికి రోజూ వెళ్ళేది" ఆ రోజూ రాజుకు పూర్తిగా తగ్గిపోయిందని ఆస్పత్రిలో పని చూచుకుంటోంది.

"డాక్టర్ గారూ!"

"తలెత్తి చూచింది ఓ యువకుడు నిలబడి వున్నాడు. అత క్రొత్తవాడిలా కన్పించాడు."

"యెవరండి మీరు?"

"నా పేరు శంకరం అండీ. నా భార్యకు చాలా సుస్తీగా వుంది, నడవలే స్థితిలో వుంది. ఒక్కసారి వస్తారా?"

"మీదీ వూరేనా?"

"కాదండీ నేను వి.ఎల్.డబ్ల్యూను. ప్రక్క పల్లెలో కాపురం ఉండేవాడ నా భార్య అనారోగ్యం వల్ల ఈ ఊళ్ళో కాపురం పెట్టాను. సైకిల్‌పై వెడతాను."

"నర్స్! నేను అరగంటలో వస్తాను. చుమ్కీ వస్తే ఆ టానిక్ సీసా మందు ఇచ్చెయ్యి."

"యస్. డాక్టర్."



అతని వెనుక నడిచింది. రెండు గదులు అద్దెకు తీసుకున్నాడు. ముగ్గురు పిల్లలు ఆడుతున్నారు. ఆవిడ ఏదో నాటు మందులు తిన్నది.

"ప్రతి ఊళ్ళో కుటుంబ నియంత్రణ సెంటరుంది కదా, ప్రతి గురువారం డాక్టరు వస్తాడు. అక్కడికి యెందుకు వెళ్ళరు?" తీక్షణంగా అడిగింది.

"దానికి తగని సిగ్గండి."

"ఏడ్చినట్టే ఉంది. సిగ్గంటూ ప్రాణాలమీదికి తెచ్చు కుంటారా?" తను వచ్చిన నాటినుండి చూస్తూంది. నూటికిపది కేసులు ఇలాంటివే. ప్రభుత్వము స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకమైన ఏర్పాటు చేశాక కూడా అలాంటి తప్పుదార్లు పడతారు. మూర్ఖులా, తెలిసిన వారా?" కోపంగా ఆమెను పరీక్ష చేసి, ఆస్పత్రిలో చేర్చమంది, ఆవిడ కొలుకొనేసరికి నెలరోజులు పట్టింది. నెలరోజులలో శంకరంతో అతని పిల్లలతో బాగా చనువు ఏర్పడింది.

"అప్పుడప్పుడు పిల్లలను తీసుకుని రండి" అన్నది.

"తప్పకుండా వస్తాం."

అన్నాడే కాని, అక్కడనుండి కదలలేదు. అతనేదో సందేహించాడు చెప్పటానికి. శైలజ అడిగింది.

"ఈ టానిక్కులకు డబ్బు లేదండీ. ఒక పది రూపాయలు ఇస్తే మళ్ళీ జీతాలు అందగానే పువ్వులలో పెట్టి తెచ్చి యిస్తాను."

"ఈ మాత్రానికే అంత సందేహిస్తారేం?" పర్సుతీసి పది రూపాయలు అతని చేతిలో పెట్టింది.

"థ్యాంక్స్! మీ మేలు మరిచిపోలేనండీ. నాకీ ఊళ్ళో యెవరూ తెలియదు" మొహమాటంగా అన్నాడు.

"ఆవిడ కొన్నాళ్ళు నేలపై పడుకోవటం మంచిదికాదు. నాకు తెలుసు ఊళ్లో నీవు మంచం కొనలేవు. మా ఇంట్లో చాలా పడి వున్నాయి. సాయంత్రం వచ్చి తీసుకో."

"అలాగేనండీ" కృతజ్ఞతా పూర్వకంగా చూచి వెళ్ళిపోయాడు. శంకరం కుటుంబంతో రాను రాను సన్నిహితురాలయింది. పసిపిల్లలను చూస్తూ, తనను

తాను మరిచిపోయేది. అతను కూడా సంకోచం లేక శైలజను ఏం కావాలన్నా అడిగేవాడు. జయమ్మ తిరిగి రావటంతో వారు మరింత దగ్గరయ్యారు. మాతృత్వానికి నోచుకోనేలేదు. అందుకే పసివారి ఆట పాటలంటే ఆమె కెంతో ఇష్టం.

## 15

గోపాల్ తన పొలం పనులు చూచుకోవటానికి వారం విడిచి వారం వస్తున్నాడు. అతను శైలజ కోసం ఫియెట్ సెకండ్ హాండ్ కారు యెనిమిది వేలు పెట్టి కొన్నాడు. అతను వచ్చినప్పుడు నేర్పిస్తున్నాడు. అవసరం అయినప్పుడు రాజు నడిపిస్తున్నాడు. శైలజ ఆస్పత్రినుండి వచ్చి భోజనం చేస్తుండగా రాజు వచ్చాడు. చేతిలో పూలు, పండ్లు, మిఠాయిలు ఉన్నాయి.

"రా రాజూ! ఏమిటి విశేషం?"

"ఊహించండి చూద్దాం."

"నాకు జ్ఞాపకం రావటంలేదు" అన్నది శైలజ. చెంప గీసుకుంటూ జయమ్మ వచ్చింది.

"నువ్వూ భోజనం చెయ్యి రాజూ."

"నేను ఇంటి దగ్గర చేసి వచ్చానండీ."

"వెంకయ్యగారింట్లో కాదుకదా! పెట్టు పిన్నీ."

"నాకేం? అజీర్ణం అయితే డాక్టరు దగ్గిరే ఉన్నారు." నవ్వుతూ కూర్చున్నాడు. "మనదేశంలో అందుకే ఆహార సమస్య."

"బాబ్బాబు నీకు పుణ్యం ఉంటుంది. దేశంలోని సమస్యలు వదిలేయ్. నోరు విప్పితే మా అమ్మాయి అదే మాట" జయమ్మ అడ్డుకుంది.

"ఇంతకీ యెక్కడయినా సంబంధం కుదిరిందా? ఈ కానుకలన్నీ ఏమిటి?"



"డాక్టరుగారూ! సంబంధం కాదు వివాహం కూడా అయింది. అయితే అందరిముందు బయట పెట్టలేని పరిస్థితి" అన్నాడు గంభీరంగా.

శైలజ ముఖం అదోలా అయింది.

"నీ జీవితంలో అన్నీ రహస్యాలే. నీకు చాలా పొగరు రాజూ అందరి సమస్యలు వాళ్ళను మంచి మాటలతో కక్కిస్తావు. నీ విషయంలో సూది మొన అంత సందు ఇయ్యవు."

భోజనం చేసేటప్పుడు కక్కులు, పొక్కులు యెందుకు! మీరు విశేషం ఏమిటో చెప్పుకోనే లేదు."

"తెలియదు. ఇక చెప్పు."

"మీరు ఈ ఊళ్ళో అడుగు పెట్టి సరిగ్గా సంవత్సరం ఈ నాటికి."

"నిజమా - అవును, నేను మరిచేపోయాను" అన్నది. "ఎంత తొందరగా రోజులు గడుస్తున్నాయి" ఆశ్చర్యంగా చూచింది.

"ఈ ఊర్లో ఈ సంవత్సరం ఎన్నో మార్పులు వచ్చాయి. విద్యాధికులు పట్టాలు పట్టుకు పాకులాడకపోతే, మన దేశం ఎప్పుడో బాగుపడేది."

"ఒకసారి మనిషి కృత్రిమ వాతావరణానికి అలవాటు పడ్డాక, దాన్ని వదిలించుకోవటం కష్టం రాజూ."

"అవును. గోపాల్‌గారి పరిస్థితి చూస్తే నవ్వు వస్తుంది. అతను ఏదో తప్పించుకోలేని పరిస్థితుల వల్ల వస్తున్నట్లు అనిపిస్తుంది."

"ఏమయి ఉంటుంది?" కలవరపాటుగా అడిగింది.

అతను జవాబు చెప్పక ఒకసారి ఆమెను చూచి తలవంచుకొని చారులో ఈకర్ర తీసివేశాడు.

"రాజూ రేపు గోపి స్నేహితులకందరికి ఏదో చిన్న పార్టీ యిస్తున్నాడు. అతనికి కొడుకు పుట్టాడుగా, మనల్ని కూడా రమ్మన్నాడు."

"నాకు చెప్పలేదు."

"మరి నేను వంటరిగా యెలా వెళ్ళను రాజూ?"

"వెంకయ్యగారి డ్రయివర్ని పిలుస్తాను."

"ఆయనకు?"

"అవసరం అయితే నేను ఉన్నాను."

"వెంకయ్యగారి వెంట వెళ్ళటానికి అభ్యంతరం లేదు. నాతో రావటానికి అభిమానం. అవును ఒక ఆడదాని కారు డ్రయివు చెయ్యటం అవమానం కదూ?" అన్నది నిష్టూరంగా అతను నవ్వాడు.

"మీకు తెలుసు అలాంటివి నాకు దూరం అని, నిష్ఠూరం వెయ్యటానికి అంటున్నారు."

"ప్లీజ్. తొందరగా తిరిగి వద్దాం. ఈ సంవత్సరం నుండి యెక్కడికి వెళ్ళలేదు."

"నాకు నాగరికులున్న చోట, నల్గురు ఉన్నచోట ఊపిరి సలపదు డాక్టరుగారూ."

"మీ లంబాడీ గూడెంలో ఇద్దరే మనుష్యులు ఉన్నారా?"

"వాళ్ళు అమాయకులు. మనసులో ఉన్న విషయము పైకి చెబుతారు. వాళ్ళ జీవితాలు స్వచ్ఛమయినవి."

"నిజం రాజూ! స్వార్థం అన్యాయం వారికి తెలియదు" జయమ్మ కూడా సమర్థించింది.

"సరే బాబూ! మా ఫ్రెండ్స్ అంత చెడ్డవారు కాదు. వారి వైపు నుండి నీకెలాంటి బాధ కలుగదని మాటిస్తున్నాను.

"అవును రాజూ నువ్వు వెడితే నాకు నిశ్చింత" జయమ్మ కూడా సమర్థించింది.

"మీరు ఆజ్ఞాపించాక తప్పుతుందా?" నవ్వుతూ లేచాడు. ఆదివారం అతను వెంకయ్యగార్కి చెప్పివచ్చేశాడు. ఇద్దరూ బయలుదేరారు. అతను కారు కొద్దిదూరం వెళ్ళాక అతను ఇటు తిరిగాడు.

"ఒక మాట. ఏమనుకోరుగా."

"లేదు."



"నన్ను మీ పార్టీలకు రమ్మని బలవంతం చెయ్యకండి ప్లీజ్" అతను అడిగే తీరు చూస్తే కాదని అనలేకపోయింది.

"మరెక్కడుంటావ్?"

"మిమ్మల్ని వదలి అక్కడక్కడ తిరిగి మళ్ళీ మీరు రమ్మన్న టయిముకు వస్తాను."

"సరే, కాదంటే నువ్వు బాధపడతావు. గోపాల్ ఇంటిముందు ఆమెను వదలి కార్ను వెనక్కు తిప్పాడు. "విష్‌యూ హాపీ టైమ్" కారు దుమ్మును రేపుకుంటూ వెళ్లిపోయింది. "అర్థంకాని మనిషి" అనుకుంది.

"ఏమ్మోయ్! ఇన్నాళ్ళకు వచ్చి, అలా ఏదో పోగొట్టుకున్నట్టు నిల్చున్నావ్?" శ్రీకళ పరుగున వచ్చి కౌగలించుకుంది.

"ఎలా వున్నావ్ శ్రీ?"

"చూడిలా వున్నాను. వనజా, లక్ష్మి, గోపీ యెవరొచ్చారో చూడండి" పిలిచింది శ్రీకళ. అందరూ గలగల మంటూ వచ్చారు.

"సంవత్సరానికా దర్శనం?" జగన్ అడిగాడు.

"ఏమే నా పేరు గుర్తుందా? లక్ష్మిని."

"నిన్నెలా మర్చిపోతానే చుప్పనాతీ" లక్ష్మి చెయ్యి పట్టుకుంది. శైలజ [illegible] రుద్ధమయింది. ఆమె కళ్ళు నిండుకున్నాయి.

"గోపి ముఖంలో ఇప్పుడు దిగులు తీరింది. నువ్వు రావేమో అని [illegible] ఇదయ్యాడు" రమణ వుడికించాడు.

"బాబు శైలజ పెట్టిన దీపం. వాడిని చూడడానికి వస్తుందని, తప్పక [illegible] తెస్తుందని తెలుసు" అన్నాడు గోపి.

"నా కోసం ఇందరాప్తులున్నారనుకుంటే యెంత గర్వంగా వుందో? [illegible] పసివాడిని చూద్దాం." అందరు లోపలికి వెళ్ళి, గోపీ భార్య గదిలోకి [illegible]. ఆమె చిరునవ్వుతో కొడుకును శైలజకిచ్చింది. కాసేపు కబుర్లయ్యాక [illegible] పార్టీ అరేంజిమెంట్లకై వెళ్ళారు.

“ఈ ఆనందం నాకు ప్రసాదించిన మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియటం లేదు.” మిసెస్ గోపి శైలజ భుజంపై చేయి వేసింది.

“ఏం గోపీ రహస్యాలన్నీ మీ ఆవిడకు చేరవేశావా?”

“నువ్వు కాదూ పాలూ నీళ్ళలా కలిసి వుండమని చెప్పింది.”

“మొనగాడివేలే. యింతకీ తిరుపతికి ఉత్తరం రాశావా?”

“రాశాను, వాళ్ళు వాళ్ళ స్వంత ఊరెళ్ళిపోయారట. మేడ అమ్మేశారట అది కొన్న అతను రాశాడు.”

“అలాగా !” అన్నది నిరాశగా. తను వచ్చిందీరోజు ముఖ్యంగా ఆ విషయం తెలుసుకోవటానికే.

“శైలజా! ఇతను నా మేనమామ కొడుకు ప్రసాద్. మొన్ననే అమెరికా నుండి వచ్చాడు.”

“నమస్తే.” చేతులు జోడించింది. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు. అతను వెళ్ళి సరదాగా అందరినీ మాట్లాడిస్తున్నాడు.

“ప్రసాద్ యెలా వున్నాడు శైలూ?”

“పెళ్ళిళ్ళ పేరయ్య వయ్యావా?”

“మరేం చెయ్యను! నీపై నాకున్న అభిమానంలో నీకు నాపై నూరో వంతయినా లేదు.”

“ఉన్నదని నిరూపించుకోవటానికి మరో అమ్మాయిని చూడనేమిటి?” అంది నవ్వుతూ, మిసెస్ గోపి శృతి కలిపింది.

“గోపీ నాకు ఇష్టమయిన నాడు వరుణ్ణి తీసుకుని ఆశీర్వదించమని వస్తాను. పద హాల్లోకి” అందరూ హాల్లోకి వెళ్ళారు.

## 16

“రాత్రి పది దాటింటి. ఒక రొకరే అతిధులు వెళ్ళిపోసాగేరు. శైలజకు చాలా ఆరాటంగా వుంది. రాజు యెందుకు రాలేదా అని. అందరూ వెళ్ళిపోయారు. గోపి తనే మిగిలారు.



“ఆలస్యం బాగా అయ్యింది. ఏమయిందో రాజుకు.”

“అడుగో...” రాజు కారు తెచ్చి ఆపాడు. గోపి అతన్ని పరీక్షగా చూస్తుండిపోయాడు. రాజు అనుమానించింది నిజమే. మాట వరుసకయినా రమ్మని అనడేం గోపి అనుకుంది శైలజ.

“డాక్టరుగారూ! మీరు పసిపిల్లవాడికి తెచ్చిన గిఫ్ట్ మరిచిపోయారు” కార్లోంచి చక్కగా ప్యాక్ చేసిన పొట్లం తీసిచ్చాడు. శైలజ అయోమయంగా చూచింది.

“తీసుకువెళ్ళి ఇచ్చిరండి. తరువాత వివరాలు చెబుతాను.” నెమ్మదిగా గొణిగాడు. ప్యాకెట్టు అందుకుంది. అందరూ మొదట పిల్లవాడిని చూడటానికి వచ్చినప్పుడే ఇచ్చి వుంటారు. తనకావిషయం తట్టనేలేదు. గోపి భార్య ఏమనుకుందో? గోపికి తన నేచర్ తెలుసు. గబాగబా ప్యాకెట్టు పట్టుకుని లోపలికి వెళ్ళింది. అవి గోపి భార్యకిచ్చి తన మతిమరుపుకు క్షమార్పణ కోరింది.

“చూడు శైలూ! రాజూ ఇంట్లోకి రమ్మంటే యెంత గీరపోతున్నాడో?” అన్నాడు గోపి. అతని వెనకాలే రాజు వచ్చాడు. పిల్లవాడి బుగ్గ మీటి ఇరవై రూపాయలు చేతిలో పెట్టాడు.

“ఏమిటి? నీకేమయినా పిచ్చా?”

అదేం లేదు. పసివాడిని చూడటానికి ఉత్త చేతులతో రారండి. మీరు కాదంటే నా మనసు కష్టపడుతుంది.

“మా శైలజకు ఇలాంటివారే స్నేహితులుగా దొరుకుతారు ఖర్మ. భోజనం చేద్దువు.” గోపి టేబుల్ దగ్గరకు నడిచాడు. భోజనం చేసి బయలుదేరే సరికి పదకొండు అయింది.

అతను వెనుక తలుపుతీసి పట్టుకుంటే, ముందు కూర్చుంది.

“రాజూ! ఎక్కడిదా ప్యాకెట్టు?”

“నేనే కొన్నాను. నాకు తెలుసు. ఇలాంటి విషయాలలో మీరు పట్టించుకోరని. అందుకే నేను కొని తెచ్చాను. సారీ.”

"నేను నీకు ధన్యవాదాలు చెప్పుకోవాలి. యెంతయింది?"

"బిల్లు విషయం ఏం చింతించకండి. ఇంటికి వెళ్ళి ... చేసుకుంటాను. బేబి బ్లాంకెట్టు, దోమతెర, బెడ్‌సీట్లు వున్నాయి అం..."

అతను చెబుతూ ముందుకు చూస్తున్నాడు. అతన్నే పరీక్షగా చూసింది.

"రాజూ!"

"చెప్పండి."

"జీవిత బాటకూడా ఇలా జంటగా దాటేద్దాం."

"ఏమిటీ?" అతను కారు ఆపాడు.

"అర్థం కాలేదా? దగ్గరగా జరిగి అతని భుజంపై తల ఆన్చింది.

"జీవితాంతం నా జీవిత రథానికి డ్రయివరుగా ఉండమంటున్నాను."

"డాక్టరుగారూ!"

"కాదు శైలా!"

"మీకు పార్టీలో త్రాగించలేదు కదా?" అన్నాడు విసుగ్గా.

"లేదు రాజూ! నీ మంచితనం అనే మధువును త్రాగాను. నాకు అమ్మా నాన్నా యెవరూ లేరు. తోబుట్టువులు లేరు" ఆమె కళ్ళు నిండుకున్నాయి. "అందరి అనురాగం, ఆప్యాయత నీలో చూచాను." ఆమె వెచ్చని కన్నీరు అతని షర్టు తడిపి వేసింది.

"ఛ....ఛ... ఇదేమిటి?" అతను ఆమె తలను చేతులతో పైకి యెత్తి తన రుమాలుతో కళ్ళు ఒత్తాడు.

"మీరు మొదట ఈ ఆవేశం మాని మాట్లాడండి."

"ఆవేశం కాదు రాజూ! ఆరు నెలల నుండి ఆలోచించి ఆలోచించి చేసుకున్న నిర్ణయము యిది. నిన్ను యెవరు మరో దృష్టితో చూచినా సహించ... పోయేదాన్ని."

"మీరు ఒక్కసారి మన అంతస్తులు ఆలోచించారా? నాకేం ఉంది?"



నాకు కావల్సిన మంచి హృదయం వుంది. అంతస్తు లంటావు ఏమిటో నాకసలు తెలియదు."

"మిమ్మల్ని భరించే శక్తి కూడా ఉండొద్దా? మీరు విద్యాధికులు..."

"నా దృష్టిలో 'డిగ్రీలు' విద్యకాదు రాజూ, మంచి, చెడూ అర్థం చేసుకునే హృదయం, సంస్కారమే విద్య."

"మరి లోకం దృష్టిలో మనం వింత మనుష్యులం..."

"లోకం....లోకం! దానితో పనిలేదు."

"మీకు లోకంతో పనిలేకపోయినా, లోకానికి మీతో పని ఉంది. రేపు ...రనే మాటలు భరించలేని నాడు జీవితాలు నరకప్రాయమే అవుతాయి."

"నా వైపు నుండి యెలాంటి అవకాశము, ఆస్కారం కలుగనివ్వను."

"నా కిష్టం లేకపోతే?"

శైలజ హృదయ పూర్వకంగా, విజయ సూచకంగా నవ్వింది. అతని ... తనవైపు తిప్పుకుంది.

"ఏది నా కళ్ళలోకి చూచి చెప్పు. ఊఁ.... నేనంటే యిష్టం లేదా?"

"ఇంత మొహమాట పెడితే యెలా?"

"అందుకోలేని అందం అంటే మొహమాట పెట్టడమే" అన్నది కొంటెగా శైలూ. పట్టుబడ్డ దొంగలా చూచాడు.

"ఏం అలా చూస్తావు?"

"ఇది సంభవమేనా?"

"అబ్బా! చంద్రుడిపైకి పోవటం, మార్స్‌మీద దిగటం కంటే ...భవమా? రాజూ! ఎం.ఏ. చదివిన పురుషుడు చదువురాని అమ్మాయిని ...ంటాడు. వారి కాపురం నరక ప్రాయమా?"

"అదికాదు డాక్టర్ గారూ..."

"నీకు మొదటినుండీ పొగరులే..." చటుక్కున ఆమె నోరు చేత్తో ...

"ఇక మిగిలినవి ఏమయినా ఉంటే ఊరు చేరాక మాట్లాడుకుందాము. కారు క్షేమంగా ఇల్లు చేరాలి." ఆమెను సీట్లోకి సరిగ్గా త్రోసి కారు స్టార్టు చేశాడు.

"ఇదిగో రాజూ....!"

"చెప్పానుగా - దారిలో మాటలు వద్దని."

"అప్పుడే అధికారం! పెద్ద బడాయి" బయటకు చూస్తూ కూర్చుంది.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"నేను యెవరో! నా కులగోత్రాలు ఏమిటో అక్కరలేదా?"

"దారిలో మాటలు వద్దు" అంది విసుగ్గా. అతను నవ్వేశాడు. ఓరగా చూచాడు.

"నవ్వండి అంతలా నవ్వును అదిమి పెట్టవద్దు. ఆరోగ్యానికి మంచిది కాదు."

"అండి... గిండి యిక నుండి దాచిపెట్టు."

"చిత్తం" అన్నాడు తమాషాగా నవ్వుతూ - కారు ఇల్లు సమీపించింది.

"పిన్ని యెదురు చూస్తుందిలా ఉంది, వరండాలోనే ఉంది."

"ఆలస్యం అయింది కదూ?"

"నా కోర్కె అంగీకరించనట్టేనా రాజూ."

"పిన్నితో చెప్పాక ఆవిడ అంగీకరిస్తే."

"రాజూ!" తీవ్రంగా అంది - "నేను పసిపిల్లను కాను."

"పెద్ద మనుష్యుల లక్షణాలు నాకేం కన్పించటం లేదు." కారాపి దిగి, గేటు తీసి లోపలికి తీసుకువెళ్లాడు.

"కారు చెడిపోయిందా? ఏమయిందో అని చాలా అదుర్దాపడ్డాను." జయమ్మ యెదురు వచ్చింది.

"చాలా రోజులకు కలిశామా? వాళ్ళెవరూ వదలలేదు పిన్నీ."

"గోపి భార్య, పిల్లవాడు బావున్నారా?"

"బావున్నారు."



కారు గరాజులో పెట్టి తాళం చెవులు తెచ్చి యిచ్చాడు.

"ఇక వెడతానండీ."

"మంచిది నాయనా, చాలా రాత్రయింది, జాగ్రత్తగా వెళ్ళు."

"గేటువేసి వస్తాను పిన్నీ."

"నేను బయటనుండి వేస్తాను" అన్నాడు. కొర కొర చూచింది శైలజ. "గేటువేసి వరండాలో లైటు తీసిరా" జయమ్మ వెళ్ళింది. గేటువరకు వెళ్ళింది.

"శైలా!"

నాగస్వరం విన్న నాగుపాములా నిల్చుండిపోయింది. ఎందరో పిల్చారు. కాని ఈనాటికి తన పేరుకు సార్థకత లభించింది అనిపించింది.

"ఏమిటి అలా అయ్యారు.....వు?" భుజాలపై చేతులు వేసి అడిగాడు.

"రాజూ!" కొంచెం ముందుకు జరిగి అతని హృదయంపై తల వాల్చింది."

"వెళ్ళు ఇంట్లోకి."

"రేపే వెళ్ళి రిజిస్టర్ మేరేజ్‌కు దరఖాస్తు పెట్టు."

"పిన్నితో చెప్పవద్దా?"

"తరువాత."

"సరే వెళ్ళు. నిశ్చింతగా నిదురపో" అతను ఆమెను మెట్లవరకు వచ్చి వదిలాడు. ఆమె లోపలికి వెళ్ళాక వరండాలోని లైటు తీసివేసి, గేటువేసి వెళ్ళిపోయాడు.

"ఈ రోజు యెంత పని జరిగింది పిన్నీ! నువ్వు కూడా చెప్పలేదు."

"ఏం జరిగిందే?"

"నేను ఉత్తచేతులతో వెళ్ళాను, రాజుండబట్టి సరిపోయింది" అతను ఇచ్చిన బహుమతి విషయం చెప్పింది.

"ఎలాగయినా రాజు తెలివయినవాడు" పిన్నికి చెబుదామా అనుకుంది. కాని తనను పెంచిన ఆ తల్లి కాదంటే తను మానవల్సిందే. తిట్లో, శాపనార్థాలో

వివాహం అయ్యాకే తింటే మంచిది. ఆలోచిస్తూ, ఆనందం పంచుకునే వారెవరు లేక నిదురబోయింది అటు, ఇటు దొర్లి.

## 17

"విన్నారా వెంకయ్యగారూ! మీ రాజు డాక్టరమ్మను పెళ్ళి చేసుకున్నాడు." ప్రక్క ఊరి సర్పంచ్ చెప్పాడు.

"ప్రొద్దున నా దగ్గరున్నాడు. పెళ్ళి యెప్పుడు జరిగింది?"

"పెళ్ళి కావటానికి రోజులు, నెలలు కావాలటండీ? విచ్చలవిడిగా తిరిగారు, కడుపు గిడుపు ఏం వచ్చిందో! గుట్టుచప్పుడు కాకుండా ఆ డాక్టరమ్మ ఇతన్ని కట్టుకుంది. ఇతను కోటలో పాగావేశాడు. కామధేనువు లాంటి భార్య అతనికి రాజుపైకక్ష. తన పనులు సాగనివ్వడని. తను యెన్నో విషయాలు రాత్రికి చెవులు కుడితే, తెల్లారేపాటికి వెంకయ్య వాటిని దులిపేస్తాడు. దానికి ముఖ్య కారణం రాజు అని అతని నమ్మకం.

"ఇంకా నా మాటమీద నమ్మకం లేదుకదూ, సత్యకాలపు మనుష్యులండీ బాబూ, పోనీ పెళ్ళి చేసుకోవటం తప్పని నేను అనను. మీరు అతనికి అన్నీ చెప్పి సలహా అడుగుతారు కదా? ఈ విషయం మీ చెవిని వెయ్యకూడదూ?"

"అవునయ్యా! వెయ్యాలి. కాని అతను వెయ్యలేదు. దానికి నేనేం చేయాలి? కన్నపిల్లలే మాటవినని రోజులివి" అతని మాట పూర్తికాక పూర్వమే శైలజా, రాజులు ఇంట్లోకి వచ్చారు. ఇద్దరూ వంగి అతని పాదాలు అంటారు.

"బాబుగారూ! మమ్మల్ని ఆశీర్వదించండి" రాజు అడిగాడు.

"నీకింత దొంగచాటుగా పెళ్ళి చేసుకోవాల్సిన పరిస్థితి ఏం వచ్చింది రాజూ! నా చెవిలో రెండు ముక్కలు వేస్తే, మీ పెళ్ళి జరిపించేవాడినిగా."

"నిజమే బాబుగారూ! మా ఇద్దరి జంటను యెవరూ హర్షించరని తెలుసు."



"నువ్వు మాటలు నేర్చావు ఏమేయ్" అతను చనువుగా శైలజ చేయిపట్టి ఇంట్లోకి తీసుకుపోయాడు. అతని భార్య ఆశ్చర్యపోయింది.

"ఇదేం విడ్డూరం! మా కాలంలో ఎరగం! అయినా ఇంత డాక్టరువి మొగుడే దొరకలేదా?" ఇలా ఎన్నో అంది. శైలజ చిరునవ్వుతో వింది. వాళ్ళు పెళ్ళి చేసుకుంటే నాకేం అనుకుందో ఏమో, రవికల గుడ్డ, పసుపు కుంకం ఇచ్చి పంపింది.

"చూస్తూ ఉండండి, ఓ రోజు మీ స్థానంలో కూర్చుంటాడు" సర్పంచ్ ఎగదోశాడు. కారు దగ్గరకు నడిచిన రాజు వెనక్కు తిరిగి వచ్చాడు.

"సర్పంచ్ గారూ! బాబుగారి స్థానం వారిచ్చినా తీసుకోను గాని, మీరు ఇట్లే ఇలాగే అన్యాయాలు చేస్తే వచ్చే ఎలక్షన్లలో మీ స్థాన భ్రంశము తప్పదు" అన్నాడు చిరునవ్వుతో.

"చూచారా వెంకయ్యగారూ!"

"చూడటం కాదు వింటున్నారా అని అడగండి బాబుగారూ! మీరు ఈ రోజు కొండపురంలో బడికి వస్తామన్నారు?"

"అదే మరిచిపోయాను. ఏదో కాగితం ఇస్తానన్నావ్."

"మీ బల్ల సొరుగులో ఉదయమే సర్దిపెట్టాను."

వెంకయ్య హడావిడిగా ఇంట్లోకి వెళ్ళాడు. అతని ఆశ్రితజనం రాజును కొరకొర చూశారు. రాజు నవ్వుతూ కారు దగ్గరకు వచ్చాడు.

"మీ బాబాయిల దగ్గరకు వెళ్ళాలా?"

"న్యాయంగా వెళ్ళాల్సిందే. వారికి మనిషి విలువా, మనసు విలువా తెలియదు. జగమే డబ్బుమయం వారి దృష్టికి. ఇంటికే వెడదాం, పిన్నికి కోపంగా ఉంది. రెండు నిమిషాలు వుందాం."

"శైలమ్మా నేను వెడుతున్నాను మా ఇంటికి." జయమ్మ బ్యాగు పట్టుకుని లేచింది. శైలజ వెళ్ళి, పిన్ని భుజం మీద తల వాల్చింది.

"కోపం వస్తే తిట్టుగాని వెడతానని అనకు పిన్నీ, నా కెవరున్నారు నువ్వు తప్ప."

"ఏం నంగనాచివే! నేను మూర్ఖురాలినా, నువ్వు ఏది అడిగితే కాదన్నాను.
నా ఇష్టం 'ఇది' అంటే కాదనేదాన్నా?"

"పొరపాటు జరిగింది పిన్నీ."

"ఇలా ఇవ్వండి బ్యాగు" రాజు బ్యాగు అందుకున్నాడు. "పదండి
ఇంట్లోకి. మీరుగాని మీ అమ్మాయి గాని ఈ వివాహం వల్ల విచారించే రోజు
రాదని హామీ యిస్తున్నాను."

"నువ్వు మాటలు నేర్చావు." కూతురి నడుము చుట్టూ చేయివేసి
ఇంట్లోకి తను వచ్చింది. అప్పటికే తెలగాలు, లంబాడీలు వాకిట్లోకి వచ్చారు.
దంపతులిద్దరూ బయటికి వచ్చి చిరునవ్వుతో అందరిని పలుకరించారు.

"రాజుబాబూ! పెళ్ళికూతురికి నగలు పెట్టలేదా?"

"ఛ, డాక్టరమ్మ నగలు పెట్టుకుంటుందా?" మరొకరు. అరగంట
విసిగించి వెళ్ళిపోయారు.

"కంగ్రాచ్యులేషన్స్ డాక్టర్" నర్స్ వచ్చి చిరునవ్వుతో అభినందించింది.

"థ్యాంక్స్! ఈ పూట అందరికి మందులు ఇచ్చేయి. అర్జంటు అనుకుంటే
పిలువు."

"అలాగే" ఆమె వెళ్ళిపోయింది, కాంపౌండరు తటపటాయిస్తూ
నిలబడ్డాడు.

"రా కాంపౌండర్". స్నేహం ఉట్టిపడే స్వరంతో పిలిచింది.

"డాక్టర్! మీరు దేవతలు" అతని కళ్ళు నీటితో నిండాయి. "మీ స్థానంలో
ఇంకెవరున్నా నేను జైలులో ఉండేవాడిని."

"నీలో ఉన్న మంచితనం నీతో అలా మాట్లాడిస్తుంది. తన తప్పు
తెలుసుకుంటే చాలు. వెళ్ళు నర్సుకు సాయంగా ఉండు."

"అలాగే డాక్టర్. వెళ్ళొస్తాను రాజుబాబు" నమస్కరించి వెళ్ళిపోయాడు.
ఇద్దరు లోపలికి వెళ్ళారు.

"ఊర్లో నలుగురికి భోజనం పెట్టాలి. అది కూడా మీకు ఇష్టంలేదా?"

"అంత నిష్టూరం దేనికి పిన్నీ! నీ ఇష్ట ప్రకారమే పెట్టు."



"నిన్ను పెళ్ళి కూతుర్ని చేసి చూడాలని యెంతగా ఉండేది?"

"పిన్నీ! ఏ వయస్సుకా ముచ్చట. పదహారేళ్ళ కన్యకు అలంకారం
అందాన్ని యిస్తుంది."

"నువ్వు ముసలిదానివి అయ్యావా?"

"కాదు ఆ వయసు దాటిపోయింది."

"నిన్నని ఏం లాభం? నీకు అలుసు యిచ్చిన నాది తప్పు. రాజూ!
పట్నంపోయి పెళ్ళిచేసుకోవటం తెలుసుగాని గుడికి వెళ్ళాలని తెలియదా?
వెళ్ళిరండి." స్నానాదికాలు పూర్తిచేసి నవదంపతులు గుడికి వెళ్ళారు. శనివారం
అయితే పూజారి యెప్పుడూ ఉండడు. ఆ రోజు వెంకయ్య వస్తాడని తెలుసు.
బయటనుండే నమస్కరించారు. గడపమీద మాణిక్యం పెట్టి దీపం వెలిగించింది.

"శైలూ! ఇటు తిరుగు..."

"ఏమిటి" తిరిగింది. బంగారు గొలుసు, దానిలో సూత్రాలు
వేళ్ళాడుతున్నాయి.

"వివాహం తంతు పూర్తి కావద్దూ!" అతను ఆ గొలుసు ఆమె మెడలో
వేశాడు. బాజాలూ మోగినట్లు, తలంబ్రాలు చల్లినట్లు, తన తల్లి, తండ్రి కోటి
దేవతలతో ఆశీర్వదించినట్లు ఫీలయింది.

"పద" అతని చేయి పట్టుకుని కారువరకు వచ్చింది. చుట్టుపట్ల జనం
వింతగా చూచారు.

ఇల్లుచేరి మరోసారి జయమ్మకు నమస్కరించారు. నవదంపతులకు
విందు భోజనం పెట్టింది. గదిలో ఇద్దరి సామాన్లు చక్కగా అమర్చింది.

"నా వస్తువులు యిక్కడికెవరు తెచ్చారు?" ఆశ్చర్యంగా చూచాడు రాజు.

"నేనే తెప్పించాను" అందులో తను గీసిన శైలజ చిత్రం కూడా ఉంది.
అది చూచి జయమ్మ ఏమనుకుందో అని రాజు ముఖం తప్పించాడు. అరవిచ్చిన
పువ్వును శైలజ తలలో తురిమింది.

"శైలూ! నువ్విష్టపడి వివాహం చేసుకున్నావు. అదే ఇష్టంతో అతనిలోని బలహీనతలు క్షమించటం నేర్చుకో. స్త్రీ స్వాతంత్ర్యం, సంపాదనవల్ల గొప్ప అనుకుంటే ఆ జీవితం నరకమే అవుతుంది. మన్నించి పిలవటం నేర్చుకో." కన్నీటితో శైలజను హృదయానికి హత్తుకుంది.

"అలాగే పిన్నీ!"

"వెళ్ళు.... ఈ పాలు అతనికి ఇవ్వు" శైలజ పాలగ్లాసుతో గదిలోకి వెళ్ళి తలుపులు వేసింది. మంచం దగ్గరగా వున్న బల్లపై, తను గీసిన చిత్రం అమరుస్తున్నాడు రాజు.

"అసలు బొమ్మ స్వంతమయినా, ఆ చిత్రంపై మోజు తీరలేదా?" అతని భుజంమీద గడ్డం ఆన్చింది.

"యెన్నో రాత్రులు నాకు జంటగా వుండి ఉపశమనము కల్గించిన ఆ బొమ్మను దూరం చేసుకోగలనా?" ఇటు తిరిగాడు. తెల్లకలువలా వున్న ఆమెను రెప్పవేయక చూడసాగాడు.

"ఏమిటిలా కొత్తగా చూస్తున్నారు?"

"తమరేమిటి! అలా కొత్తగా పిలుస్తున్నారు?"

"భర్తను మన్నించాలి కదూ?"

"పిన్నిగారు చెప్పారా?"

"నాకు తెలియదా?"

"ఉహు....." ఆమె నడుముచుట్టూ చెయ్యివేసి దగ్గరకు తీసుకున్నాడు.

"నాకు నువ్వు రాజూ అంటూ పిలవటమే ఇష్టం."

"నా కిష్టం లేదు."

"వివాహం అయ్యాక, భర్త ఇష్టానుసారమే నడువాలని పిన్ని చెప్పలేదా?" కలవరపాటుతో తలెత్తి చూచింది. తను ప్రతిరోజు చూచే రాజు... ఆమె కళ్ళముందు యెన్నో కథలు తిరిగాయి. మొదట వివాహం చేసుకుని తరువాత భార్య అధిక్యాన్ని అంగీకరించలేక అనుక్షణం జీవితం నరకం చేసుకుని



ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధపడి, భార్యలు ఆత్మహత్యలు చేసుకునేటట్టు చేస్తారు. తన జీవితం అలా కాదు కదా.... "లే" అతను నవ్వేశాడు. అమాంతంగా రెండు చేతులతో లేపి మంచంపై కూర్చోపెట్టాడు.

"అప్పుడే అంత కలవరపాటా ! నేను డాక్టరుగారూ అంటాను. నీ కిష్టమేనా?" రెండు భుజాలు గుచ్చిపట్టి అడిగాడు.

"ఇంత ఉపోద్ఘాతం దేనికో... అలాగే పిలుస్తాను."

"అలా, ఉండాలి" ప్రక్కనే కూర్చుని, ఆమె చేతివ్రేళ్ళు మృదుత్వాన్ని పరీక్షించసాగేడు.

"రాజూ!"

"ఊఁ...."

"రేపే స్నేహితులందరికి ఉత్తరం రాస్తాను. ఆదివారం పార్టీకి రమ్మని."

"మీ గోపీకి చాలా కోపం వస్తుంది."

"అతనికి నచ్చచెప్పుకునే భారం నీది" అన్నది అతని వడిలోకి ఒరిగిపోతూ.

"నీ సమస్యలు నాకు వదిలేసి, ఈ క్షణం నుండి నిశ్చింతగా రోగులను మాత్రం చూచుకో." ఆమె ముంగురులు సవరిస్తూ, అతన్ని చూచి నా స్నేహితులు క్షమించలేరు అనుకుంది. నెమ్మదిగా అతని చేతులు ఆమె చుట్టూ బిగుసుకున్నాయి.

# 18

"రాజూ!"

"చెప్పు శైలా?"

"చిన్న రిక్వెస్టు!"

"ఉహు! ఆర్డర్ అను."

"కాదు. ఆర్డర్ యిచ్చేది తమరు." అతని షర్టు గుండీలు సరిచేసింది.

"చెప్పు మరి, అవతల బోలెడు పని."

"గోపీగాని, నా స్నేహబృందం కాని ఏదయినా అనుచితమైన మాటంటే నా కోసం వారిని క్షమిస్తావ్ కదూ?" ఆమె కళ్ళలోని అభ్యర్థన, దీనత్వం చూస్తే అతనికీ జాలి వేసింది.

"వాళ్ళల్లో ఇంకా పరిణితి రాలేదు రాజూ! డబ్బు, వేషం చూచి గౌరవవిస్తారు."

శైలా! నీకంటే నాకీ ప్రపంచం బాగా తెలుసు. ఆ విషయంలో నువ్వు నిశ్చింతగా వుండు."

"ఇదిగో ఈ పాలు."

'ఇప్పుడెందుకు?"

"ఇందాకా పనివారు కేకవెయ్యటంతో నువ్వు వెళ్ళిపోయావు, అన్నం దగ్గర నుండి."

"నేను లేవగానే నువ్వూ లేచావు. అందుకని చెరిసగం" అతను సగం త్రాగి యిచ్చాడు.

"అవతల గంగాళం నిండుగా వున్నాయి పాలు. నేను త్రాగుతాను."

"అవి అతిధులకు ఉంచు, ఇవి త్రాగెయ్యి."

"మొండి మనిషి..."

"ఏది పిన్నీ శైలమ్మ తల్లీ? వరుడెవరయినా నాకు చెబుతానంది" గోపి గొంతు విని గబగబా బయటికి వచ్చింది. వంగి అతనికి నమస్కరించింది.

"నీలాంటి మాట తప్పినదాన్ని ఏమని ఆశీర్వదించాలి? ఏటా కవల బిడ్డలు కలుగుననా?" అన్నాడు.

"నమస్కారం!" రాజు నవ్వుతూ చేతులు జోడించాడు.

"నమస్తే! శైలజను లేవనెత్తి అతనితో కరచాలనం చేశాడు గోపి. బిల బిల మంటూ మిత్రబృందం వచ్చి శైలజను చుట్టారు.

ఎంతటి దానివే! మొన్న కలిసినప్పుడు కూడా ఒక్క మాట అనలేదు.

"అది ఈ ఊరొచ్చి చాలా గుట్టు మనిషి అయింది."



"నీ రాజు ఏం మంత్రం వేశాడే?"

"ఏమిటర్రా మీ ప్రశ్నలు? ప్రక్కకు జరగండి. నూతన దంపతులను ఫొటో తీయాలి" జగన్ అరిచాడు. ఫొటోలు, టీలు గోలగా ముగిశాయి. రాజు ఏర్పాట్లు చూడటానికి వెళ్ళిపోయాడు.

"నాకేదో అసంతృప్తిగా ఉంది శైలూ?" గోపి పెదవి విరిచాడు.

"అందం, ఆకర్షణ ఒక్కటే కాదు."

"నాపై నీకున్న అభిమానంతో అలా అంటున్నావ్. మా ఇద్దరి మధ్య ఏలాంటి సమస్య రాదని నీకు మాటిస్తున్నాను, చాలా?"

"నీవైపు మాట, అతనివైపు మాట నువ్వేలా ఇవ్వగలవు. తను బి.ఏ, బి.వి, భార్యను ఎం.ఏ. చదివినదయితే పట్టుకు సాధించిన కుటుంబాలున్నాయి."

"నిజమే...గోపీ! నన్ను భయపెట్టకు. యెలాంటి పరిస్థితి అయినాసరే, ధైర్యంగా యెదుర్కొనేటట్టు ఆశీర్వదించు" అన్నది భయంగా.

అతనో నిట్టూర్పు వదిలి మౌనంగా శైలజ తలపై చేయి వుంచాడు. అంతమందిలో ఉన్నా ప్రత్యేకంగా కన్పించే అందం ఆమెది. రాజు కోర్కెతో కొన్న కనకాంబరం రంగు సిల్కు చీరలో మరింత మెరిసిపోతోంది. స్నేహితులంతా బహుమతి ప్రదానం చేశారు. అందరూ భోజనాలకు కూర్చున్నారు. శైలజ భవిష్యత్తును ఊహిస్తూ నిలబడి పోయింది. ఎందుకో చిరు చెమట పట్టింది. అందరూ అన్నమాటలు చెవిలో గింగురు మంటున్నాయి. భుజంపై వెచ్చగా తాకేసరికి ఉలిక్కిపడి చూచింది.

"అందరు నీకోసం చూస్తున్నారక్కడ" వేలుబెట్టి వాకిట్లోకి చూపాడు రాజు. వారి చూపులన్నీ తనవైపు వున్నట్లు గ్రహించింది. రాజుచర్య వాళ్ళు చూస్తే గబగబా వాకిట్లోకి వచ్చింది. కొందరు ఇంగ్లీషులో బాహాటంగా సలహాలు ఇస్తున్నారు. రాజుకు పాండిత్య ప్రావీణ్యత లేకపోయినా ఇంగ్లీషు అర్థం అవుతుంది. రాజు పని ఇరకాటంలో పడింది.

"నోరు మూసుకొని తినండి అంది."

"ఏమ్మో! నోరు మూసుకుంటే తినేది యెలా? జగన్ తమాషాగా చేతులు తిప్పాడు.

"ఏమయ్యోయ్ రాజూ! మీ ఆవిడకు నోరు మూసుకొని తినడం నేర్పిస్తున్నావేమిటి?" రమణ జోకేశాడు.

"మీకు తెలియదు. శైలజే అతనికి నేర్పుతుంది" శ్రీకళ అందుకుంది.

"శైలజ అన్నదని కాదుగాని ఆహారం చల్లబడితే రుచిగా ఉండదు. మాటలు తరువాత, భోజనం ముందు. ఏమంటారు గోపీగారూ!" రాజు అడిగాడు.

"అనడాని కేముందయ్యా మహానుభావా? మా అందరినీ శాసించే మహాతల్లి కొంగు పట్టుకుని ఏమయినా అంటావు నువ్వన్నది మేం అంగీకరించాలి" అందరూ భోజనాల కెగబడ్డారు.

"మీ ఆయనను చూస్తుంటే జలసీగా ఉందే" శ్రీకళ అంది.

"యెందుకో?"

"మూర్తీభవించిన పురుషుడిలా ఉన్నాడే! నీ సెలెక్షన్‌కు వంక పెట్టడం కూడానా?"

"థ్యాంక్స్, నువ్వు ఒక్కదానివయినా అభినందించావ్" "ఇదిగో, ఆడవారి బంతిలో గుసగుసలు విన్పిస్తున్నాయి" జగన్ అరిచాడు. అందరూ నవ్వారు. రమణకు పొలమారి ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. రాజులేచి అతనిచేత మంచినీళ్ళు త్రాగించాడు. అప్పటికే చాలా రాత్రి అవటంతో భోజనం కాగానే అందరు వెళ్ళిపోయారు. హాల్లోని వస్తువులు సర్దబోయింది.

"ఇంకిప్పుడేం ముట్టుకోవద్దు. వెళ్ళి పడుకో."

"నీకులేని అలసట నాకేనా?"

"చెబితే వినాలి" రెండు చేతులతో యెత్తి మంచంలో పడేశాడు. దుప్పటి మెడవరకు లాగి లైటుతీసి బెడ్ లైట్ వేశాడు.

"బంగారంలాంటి చీర పాడవుతుంది. బట్టలు మార్చుకోని."

"బట్టలు మార్చుకుని బుద్ధిగా పడుకో." అతను తలుపులు చేరవేసి

... బట్టలు మార్చి, ముఖం కడిగి ముడి విప్పేసింది. స్నేహితురాండ్రు



చ్చిన బహుమతులు తీసింది. అందులోంచి పుస్తకం జారిపడింది, తీసింది. రిన కాలం - మారని మనుష్యులు" అది ఇదివరకే తను చదివింది. అదే త్యేకంగా వెండిగిన్నెతో పాటు ఇవ్వడంలో వనజ ఉద్దేశం ఏమయి వుంటుంది. మయి ఉంటుంది? రాజును భాస్కర్‌తో పోల్చిందా? అలాగే నిల్చుండి పోయింది. యట అడుగుల చప్పుడు వినపడగానే, పుస్తకం మంచం క్రిందికి తోసి ంచంలో వాలి కళ్ళు మూసుకుంది. అతను బట్టలు మార్చుకుని, తలుపులు చ్చాడు.

"శైలూ!"

"......"

"అసలు నిదురపోయేవారిని లేపొచ్చు, ఈ దొంగ నిద్దర చాల్లే." ను ప్రక్కగా చోటు చేసుకుని వాలిపోయాడు. అతని మెడచుట్టూ చేయి ంది.

"నీ పని తొందరగా తెమిలిందే."

"నిన్ను నేను తరిమితే, నన్ను పిన్నిగారు తరిమారు."

"అలాగే కావాలి. రాజూ! నేనోమాట చెబుతాను వింటావా?"

"మరింకెవరి మాట వింటాను?"

"నీ కిష్టం లేకపోతే నన్ను అపార్థం చేసుకోవద్దు."

తన మెడచుట్టూ పడిన చేతిని మృదువుగా నొక్కుతూ నవ్వాడు.

"నువ్వు అడిగేమాట నాకు తెలుసు. వెంకయ్యగారి దగ్గర పని నమనే కదూ?"

ఆశ్చర్యంగా చూచింది. అవునన్నట్టు తలాడించింది.

ఆమె తల తన హృదయానికి ఆన్చుకున్నాడు.

"పిచ్చి శైలా! అతని దగ్గర డబ్బుకోసం కాదు నేను పనిచేసేది. నేను లియకపోయినా నమ్మి ఉద్యోగం యిచ్చాడన్న అభిమానం చేత రెండోది ధికారంలో నల్గురి బీదవారికి సహాయం చెయ్యాలని. నీకిష్టంలేని పని భ్యంతరంగా నాతో చెప్పొచ్చు. సందేహించాల్సిన పనేం లేదు."

"ఊరికే అన్నాను రాజూ! వద్దు, పని మానవద్దు" అన్నది.

"ఇంత సున్నిత హృదయురాలివి ఈ ప్రపంచంలో యెలా నెట్టుకు వస్తావ్?"

"నీ సహాయంతో" అన్నది అతన్ని పెనవేసుకుపోతూ.

"నీ లాగే నీ మిత్రులంతా సహృదయులే శైలా! అనవసరంగా నువ్వు హడలిపోయి నన్ను హడలగొట్టావ్?" ఆమె ఏం మాట్లాడలేదు. తన్మయత్వంతో కళ్ళు మూసుకుంది. అతని అండతో తన ఆశయాలు నెరవేర్చుకుంటుంది. ఆ అండ అలాగే ఉంటే తనింకేమీ కోరదు.

## 19

"ఆయన వెళ్ళిపోయారా పిన్నీ?"

"వెళ్ళక, శ్రీమతితో కలసి కాఫీ తీసుకుంటానని కూర్చుంటే పనులు అవుతాయే పిచ్చిదానా?" పిన్ని యిచ్చిన ఫలహారంచేసి ఆస్పత్రికి బయలుదేరింది. తన చేత్తో అతనికి కాఫీ ఇవ్వాలని వారం రోజులుగా ప్రయత్నము. మెలకువ రావటము లేదు."

"పిన్నీ! నన్ను ఆయన లేవకముందే లేపు."

"నాకేం అభ్యంతరం లేదమ్మా. మీ ఆయనకు అపురూపము" నవ్వుతుంది జయమ్మ. ఆస్పత్రిచేరి పనులు పూర్తిచేసి రోగులను చూసి కొత్తగా కడుతున్న మెటర్నిటీ వార్డు పర్యవేక్షించేసరికి పన్నెండు దాటుతుంది. కొ యిళ్ళకు వెళ్ళవలసి ఉంటుంది. పని పూర్తిచేసి వచ్చేసరికి అతను యెదురుచూస్తూ ఉంటాడు. కబుర్లతో భోజనం చేస్తారు. కాసేపు విశ్రమించి అతను వెళ్ళిపో మళ్ళీ రాత్రికే తిరిగి మాట్లాడుకునేది. శైలజ పొలంలో రెండెకరాలు ద్రాక్ష వేయటానికి పని ప్రారంభించాడు. గోపి పొలం పనులు పర్యవేక్షణ ఒక మొదట వెంకయ్యగారి పనులకే సమయం వినియోగిస్తాడు. కంట్రాక్టర్లతో ...తూ చేరాడు.



"ఉన్న పనులు చాలవా రాజూ!" వెంకయ్య మందలించాడు.

"లాభాలకోసం కాదండి. రోడ్డు నాల్గు కాలాలపాటు ఉండటానికి ...రితో చేరాను."

"దేవాంతకుడివోయ్!" ఆయన నవ్వేశాడు. వెంకయ్యగారి కాతాలు ... ఇల్లు చేరేసరికి తొమ్మిది అయింది. శైలజ ఎదురు చూస్తూంది.

"పద, ఆలస్యం అయిపోయింది."

"రాజూ! ఈ లెక్కన పనిచేస్తే ఆరోగ్యం పాడవదూ?"

"పనిచేయడం ఆరోగ్యానికి మంచిదని డాక్టరుగార్కి మనవి చేయనక్కర ...సుకుంటాను" నవ్వుతూ అడిగాడు.

"నాకు మాత్రం ఆంక్షలు విధిస్తావు."

"నువ్వు సుకుమారివి" చేయిపట్టి లేవదీశాడు. ఇద్దరూ అలసి పోవటం ...అన నిదుర పోయారు. ఒక రోజు ఉక్కగా అన్పించి లేచింది శైలజ. గదిలో ... లేదు. హాల్లో దీపం కనిపిస్తే, లేచి ఆవులిస్తూ వెళ్ళింది. అతను సోఫాలో ...పోతున్నాడు. పుస్తకంతో పాటు రెండు చేతులు హృదయంపై నున్నాయి. ...పేరు చూచి ఉలిక్కిపడింది. థామస్ హార్డీ నవల. ఇతనికింత ఇంగ్లీషు ...నం ఉందా? ఈ మనిషి అర్థం కాదేమిటి?

"రాజూ?"

"ఓ నువ్వా శైలా!" లేచాడు. "ఏదయినా చదవాలనిపించింది. లైటు ...వ్వు లేస్తావని వేయలేదు. ఇక్కడ చదువుతున్నాను" అన్నాడు.

"చాలా మంచి నవల."

అతను కలవరపడ్డాడు. వెంటనే తేరుకుని నవ్వాడు. ఆమె చుట్టూ ... "నాకు కథ చెప్పవూ? నేను ఊర్కె చూశాను."

ఎంత గుట్టుమనిషి, అతని జీవిత రహస్యము అతని ద్వారా చెప్పించాలి. ... తేలిక పడకూడదు.

"అలాగే పద" ఇద్దరూ పడక చేరారు. అతను నిదురపోయాడు. ఆమె ...రమై ఆలోచించసాగింది. మర్నాడు మరింత ఆలస్యంగా లేచింది.

"ఈ విషయం విన్నావుటే శైలూ?" కాఫీ అందిస్తూ అడిగింది జయమ్మ.

"ఏమిటి పిన్నీ?"

"శంకరం భార్య పోయిందిట."

"ఆఁ.." చేయి వణికింది. కప్పులో కాఫీ ఒలికింది.

"నిన్న అతని ప్రక్కనుండేవారు మన మంచం తెచ్చి యిచ్చారు. ఆస్పత్రుల చుట్టూ బోలెడు డబ్బు పొయ్యాలి. రూపాయి యిస్తే యెప్పటికి పిల్లలు కాకుండా మందు పోస్తానందిట యెవత్తో. శంకరం ఊరెళ్ళగానే తాగిందట. పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్ళి అక్కడే మరణించిందట."

"ఈ మనుష్యుల కెలా అర్థం అవుతుంది పిన్నీ? చిలక్కి చెప్పినట్టు చెప్పాను. ఈసారి ఆపరేషన్ చేయించుకుందువని." తలపట్టుకొని కూర్చుంది. "భగవాన్, తీరనికోరిక లెన్నో! తీర్చుకున్న కోరికల ఫలితం అనుభవించే హక్కు లేని దురదృష్టవంతులు" బట్టలు మార్చుకుని ఆస్పత్రికి వెళ్ళింది. యాంత్రికంగా రోగులను చూస్తోంది.

"ఒంట్లో బావుండలేదా డాక్టర్?" నర్స్ అడిగింది.

"ఒంట్లో కాదు నర్స్. మనసే బావుండలేదు. మనము అంత కష్టపడ్డామే శంకరం భార్యతో. మరోసారి మందు మింగి పోయిందట నర్స్" అన్నది బాధగా.

"బీదవారిళ్ళల్లో అవి మామూలే డాక్టర్ ! టేకిట్ ఈజీ" వారిమాట పూర్తి కాకముందే ఆయాస పడుతున్న పన్నెండేళ్ళ పిల్లవాడిని తీసుకువచ్చారు. అతనికి నిమోనియా వచ్చింది రాజు కోర్కెపై వడ్డెర గూడెంవెళ్ళి మందులిస్తోంది. అతన్ని పరీక్ష చేసింది.

"తినడానికి ఏమయినా పెట్టారా?"

"కొత్తగా ఏం పెట్టలేదు తల్లీ. అయిస్ ఫ్రూట్ అమ్మొస్తే కొనిచ్చాను."

"మీ ప్రేమ తగలడ్డట్టే వుంది. రోగిష్టి పిల్లవాడికి ఏం పెట్టాలో, ఏ వద్దో తెలియదా?"



"యెంతో పెట్టలేదు."

"పైగా సమర్థింపు. నర్స్, ఇక్కడే చేర్పించు. అబ్బాయికి నయం య్యేవరకు యెవరిని రానివ్వకు."

"ఇదేం మాట తల్లీ?"

"పిల్లవాడు బ్రతకాలంటే అదొక్కటే మార్గం, మరేం మాటాడక" పనులు సుకుంటున్నా, శంకరం అతని పిల్లలు, భార్య కళ్ళముందు తిరుగసాగేరు. హ్నాం భోజనం కూడా సరిగ్గా చేయలేకపోయింది.

"అలా ఉన్నావేం శైలా?"

"బాగానే వున్నానే" అని శంకరం విషయం చెప్పింది.

"శైలా ! నీ ప్రయత్న లోపం వల్ల మరణిస్తే బాధపడాలి, ంకృతాపరాధం. నువ్వేం చేస్తావు? పద, ప్రేమగా భుజాలు తట్టాడు రాజు. లేదని అయిదింటికే ఇంటికి వచ్చేసరికి రాజు కారు తుడుస్తున్నాడు.

"ఎక్కడో గాలివాన వస్తుంది."

"ఎందుకో?"

"తమరు రవికంటే ముందు ఇల్లు చేరారు."

"అదా!" నవ్వేశాడు. "త్వరగా తయారవు. సినిమాకి వెడదాం." దారి నా నవ్విస్తూ, కబుర్లు చెబుతూ తీసుకుపోయాడు. ఒక నిముషం కూడా ంచనీయలేదు. మర్నాడు జీతం అందింది. ఎలా వాడాలి? భర్తకీయాలా? ముందో పెద్ద సమస్యలా తయారయింది. వివాహం కాగానే వచ్చిన జయమ్మ చేతికిచ్చింది. ఇప్పుడెలా? ఇస్తే ఒకరకంగా అనుకుంటాడేమో, పోతే! ఈ సమస్యతో తలనొప్పి వచ్చేలా వుంది. ఆస్పత్రికి పోదాం అని వుతోంది.

"శైలా !" హడావుడిగా వచ్చాడు రాజు. "ఇదిగో నీ మామిడితోట . వెంకయ్యగారి తోటలోని పళ్లు జాగ్రత్తచేసి అమ్మించినందుకు ఒక గం తాలూకు డబ్బు ఏడువందలు వచ్చాయి. నీ జీతం డబ్బు కూడా అప్పు తీరుతుంది."

అబ్బ! అరనిమిషంలో సమస్య పరిష్కారం అయింది! అనుకుని డబ్బంతా తెచ్చి అతని చేతిలోకి పెట్టేసింది.

"యెప్పుడూ యాభై నీ దగ్గరుంచాలి. ఇంద" వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు.

"యెంతయినా రాజు రాజేనే తల్లీ! జయమ్మ మురిపెంగా చూచింది.

ఓ రోజు చాకలికి బట్టలు వేస్తోంది.

"అమ్మా! అయ్యగారి లాల్చీ జేబులో కాగితం" చాకలి ఇచ్చింది. కాగితం కాదు. ఇన్‌లాండ్ లెటర్. కేరాఫ్ వెంకయ్య అడ్రసుకు వచ్చింది. చదవాలా? వద్దా ? కుతూహలమే జయించింది. చక్కని ఇంగ్లీష్‌లో ఉంది. సారాంశం ఇది. 'రాజూ! నీ జీవిత భాగస్వామిని గూర్చి యెంత రాసినా తరగదన్నావ్... సంతోషం. మీ మధ్య అనురాగం అలాగే నిల్చుండాలి. నీ నిర్ణయం మరొక్కసారి పునర్విమర్శ చేయి. వ్యాసమూర్తిగారు నానాటికి దిగులుతో నీరసించిపోతున్నారు. చెల్లాయికి నా శుభాశీస్సులు అని చెప్పు' యెవరీ వ్యాసమూర్తి! ఒకసారి గోపీనోట విన్న పేరు. తను ఈ ఉత్తరం చూచినట్టు ఆయనకు తెలిస్తే? వద్దు. యెలాంటి విషయమైనా తమిద్దరి మధ్య అడ్డుగోడలా నిలువరాదు. తనకు కావల్సిన అనురాగం పుష్కలంగా లభిస్తున్నప్పుడు ఆయన జీవితంలోని లోతులు తరిచి చూడటం అవివేకమే.

"పిన్నీ! ఈ ఉత్తరం ఆయన కివ్వు. నేను చూచినట్టు మాత్రం ఆయనకు తెలియనీయకు."

"అదేమిటి?" ఆదుర్దాగా అడిగింది.

"అవసరం అయితే నేను చెబుతాను. శైలజ ఆస్పత్రికి వెళ్ళిపోయింది.

అరగంటకు రాజు ఆదుర్దాగా వచ్చి తన లాల్చీ కోసం వెతకసాగేడు.

"ఉత్తరం కోసమేనా? ఇదిగో."

"మీరే తీశారా?"

"ఆc ఇందాక చాకలి వస్తే" ఆమె మాట పూర్తి అవకుండా వెళ్ళిపోయాడు.



# 20

అనుకున్నదంతా సాధించకపోయినా కొంత సాధించారు రాజు ...తులు. హైస్కూల్ భవనం కట్టారు. కంట్రాక్టులో రాజుకు భాగం ఉందని ...క్కువ ఆటలు సాగలేదు. మెటర్నిటివార్డు కట్టారు. రోడ్లు, చేదబావుల ...గోడలు కట్టారు. చిన్న ఊరయినా ముచ్చటగా తయారయింది. మూడు ...త్సరాల క్రితం ఆ ఊరు చూచిన వారెవరూ అంత మార్పు వచ్చిందంటె ...ర్యంగా చూస్తారు. తనకా వూర్లో బంధువులున్నారన్న సంగతే మర్చిపోయింది ... మనిషిగా బ్రతికే ప్రతివాడు బంధువే. ఒకటే ఇక చేయవల్సిన పని. ... - భారీ యెత్తున కొత్త పద్ధతులలో వ్యవసాయం చేయించాలి. మొదట ...పొలంలోనే ప్రారంభించాడు రాజు. యెన్ని పనులున్నా, యెంత తీరికలేక ...నా శైలజ విషయంలో అశ్రద్ధ చేయడు. వెంకయ్య దగ్గర తనకు ...కమయిన వైశ్యుల కుర్రాడిని పనికి కుదిర్చి తను పర్యవేక్షిస్తున్నాడు.

"రాజూ! ఈ మధ్య నువ్వు తిండి కూడా సరిగ్గా తినటంలేదు. ముఖం ...నల్లబడిందో చూడు."

"డాక్టరు కళ్ళకు అందరూ రోగుల్లా కనిపిస్తారు, ఖర్మ." అన్నాడు

"నేను ఏ మాటన్నా నవ్వులాటగా ఉంది."

"కాదు, యెంత శ్రమ అయినా నీ సమక్షంలో మరిచిపోతాను."

"మాటలకేం. ఇకనుండి అయిదుదాటి ఇంటికి వస్తే ఊర్కోను."

"మరో నెలకో పాపాయివస్తే అసలు నేను గుర్తుంటానా? ...న్నాను."

"ఆ ప్రశ్నకు నీకే బాగా జవాబు తెలుసు."

"ఇదిగో శైలా! నాకు మాత్రం కూతురు కావాలి."

"కొడుకయితే పారవేస్తావా?" అతను కొద్దిసేపు ఆలోచించాడు.

"మీ పిన్ని కిచ్చేద్దాం."

"పోనీ, నీకు కూతుర్ని యిస్తే నాకేం ఇస్తావ్?"

"అడుగు, కొండమీది కోతి కావాలా?"

"అవును నీకు జత కావద్దూ – నేను ఆస్పత్రికి వెడితే."

"నాకేం! నీకే పాపం వస్తుంది. భర్తను కోతి గీతి అంటే."

ఇద్దరూ ఫక్కున నవ్వేశారు. జయమ్మ పూర్తిగా నిశ్చింతురాలయింది. శైలజ అర్థంలేని ఆవేశాలకుపోదు. అతను సంకుచితంగా ప్రవర్తించడు. నువ్వు డాక్టరువని తెలుసులే. నీకు చదువుకున్నావన్న గర్వం ఇలాంటి పదాలు అతను వాడడు. గోపి కూడా అదే అభిప్రాయం వెల్లడించాడు.

ఏనాడు లేనిది రాజు నాల్గు గంటలప్పుడు ఇంటికి వచ్చాడు. అతని ముఖం చాలా వివర్ణమయి వుంది.

"ఏమిటి రాజూ! జ్వరంగా వుందా?" ఆదుర్దాగా నుదురు తాకింది.

"తలనొప్పి" అన్నాడు. అతని ముఖం గంభీరంగా వుంది.

"తలకు మించిన పనులు" విసుక్కుంది. 'పడుకుందువుగాని పద' అతను పడుకోగానే అమృతాంజనం రాసి, మాత్ర, కాఫీ యిచ్చింది. దగ్గర కూర్చుని కణతలు నొక్కసాగింది.

"ఆస్పత్రికి వెళ్ళవూ?"

"నర్సుకు కబురు చేస్తాను. అర్జంటు కేసయితే పిలుస్తుంది." తన నుదుట వున్న ఆమె చేతిని పట్టుకుని, చుంబించాడు. "పురుషుడికోసం స్త్రీ సర్వం త్యాగం చేయటానికి సిద్ధంగా ఉంటుంది. అలాంటి త్యాగమయిని పుష్పాన్ని నలిపినట్టు నలిపి చేతులు దులుపుకుంటాడు పురుషుడు" భారంగా నిట్టూర్చాడు.

"ఏమిటి రాజూ? ఏం మాట్లాడుతున్నావ్?"

"ఏం లేదు శైలా! ఆస్పత్రికి వెళ్ళు. నా ఒక్కడి కోసం పదిమంది నిరాశ చెందటం నా కిష్టంలేదు."



"ఒక్కపూటకు ఏమయింది?"

"డ్యూటి ఈజ్ డివోషన్. మరిచావా?" అతని కంఠం కొంచెం తీవ్రంగా ఉంది. వెంటనే బట్టలు మార్చుకుని పోబోయింది.

"శైలా!"

"ఏమిటి?"

"కోపం వచ్చిందా?" చేయి ముందుకు చాచాడు. ఆమె అతని చేయి మృదువుగా నొక్కి వెళ్ళిపోయింది. అనుకోకుండా రెండు కాన్పులు చేయాల్సి వచ్చింది. 'రాజు మాట మన్నించడం మంచిదయింది' అనుకుంది. పదే, పదే కాంపౌండరు వచ్చి చెప్పాడు ఇంటిదగ్గర. రాత్రి తొమ్మిదిన్నకు ఇంటికి వచ్చింది. స్నానం చేసి గదిలోకి వెడితే అతను గాఢనిదురలో ఉన్నాడు.

"పిన్నీ అతను భోజనం చేశాడా?"

"లేదు. పాలు త్రాగి నిదురమాత్ర వేసుకున్నాడు." జయమ్మ జవాబు ఇచ్చింది. నిదురమాత్ర వేసుకోవల్సిన అవసరం ఏం వచ్చింది? ఏ మాత్రం ...క ఉన్నా తన కోసం వచ్చేవాడు.

"నువ్వు రావే అన్నానికి."

"నాకు ఆకలి లేదు పిన్నీ!"

"ఏమిటే పిచ్చి వేషాలు! మనిషికి తలనొప్పి రాదా? ఒట్టి మనిషివి ...కాదు." కసురుకునేసరికి వెళ్ళి భోజనం చేసింది. అతనిప్రక్కన చోటు ...సుకుని నడుము వాల్చింది. అతను బయటినుండి వచ్చి బట్టలు మార్చుకోలేదు. ...జేబులోంచి ఉత్తరం తొంగి చూచింది. నెమ్మదిగా లాగి చూచింది. ఆమె ...దయం వేగంగా కొట్టుకో సాగింది. అదే చేతివ్రాత. "వ్యాసమూర్తిని ...ంచటం కోసం నీ క్షేమవార్త తెలియజేయాల్సి వచ్చింది. మన్నించు. ...తానం వారధి అవుతుందనే నా ఆశ. చెల్లాయికి ఆశీస్సులు" తలా తోక ...లేదు. అర్థరాత్రి వరకు, అటు ఇటు దొర్లి తనూ నిద్రమాత్రను ...ంచింది.

"శైలూ... శైలూ!" తలుపు చప్పుడు విని బలవంతంగా కళ్ళు విప్పింది. గదిలో పట్టపగలుగా వుంది. గడియారం పావు తక్కువ తొమ్మిది చూపుతోంది. ఒళ్ళు విరుచుకుని లేచి తలుపు తీసింది.

"ఏమిటే మొద్దు నిద్రా? హడలి చచ్చాను."

"ఆలస్యంగా నిదురపోయాను" అన్నది నొచ్చుకుంటూ. త్వరగా కాలకృత్యాలు తీర్చుకుని వచ్చింది. రాజు కూడా లేచాడు.

"ఒక్కసారి అయినా నీకు కాఫీ యిచ్చే భాగ్యం కల్గింది" అన్నది చిరునవ్వుతో.

"తలభారం తగ్గిపోయింది" ఒళ్ళు విరుచుకున్నాడు. "ఈ రోజు రసాయనిక యెరువులు తెస్తానని పాలేళ్ళకు మాట యిచ్చాను."

"ఒక్క రోజులో కొంప మునిగిపోదులే."

వ్యవసాయం పనులంటే సిరంజ్‌లోకి మందు యెక్కించడం కాదు మేడమ్! సమయానికి పనులు జరిగిపోవాలి. నీ దగ్గర, పిన్ని దగ్గర ఉన్న డబ్బు పట్రా, వారం రోజులలో యిచ్చేస్తాను."

"వడ్డీ యెంతో..."

"ఇంత..." మూతి ముందుకు చాపాడు.

"ఛ... పిన్ని యిక్కడే వుంది" విసుక్కుంది. యిద్దరూ కాఫీ త్రాగారు.

"రాజూ!"

"ఎస్. మేడమ్!"

"నిద్ర మాత్ర యెందుకు వేసుకున్నావ్?"

"నిద్ర పట్టక."

"అంతటి వేధించే సమస్యలు ఏమిటో నాకు చెప్పకూడదా?" అతని ముఖంలో రంగులు మారిపోయాయి.

"వద్దులే నీకు ఉచితం అని తోచినప్పుడే చెప్పు. ఒకందుకు నాకు చాలా గర్వంగా ఉంది రాజూ!"



"యెందుకు?" తేరుకుని అడిగాడు.

"మన సంసారంలో ఇన్‌ఫీరియారిటీ, సుపీరియారిటీ కాంప్లెక్సుల్లాంటివి రాలేదు."

"ఇక ముందు కూడా రావు. కాలం మారుతుందిలా! యెవరెక్కువ సంపాదిస్తున్నారన్నది కాదు సమస్య. ఆ సంపాదన యెంతవరకు ఉపయోగపడుతుందని ఆలోచించాలి. ఆడదాని సంపాదన అంటూ నిరసించే పురుష పుంగవులే దాన్ని పదిలంగా జేబులో వేసుకుంటారు. సామరస్యంగా తీసుకుంటే ఇద్దరూ సుఖపడతారు. పురుషులకున్న ఆధిక్యత చాటుకోవాలిగా."

"రాజూ! నువ్వు బడి పంతులువయితే బాగా రాణిస్తావ్."

"వెంకయ్య గార్ని అడుగనేమిటి?"

"అదొక్కటే తక్కువయింది. రొట్టె ముక్కలు జేబులో వేసుకు తిరుగు. తిండికి సమయమెక్కడ?" వెక్కిరించి త్వరగా తెమిలి ఆస్పత్రికి బయలుదేరింది.

"కార్లో వదలనా?"

"నాకు నడవటమే సరదా." దారమ్మట పలుకరించే వారికి చిరునవ్వుతో జవాబు చెబుతూ వెళ్ళింది.

## 21

"వెంకయ్యగారితో పాటు రాజు తప్పనిసరిగా బెంగుళూరు వెళ్ళాల్సి వచ్చింది. నా భార్యను ఈ స్థితికి వదిలి రాలేనని చెబితే ఆయన సరాసరి శైలజ దగ్గరకే వచ్చాడు.

"మా వాడిని యింతలా కట్టిపడేశావ్! మూడు రోజులలో వస్తాం. అక్కడ ఏం తెలుస్తాయి చెప్పు."

"ఆయనను నేను వద్దనలేదు బాబాయ్!"

"పదవోయ్...."

"మీకు తెలియదు." రాజు ఏదో చెప్పబోయాడు.

"వెళ్ళిరా రాజూ! బాబాయ్ ఆశీస్సులు కావాలి. ఆయన దారి పొడవునా నన్ను తిడతారు."

"అబ్బే. నిన్నెలా తిడతానమ్మా, మా ఊళ్ళో లక్ష్మిలా అడుగు పెట్టావ్."

రాజు ప్రయాణం అయ్యాడు. అతని సూటుకేసు జీపులో పెట్టాడు డ్రయివరు.

"చూశావా, శంఖులో పోస్తేనేగాని తీర్థం కాదు. ఆవిడ చెబితేనే గాని కదలలేదు" ముసి ముసిగా నవ్వుతూ వెళ్ళాడు వెంకయ్య.

"జాగ్రత్త శైలూ!"

"నాకేం భయంలేదు. డాక్టరు ఉన్నాడు. అంత అవసరం అనుకుంటే హైద్రాబాద్ వెళ్ళిపోతాను." రాజు వెళ్ళిపోయాడు. నాల్గురోజుల నుండి ఇంటివద్దే ఉంటోంది. ఆమె స్థానే పని చేయటానికి టెంపరరీగా డాక్టరు వచ్చాడు. అతని పేరు కర్కరే. మహారాష్ట్రీయుడు. అతనికి తమింట్లోనే భోజనం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం డాక్టరు కోసం కేటాయించిన ఇంట్లో బస ఏర్పరిచారు.

ఆ రోజు తోచక పుస్తకం తిరగేస్తూ కూర్చుంది. వాకిట్లో 'మర్సిడీస్' కారు ఆగటం చూచి ఆశ్చర్యపోయింది. తన స్నేహితులకు యెవరికి బెంజ్ కారు లేదు. యెవరయి ఉంటారు? పుస్తకం టేబిల్‌పై పెట్టి లేచింది. అరవై ఏళ్ళు పైబడ్డ వ్యక్తి, అతనితో పాటు సర్వాలంకారాలతో లక్ష్మీదేవిలా ఉన్న యాభైఏళ్ళ స్త్రీ దిగారు. డ్రయివరు బ్యాగు, బుట్ట పట్టుకుని వెనుకాలే వచ్చాడు.

"నమస్తే! యెవరు కావాలండీ?"

"డాక్టరు శైలజవు నువ్వేనా తల్లీ?"

"నేనేనండి, రండి కూర్చోండి." హాల్లోకి తీసుకుపోయి కుర్చీలు చూపింది. ఇద్దరూ కూర్చున్నారు.

"డ్రయివర్! కారు లోపలికి తెచ్చిపెట్టు." అని లోపలికి వెళ్ళి మంచి నీళ్ళు తెచ్చింది. ఇద్దరూ వాటిని తీసుకుని త్రాగి సేదదీరారు.

"మిమ్మల్ని యెప్పుడూ చూడలేదండీ" అన్నది.



"ఎవరు శైలూ!" జయమ్మ వచ్చింది. ఆమె కూడా ఆశ్చర్యంగా చూడసాగింది.

"యెవరమని చెప్పాలి? అనుకుంటే చాలా దగ్గరవారము, కాదనుకుంటే ఏం లేదు" అతను నిట్టూర్చాడు.

"మీ పరిచయం చెప్పలేదు."

"నన్ను వ్యాసమూర్తి అంటారమ్మా, వృత్తి వైద్యం...." శైలజ తల ఊపసాగింది.

"ఈ పేరు యెప్పుడూ వినలేదండీ."

"అది మా దురదృష్టం తల్లీ! రాజు మా ఒక్కగానొక్క కొడుకు."

"రాజు.... మా అల్లుడు రాజేనా?" జయమ్మ నోరు వెళ్ళబెట్టింది.

"మీరు పొరబడ్డారేమో! అతనికి తల్లి తప్ప ఎవరూ లేరనీ, ఆమె పోయిందనీ చెప్పారండీ?"

అతని కనుకొలుకులలో నీరు నిలిచింది. ఆమె కంట్లో నుండి అశ్రువులు అవిరళంగా ప్రవహిస్తున్నాయి.

"వాడు మమ్మల్ని పోయినవారిక్రిందే లెక్క వేశాడు." ఆవిడ కన్నీరు తుడుచుకుంది. శైలజ తేరుకుని వారిద్దరికి పాదాభివందనం చేసింది.

"సుఖీభవ...." అతను తలపై చేయి వుంచాడు.

"నాకేం అర్థం కావటం లేదండీ." జయమ్మ అయోమయంగా చూసింది.

"నా వల్ల జరిగిన చిన్న పొరపాటుకు, ఇంత పెద్ద శిక్ష విధించి ఇంటిని, మమ్మల్ని వదిలి వచ్చాడమ్మా."

"రాజు అంత తొందరపడే మనిషికాదు."

"మీరింకా నమ్మటం లేదు కదూ! ఇదిగో వాడు డిగ్రీ తీసుకున్నప్పటి ఫోటో" అతను బ్యాగుతీసి ఫొటో అందిచ్చాడు. అదే రూపం, అదే చిరునవ్వు.

"నమ్మలేకుండా ఉన్నాను."

"మాకు రెండు నెలల నాడే వాడి ఉనికి తెలిసింది. అకస్మాత్తుగా వస్తే రిణామాలు యెలా వుంటాయోనని, సమయానికై చూస్తున్నాం. మా వాడిని కడిని ఇక్కడకు పంపితే, రాజు బెంగుళూరు వెళ్లాడని తెలిసింది. సంగతి సందర్భాలు నీ చెవిన వేద్దాం అని వచ్చాను తల్లీ!"

"అతను యెందుకు కోపగించుకున్నాడు?" జయమ్మ అడిగింది.

"తప్పు నాది తల్లీ..." అతను చెప్పటానికి సంకోచపడుతున్నాడని గ్రహించింది శైలజ.

"పిన్నీ! భోజనాల తరువాత మాట్లాడుకుందాం."

"నా మతి మండా! కాఫీ పంపి వంట చేస్తాను."

"నాకు ఒక్కదానికే కాఫీ. ఆయన త్రాగరు." ఆవిడ చెప్పింది.

"పళ్ళరసం తీసుకోండి అన్నయ్యగారూ!"

"శ్రమ దేనికి తల్లీ?"

"నయం! ఇన్నాళ్ళకు పిల్లనిచ్చుకున్న వారు కన్పిస్తే..." పట్టరాని ఆనందంతో వెళ్ళింది జయమ్మ. శైలజకు మతిపోతోంది. గోపి చెప్పిన రాజశేఖరం ఎం.ఏ., తన భర్త! ఎంత మొహమాటం లేకుండా ఖండించాడు. తన చదువును కూడా అజ్ఞాతంగా ఉంచి, గుమస్తా గిరి ఎందుకు చేస్తున్నట్లు?

"ఎన్నో నెల తల్లీ?" ఆవిడ అడిగింది.

"తొమ్మిది" తల వంచుకుని జవాబు చెప్పింది.

"వాడికి ఎన్ని చేయాలని కలలు కన్నాను? అంతా అబద్ధం చేసి ఇలా అజ్ఞాతంగా బ్రతుకుతున్నాడు" ఆవిడ కళ్లు ఒత్తుకుంది మరోసారి.

"ఊరుకో లక్ష్మీ! వాడు క్షేమంగా వున్నాడు. అంతస్తుకు తగ్గ కోడలు. ఇక విచారం దేనికి?"

"చీమకు కూడా హాని తలపెట్టని రాజా - మూడు సంవత్సరాలనుండి మనం ఎంత నరకయాతన అనుభవించామో అర్థం చేసుకోలేదా?" వారిని ఎలా ఓదార్చాలో శైలజకు తెలియలేదు.



జయమ్మ వంట అయ్యేవరకు వారి కష్టసుఖాలు చెప్పుకున్నారు.

"మీరు తిరుపతిలో ఉండటం లేదా?"

"లేదమ్మా! వీడు ఇల్లు వదిలిన దగ్గర నుండి ఆయన ఆరోగ్యం పాడయింది. ప్రాక్టీసు మానేసి మా ఊళ్లో ఉంటున్నాము. మాది నందిగామ" ఆవిడ చెప్పింది. జయమ్మ పిలువగానే అందరూ భోజనాలకు లేచారు.

"మీరూ కూర్చోవాల్సిందే." లక్ష్మీదేవి బలవంతం చేసింది. తప్పదన్నట్టు కూర్చుంది జయమ్మ. భోజనాలు ముగిశాయి.

"ఇన్నాళ్ళకు సరియైన భోజనం చేశారు." అన్నది లక్ష్మీదేవి.

"విశ్రాంతి తీసుకోండి. తరువాత మాట్లాడుకుందాం." హాల్లో మంచం వాల్చింది వ్యాసమూర్తికి. వియ్యపురాండ్రిద్దరూ లోపల పడుకున్నారు. శైలజ తన పడక కుర్చీలో వరండాలో కూర్చుంది. ఆ ప్రదేశం ఆమెకెంతో ఇష్టం. పది నిమిషాలు గడిచాయి. అడుగుల చప్పుడు విని ఇటు తిరిగింది.

"వెళ్ళి పడుకోమ్మా."

"మధ్యాహ్నం నిదురరాదండీ" సరిగ్గా కూర్చుంది. అతను కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

గుండెలు తొలిచే ఈ బాధ భరించలేనమ్మా! నీతో చెప్పి హృదయ భారము తీర్చుకుంటాను."

"కూర్చుంటారా? మీరు పడుకొని చెప్పండి. నేను అక్కడికే వస్తాను" లేవబోయింది.

"నాకేం ఫరవాలేదమ్మా. నిన్ను చూసిన సంతోషం పిచ్చివాడిని చేస్తోంది. ఈ ప్రాణం పోయినా పరవాలేదు. రాజును ప్రాణంకంటె యెక్కువగా చూచుకొనే నువ్వున్నావు."

"అంత మాట వద్దండీ! కలతలు కలకాలం కాపురం వుండవు."

"అంతా నీ చేతిలో వుంది తల్లీ." అని అతడు చెప్పనారంభించాడు. అతనికళ్ళు మూతలు పడ్డాయి - తన గత చరిత్ర చెప్పేటప్పుడు సూటిగా చూడలేక పోయాడు.

# 22

తిరుపతిలో క్రొత్తగా ప్రాక్టీసు పెట్టిన రోజులు. వ్యాసమూర్తి వివాహితుడు. అతని వివాహం జరిగి అయిదు సంవత్సరాలయినా వారికి సంతానము కలుగలేదు. ఆ ఒక్క చింత తప్ప మరేం సమస్య లేదు. వెనుకా ముందు పెద్దలు సంపాదించిన ఆస్తి వుంది. ప్రాక్టీసులో మంచి రాబడి వుంది. ఒకసారి అతను భార్యతో పాటు అత్తగారి ఊరు వెళ్ళాడు. అక్కడ మరదలి వివాహము. సంతానం లేదని, అది అతని తప్పన్నట్లు వేళాకోళం చేశారు. అక్కడినుండి యెప్పుడు బయటపడదామా అన్నట్టుంది.

"లక్ష్మి ! నా బట్టలు సర్దు."

"వారం రోజులుందామని అన్నారు!"

"నా కిక్కడేం బావుండలేదు."

"ఏదో పరిహాసాలు ఆడితే కోపగించుకుంటారా?"

"నాకు తెలుసు. నాలోని బలహీనత చెబుతున్నాను. సానుభూతన్నా పరిహాసాలన్నా చిరాకు."

"మీ ఇష్టం." లక్ష్మి బట్టలు సర్దేసింది.

"వర్షం వచ్చేటట్టుంది బావా! దూర ప్రయాణాలు కార్లపై పెట్టుకోవద్దు" బావమరిది సలహా.

"నా కలవాటే" నిర్లక్ష్యంగా బయలుదేరాడు. వందమైళ్ళ స్పీడులో పోవాలనుకున్నాడు. పదిమైళ్ళు పోవటమే గగనమయింది. ఉరుములు, మెఱుపులు, హోరుమని గాలి, వర్షం వైపర్లు తమ పని నిర్విరామంగా చేసినా దారి కన్పించడం లేదు. అద్దాలు మూస్తే లోపల ఆవిరి నీరుగా మారి మసక కల్గిస్తోంది. హెడ్‌లైట్లు వేసినా రోడ్డు కన్పించలేదు. కారు ఓ ప్రక్కగా ఆపి కూర్చున్నాడు. వాన వెలిసినాక వెళ్ళవచ్చుని. రాత్రి పది గంటలకు వర్షం తగ్గి



...వరణం ప్రశాంతంగా అయింది. ఓ నిట్టూర్పు వదలి ఉత్సాహంగా కారు ...డు. వందగజాలు పోగానే టక్కున కారు ఆగిపోయింది. దారికడ్డంగా రెండు ... వృక్షాలు కూలి పడి ఉన్నాయి. తను ఆ దారిన వెడుతుండగా కూలితే? ... హృదయం జలదరించింది. ముందుకు పోవటం అసంభవమని తెలిసింది. ...ఓ ప్రక్కగా పార్క్‌చేసి, మిణుకు, మిణుకుమని దీపాలు కన్పించేవైపు వెళ్ళాడు. ... ఉన్న యింటి ముందాగి తలుపు తట్టాడు.

"యెవరూ?... నాన్నా?" అంటూ పలుకు విన్పించింది. యెవరో తన కోసం యెదురు చూస్తోంది కాబోలు అనుకున్నాడు. తలుపు తీసి కొత్త ... చూచి రెండడుగులు వెనక్కి వేసింది.

"యెవరూ?" భయంగా చూచింది ఓ యువతి.

కారు ఆగిపోయిన ఉదంతం మూడు ముక్కల్లో చెప్పాడు.

"అలాగా! పాపం రండి" మర్యాదగా పిలిచింది. ఆ ఇంట్లో మరో ... ఉన్నట్లు అన్పించలేదు ఒక నులక మంచం తప్ప మరేం లేదు. అదే ...ంది. దీపం ముందు ఇందాక ఆ అమ్మాయి చదువుకుంటోంది కాబోలు. ...వ క్లాసు తెలుగు పుస్తకం వుంది.

"నీవు ఒక్కర్తివే ఉంటావా?"

"లేదు. నాన్నా, నేను వుంటాం. అక్క విజయవాడలో వుంది. అన్నయ్య ...బాద్‌లో వున్నాడు." నిర్భయంగా చెప్పింది. అతను కొద్దిగా వణకసాగేడు.

"ఉండండి! మీకు కొంచెం టీ తెస్తాను."

"వద్దులే."

"చలి తగ్గిపోతుంది." వెళ్ళి నీళ్ళవంటి టీ తెచ్చింది. వుతికిన దుప్పటి

"తీసుకోండి. ఇది శుభ్రంగా వుతికాం. మేం వాడము. అది మాఅన్న ...ట్టిపెట్టాం."

"ఫరవాలేదు."

"మీరేం పని చేస్తారు?"

"డాక్టరును" ఆ అమ్మాయి కళ్ళు మెరిశాయి ఆరాధనా పూర్వకంగా చూసింది.

"నిజమా! నాకు డాక్టరు కావాలని వుండేది. అమ్మ పోయిన దగ్గర నుండి బడి మాన్పించాడు నాన్న" ఈసారి కళ్ళల్లో నీరూరింది.

"మీ నాన్న కేం పని?"

"ఒకప్పుడు వ్యాపారం వుండేది. ఇప్పుడు శెట్టిగారి కొట్లో పని చేస్తున్నాడు" అని నిట్టూర్చింది.

"మీ అన్న చదివించలేదా?"

"వివాహం కాగానే చాలా మారిపోయాడు బాబుగారూ! ఇంటికి డబ్బు కూడా పంపడు" ఆమె కళ్ళల్లో నీరు తిరిగింది. "వాన వెలిసినా నాన్న రాలేదు" మరోసారి భయంగా బయటకు చూచింది.

"ఎక్కడయినా ఆగిపోయాడేమో?"

"అంతే అయి వుంటుంది." ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

"అంతే అయి వుంటుంది." ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఓ చాయ తగ్గినా చేరడేసి వ్యాసమూర్తి ఆ అమ్మాయి వంక పరీక్షగా చూచాడు. ఓ చాయ తగ్గినా చేరడేసి కళ్ళతో అందంగా వుంది. పాత వాయిల్ చీరలోనే అందంగా వుంది. ధనవంతులు చేసుకునే అలంకారం చేసుకుంటే?

"మీ నాన్న వచ్చేవరకు అలాగే కూర్చుంటావా?"

"మీరు పడుకోండి" దీపం తగ్గించి కూర్చుంది. వ్యాసమూర్తికి నులకమంచం గుచ్చుకుంటూ నిద్ర రాలేదు. చాలా సేపటికి ఓ కునుకు పట్టింది. అకస్మాత్తుగా చేయి ప్రక్కకు వేశాడు. మంచం కోడుకు కొట్టుకుంది. ఆ బాధకు మేల్కొన్నాడు. అలసి, అలాగే దీపం ముందు నిదురబోయిన ఆ యువతిని చూడగానే వ్యాసమూర్తిలోని రాక్షసుడు మేల్కొన్నాడు! దానికి వాతావరణం తోడయింది. పశుబలంతో ఆమెపై పడ్డాడు.



"డాక్టరుగారూ!" ఆమె చూపులో భయంకంటే యెక్కువ ఆశ్చర్యం ...ది. సూటు, బూటు, వృత్తిని బట్టి మనిషిని, మనసును అంచనా వేయటం ...పాటు అనుకుందో ఏమో?

"నీకేం భయంలేదు." హామీ ఇచ్చాడు.

"వదలండి... వదలండి. నేను అలాంటి దాన్ని కాదు...." గింజుకుంది ...ం లేకపోయింది. ఆమె కన్యాత్వం బలిగొని వదిలాడు. ఆమె అతన్ని తిట్టలేదు. ...కాళ్ళ మధ్య తల పెట్టి ఏడుస్తూ కూర్చుంది. అతని హృదయం ...పోయింది. వాస్తవంలోకి వచ్చాడు.

"ఊరుకో నా వల్ల పొరపాటు జరిగిపోయింది."

"........"

అతను ఆ గదిలో పచార్లు చెయ్యసాగేడు. ఏనాడు స్త్రీలను వక్రదృష్టితో ...లేదు. కాలేజీలో మంచి పేరున్నది. ఈ రోజు ఇలా ఎందుకు జరిగింది? ... హృదయవిదారకమైన ఏడ్పు చూస్తే తనపై తనకు చాలా కోపం వచ్చింది. ...గంటలు ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాడు.

"చూడమ్మాయ్! నీ పేరేమిటి?"

"...." వెక్కిళ్ళే జవాబు అయ్యాయి.

"నా చర్యకు నాకే సిగ్గుగా వుంది. దానికి పరిహారంగా నిన్ను వివాహం ...ంటాను."

ఈసారి ఆమె తల యెత్తి చూచింది. ఏదో ఆశాభావం ఉంది.

"మీకు వివాహం కాలేదా?"

అది చాలా విలువయిన ప్రశ్న. అక్కడే వ్యాసమూర్తి పొరపాటు చేశాడు. ...ం అయింది.' తను ఇద్దరు భార్యలను పోషించగలడని నిజం చెప్పాల్సింది. ...ష్టంగా అబద్ధం ఆడేశాడు.

"లేదు."

"మీవాళ్ళు ధనవంతులు - నన్ను కోడలిగా అంగీకరిస్తారా?"

"కొంత టైమివ్వు. వారిని అంగీకరింపజేసి నిన్ను తీసుకుపోతాను."

నమ్మలేనట్టు చూసింది. అతను దగ్గరగా వెళ్ళి ఆమె తలపై చేయి వేశాడు.

"నీకు నమ్మకంగా లేకపోతే రేపే గుడిలో వివాహం చేసుకుందాం."

అతని రెండు చేతులు కళ్ళకు అద్దుకుంది. "నిజంగానా?"

"నమ్మకం లేదా?"

"నమ్ముతాను, మిమ్మల్ని నమ్ముతాను" అన్నది.

"నీ పేరు చెప్పలేదు."

"సావిత్రి" అన్నది ముసిముసిగా నవ్వుతూ. ఆ రాత్రంతా కబుర్లతో కాలం గడిపింది.

"మీ నాన్నకు నేనెవరని చెబుతావు సావిత్రీ!" తెల్లవారుతుండగా అడిగాడు. చాలా సేపు ఆలోచించింది.

"మీరు ఎక్కువగా మాట్లాడించవద్దు. నేను సర్దిచెబుతాను. అమ్మ తమ్ముడు చిన్నప్పుడు ఇల్లువిడిచి పారిపోయాడు. అతను తిరిగి వచ్చాడు. ఈ రోజు. సరా" అంది నవ్వుతూ. తెల్లవారాక అతను వచ్చాడు. సావిత్రి అతన్ని గూర్చి చెప్పింది. ఆమె తండ్రి సంతోషానికి అంతులేదు. మర్నాడు వారిద్దరి వివాహం ఆలయంలో క్లుప్తంగా ముగిసింది. సావిత్రి గర్వంగా, ఆనందంగా, మంగళ సూత్రాల వంక చూచుకుంది. రోడ్డుకూడా బాగయింది. చెట్లు కదిల్చారు. వ్యాసమూర్తి వెళ్ళటానికి సిద్ధమయ్యాడు.

"మీరు వెళ్ళాల్సిందేనా?" దిగులుగా అడిగింది సావిత్రి.

"మరి పనులు ఆగిపోవా?"

"నన్ను మర్చిపోరు కదూ?"

"యెంతమాట! ఇంట్లో నచ్చచెప్పి, వారు అంగీకరించగానే వచ్చి తీసుకు వెడతాను" బయటికి వచ్చాడు.



"మళ్ళీ ఎప్పుడు వస్తావ్ మూర్తి? పెద్దమ్మాయికి, అబ్బాయికి ఉత్తరాలు స్తాను."

"తరువాత వచ్చినప్పుడు విశేషాలు చెబుతాను. అంతవరకు మీరు ఆర్భాటం చెయ్యకండి." అన్నాడు మూర్తి. ఆ సాయంత్రమే తన గమ్యం కున్నాడు. హాల్లో తనూ లక్ష్మీ తీయించుకున్న వివాహపు ఛాయాచిత్రం క అతని మతిపోయింది.

# 23

సావిత్రి తిరుపతిలోనే తండ్రితో కలిసి ఉంటోంది. వ్యాసమూర్తికి చాలా గా వుంది పండులాంటి కొడుకుని చూచుకొని.

"మీ మాటలతోనే మమ్మల్ని మురిపిస్తున్నారు. యెన్నాళ్ళీ అజ్ఞాతవాసం. కూడా అడిగే ప్రశ్నలకంతు ఉండదు. చుట్టు ప్రక్కల వారు ఉంపుడు అని ముఖం మీదే అడుగుతున్నారు."

"నాకు మాత్రం మిమ్మల్ని వదిలి వుండటం సరదాగా ఉందా సావిత్రీ! రాజానుచూచి అయినా మా ఇంట్లో వాళ్ళు అంగీకరిస్తారు. ఇంకో వారం ఓపిక పట్టలేవూ?" అన్నాడు వ్యాసమూర్తి బాధగా. సావిత్రి హృదయం ం, ప్రేమమయం.

"మీరు వస్తున్నారు. మమ్మల్ని చూస్తున్నారు. లోకం.... లోకం కోసము ాలి" అన్నది. తనకు పిల్లలు లేరని లక్ష్మీ అంగీకరించవచ్చు. ఆమె ఈ విషయం ఎలా యెత్తాలో తెలియలేదు. అతను ఆలోచిస్తుండగానే న ప్రమాదం జరిగిపోయింది. సావిత్రికి, ఇంటి యజమానికి చిన్న వచ్చింది. అతను చాటు బ్రతుకు బ్రతుకుతున్నావని అవమానం చేశాడట. ంతో రెండు నెలల పసికందు రాజును భుజాన వేసుకొని బయలుదేరింది. డు దగ్గిర రిక్షా వాళ్ళను అడిగింది.

"వ్యాసమూర్తిగారి క్లినిక్ తెలుసా?" అంటూ కొందరు తెలియదన్నారు. మరికొందరు సంశయాత్మకంగా మాట్లాడారు. ఒకడు మాత్రం క్లినిక్, ఇల్లు రెండూ తెలుసు అన్నాడు. అతని రిక్షాలో యెక్కి ఇంటికి పోనిమ్మంది. రిక్షా వాడికి డబ్బులిచ్చి గర్వంగా లోపలికి పోయింది.

"యెవరమ్మా?"

టక్కున ఆగిపోయింది. పాతిక సంవత్సరాల వయసు గల స్త్రీ అతని చెల్లెలో, బంధువులో అయి వుంటారు అనుకుంది.

"వ్యాసమూర్తిగారి కోసం వచ్చానండి."

"ఆయన ఒంటిగంట దాటితేగాని ఇంటికి రారమ్మా. నీ కభ్యంతరం లేకపోతే వచ్చి హాల్లో కూర్చో." ఇద్దరు హాల్లోకి వెళ్ళారు.

"వారు మీకు ఏమవుతారమ్మా?"

ఆవిడ నవ్వుకుంది. డాక్టరుగారి కోసం వచ్చిన పేషెంట్లు అలా అడగటం సహజమే.

"ఆయన మా వారు." ఆవిడ లోపలికి వెళ్ళిపోయింది. సావిత్రి తల తిరిగిపోసాగింది. నమ్మలేక తలెత్తగానే పూలదండలతో దంపతులు కన్పించారు. ఆ ఫొటో చూస్తూనే అదిరిపోయింది. తను వంచించబడినది. యెంత వంచన? భార్య ఉండగా మరో పెళ్ళా, అందుకే తననలా దూరంగా ఉంచేశాడా. తీయని మాటల వెనుక ఇంత విషం దాగి ఉందా? పట్టరాని దుఃఖం వచ్చింది. రెండే మార్గాలు ఆమెకు కన్పించాయి. ఒకటి అతనికి జీవితాంతం ఉంపుడు కత్తెగా వుండటం, లేదా తన దారి తను చూచుకోవడం, జీవితం గూర్చి యెన్ని కలలు కన్నది? ఓ నిశ్చయానికి వచ్చి లేచింది.

వ్యాసమూర్తి భార్య లక్ష్మి హాల్లోకి వచ్చింది. క్షణం క్రితం చిరునవ్వుతో వచ్చిన మనిషి ఏడుస్తోందని అనుకుందేమో ఆశ్చర్యంగా చూచింది.

"అబ్బాయికి చాలా ప్రమాదంగా వుందా?" అడిగింది.



"మాలాంటి వారి జీవితాలు ఎప్పుడూ ప్రమాదంలోనే వుంటాయి. ...రు మా బాబును చూడటానికి వచ్చి ఈ వుంగరం వదిలేశారు మా యింటిలో. ...రు రాగానే ఇచ్చి వేయండి. సావిత్రి ఇచ్చిందని చెప్పండి."

"ఇది చాలా రోజుల క్రితం పోయిందన్నారే?"

"అవును. నిజం తెలియక, దాని విలువ తెలియక అట్టేపెట్టుకున్నానమ్మా. ...జే తెలిసింది, అంత ఖరీదయిన వస్తువు మాలాంటి వారి దగ్గర ...దు." పిల్లవాడిని భుజాన వేసుకుని చరచరా మెట్లుదిగి వెళ్ళిపోయింది. ...వింతగా చూస్తూ నిలబడి పోయింది. ఆ రోజు ఆ విషయం మరిచేపోయింది. ...మాత్రం మామూలుగా పళ్ళూ, రాజాకి పాల డబ్బా తీసుకుని వెళ్ళాడు. ...ఖాళీగా వుంది.

"వీళ్ళెక్కడ?"

"మీకు తెలియదా?" ఇంటాయన ఆశ్చర్యంగా చూచాడు.

"తెలియదు."

"ఉదయం చిన్న మాటనుకున్నాం బాబూ! ఆ యమ్మ అభిమానవతి. ...గంటకల్లా ఇల్లు ఖాళీచేసింది."

"యెక్కడికి వెడుతుందో చెప్పలేదా?"

"లేదు. నేను మీ ఇంటికే వెళ్ళిందనుకున్నాను."

"వస్తాను." వేగంగా ఇంటికి వచ్చాడు. లక్ష్మి ఒక్కర్తే పుస్తకం చదువుతూ కూర్చుంది.

"క్లినిక్‌కి వెళ్ళలేదా?"

"లేదు లక్ష్మీ, ఇక్కడికి యెవరయినా స్త్రీ వచ్చిందా?"

"ఆఁ... మరిచేపోయానండోయ్! మీరు సంవత్సరం క్రితం పోయిందన్న ... ఆవిడ దగ్గర మరిచిపోయారట, తెచ్చి యిచ్చింది." గబ గబా లోపలికి ...చ్చింది. వ్యాసమూర్తి స్థాణువులా నిల్చుండిపోయాడు తను వివాహం

రోజున సావిత్రికి ఇచ్చాడు. సావిత్రి తను వివాహితుడనని తెలిసి అలా వెళ్ళిపోయిందా?

"నువ్వు ఏమన్నావ్?"

"ఏమనడానికి సమయము యెక్కడ? నా పరిచయం చెప్పాను." "అంతకంటే ఏం కావాలి? ఆమె యెంత అభిమానవంతురాలో నాకు తెలుసు" వ్యాసమూర్తికి భయంగా వుంది. వెంటనే వెళ్ళి ఊరు, వాడ, స్టేషన్ అంతా గాలించాడు. వారిజాడే కన్పించలేదు. ఆ సాయంత్రం ఎలాగో పని ముగించి, వాళ్ళ ఊరు బయలుదేరాడు. అక్కడా లేరు. దారిలో ఆగుతూ వెడతారేమో అనుకుని మరో రెండు రోజుల తరువాత వెళ్ళాడు. రానేలేదని తెలియవచ్చింది. దూరంగా వున్న టీ కొట్టు అతనికి పది రూపాయలు ఇచ్చాడు. వాళ్ళు అక్కడికి రాగానే తెలుపమని, ఆశగా ఒకటి, రెండు నెలలు యెదురు చూచారు. లాభం లేకపోయింది.

"ఏమండీ!"

"ఏమిటి లక్ష్మీ?"

"మీరు రోజు రోజుకు మారిపోతున్నారు."

అతను బాధగా నుదురు రాసుకున్నాడు.

"విషయం ఏమిటో చెప్పకూడదా?"

"ఏం లేదు." అంటూ వారం రోజులు గడిపాడు. ఇక భరించటం చేతకాదన్నట్టు జరిగిన విషయం చెప్పాడు. ఆ రోజునుండి ఆమె కూడా అతనికి తోడయి "నాపైన ప్రేమ లేదు" "నేను మీకేం తక్కువ చేశాను?" ఇలా అంటూ ఏడ్చేది.

"లక్ష్మి! ఏ పరిస్థితిలో వివాహం చేసుకోవాల్సి వచ్చిందో చెప్పానుగా!"

"సింగినాదం! వందరూపాయలు దాని ముఖాన కొట్టాల్సింది."

"వంద రూపాయలు ఆశించే పిల్ల అయితే, ఈనాడు నేను వివాహితుడనని తెలిశాక వదిలి వెళ్ళిపోతుందా?" మరో నెల భారంగా గడిచింది. భర్త పరిస్థితి చూచి జాలి కల్గిందేమో లక్ష్మి ఓదార్పు సాగింది.



"కోపంతో వెళ్ళింది. కోపం పోయాక వస్తుంది లెండి." వ్యాసమూర్తికి కూడా అదే ఆశ. ఒక చిన్న పొరపాటు, అబద్ధం ఎంత దారుణానికి దారి ...స్తాయో తెలుసుకున్నాడు.

## 24

దూరదేశం నుండి వచ్చేవారికి కొండ ఎక్కే తీరిక ఉంటుంది. అదే ...రిలో ఉంటే కొండ ఎక్కడం ఎప్పుడో పడుతుంది. లక్ష్మి చెల్లెలు, మరిది ...చ్చారు.

"రండి బావగారూ! సాయంత్రం అక్కడే ఉందాం. అని బలవంతం ...సింది.

"అలాగే మీరు వెళ్ళండి. పనులు చూసుకుని వస్తాను" వారిని ...పించాడు. రాత్రి పని అయిపోయాక కొండమీదికి వెళ్ళాడు. తను వాళ్ళున్న ...టేజీకి వెళ్లాడు. రాత్రి అర్థరాత్రి వరకు కబుర్లు చెప్పుకున్నారు. ఉదయం ...స్తూనే అందరూ కోనేటికేసి నడిచారు. సంవత్సరం పిల్లవాడు ఆడుతూ నీటిలోకి ...ంగి చూచాడు. ముందుకు తూలి పడిపోయాడు. వెంటనే వ్యాసమూర్తి ...దుకున్నాడు.

"రాజూ!" అంటూ తల్లి వచ్చింది. తల్లిని చూస్తూనే వ్యాసమూర్తి కళ్ళు ...ందంతో విప్పారినాయి. ఆమె సావిత్రి! పిల్లవాడిని హృదయానికి హత్తుకున్నాడు.

"సావిత్రీ!"

"వదలండి వాడిని..." తీక్షణంగా చూచింది.

"ఇంటికి వెళ్ళి తీరికగా మాట్లాడుకుందాం..."

"సిగ్గు వేయటం లేదూ? ఒక ఆడపిల్లను మోసపుచ్చటం."

"మోసం కాదు పొరపాటు.."

"ఉహు!" బెబ్బులిలా గర్జించింది. "మీ ధనవంతుల నిఘంటువులో ...బు వేరని తెలుసు! మీ కామానికి ప్రేమని పేరు. మీ మోసానికి పొరపాటు

అని సర్దుబాటు. వివాహితుడివి. నా జీవితంలో నిప్పులు పోశావు. ఇక ఆవిడ జీవితంలో నీళ్ళు పొయ్యి" అంది వెటకారంగా.

"క్షమించమంటున్నాగా?"

"ఒక్క మాటతో క్షమార్పణ కోరుకుంటున్నావా? జీవితాలతో చెలగాటం?" పళ్ళు కొరికింది.

"సావిత్రీ! నీవు ఏం చేయమంటే అది చేస్తాను. చెప్పు" అప్పటికే వారి వంక అనుమానంగా చూడసాగేరు జనం. మరో చివర్నుంచి వ్యాసమూర్తి భార్య ఆమె చెల్లెలు పిలుస్తూంటే వారితో చెప్పి, సావిత్రిని అనుసరించాడు. అక్కడ సరంజామా చూడగానే అతని హృదయం కలుక్కుమంది. సావిత్రి దోసెలు, టీలు చేస్తోందని తెలిసిపోయింది.

"చెప్పు సావిత్రీ నా ఆస్తిలో సగం రాయనా?"

"మీ దారిన మీరు వెడితే నేను చాలా సంతోషిస్తాను. కామంతో కళ్ళు కప్పుకుపోయిన నీతో ప్రేమకలాపాలు జరిపితే ప్రాయశ్చిత్తం చేసుకోవటానికి నీకు ఉంపుడు కత్తెగా ఉండేదాన్ని."

"సావిత్రీ !" అరిచాడు. "యెంత అన్యాయంగా మాట్లాడుతావు. ఆ దురుద్దేశం ఉంటే వివాహం చేసుకుంటానా?"

"వివాహమా! నవ్వింది." కొన్నిసార్లు పొరపాటు లేకపోయినా శిక్ష అనుభవించాలి. ఏ జన్మలో చేసిన పాపమో? దానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నాను."

"నా మాట విను సావిత్రీ! నా ఆస్తికి హక్కుదారుడయిన, రాజాకు అన్యాయం చేస్తావా? నీ మొండిపట్టుదలతో వాడి జీవితం పాడు చేస్తావా?" ఆఖరి అస్త్రం ప్రయోగించాడు. సావిత్రి ముఖాన రంగులు మారిపోయాయి. రాజాని హృదయానికి హత్తుకొని భోరున విలపించింది.

"ఊర్కో సావిత్రీ!"

"వెళ్ళిపో ఇక్కడనుండి" అరచింది.



"వెడుతున్నాను. నీ కొడుకు భవిష్యత్తే ముఖ్యమో నీ పట్టుదలే ముఖ్యమో ఆలోచించి నీ నిర్ణయం తెలుపు. ఏం" కాటేజి అడ్రసు చెప్పి వచ్చేశాడు. దైవ ర్శనం కాగానే క్రిందికిదిగి, క్లినిక్‌కు వెడదామని అనుకున్నాడు. కాని అతని నసంతా రాజు చుట్టూ తిరుగుతూంది.

"ఏమండోయ్ బావగారూ! అంత పరధ్యాస యెక్కువయింది" మరదలు డిగింది.

"ఈ మధ్య పూర్తిగా మారిపోయారే" లక్ష్మి వంతపాడింది.

రోజంతా అశాంతిగా గడిచింది. ఆలయ ప్రాంగణములో నిలబడి తులు జోడించాడు. "తప్పు జరిగితే క్షమార్పణ లేదా?" అని పదే... పదే ్నించుకున్నాడు. సావిత్రి ఉన్న రేకుల ఇంటి దగ్గరకు పోదామనుకుని, మళ్ళీ మెను రెచ్చగొట్టినట్టు అవుతుందని విరమించుకున్నాడు.

మర్నాడుదయమే లక్ష్మి వేసే కేకలకు వ్యాసమూర్తి మేల్కొన్నాడు. యటికి వచ్చేసరికి వెచ్చగా బ్లాంకెట్టులో చుట్టిన రాజా గుమ్మం ముందు రబోతున్నాడు.

"ఉష్! అరవకు" లక్ష్మిని వారించి వాడిని ఎత్తుకుని లోపలికి తెచ్చి చంమీద పడుకోబెట్టాడు. కొద్దిగా కదిలి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.

"నువ్వు వీడిని కనిపెట్టి ఉండు లక్ష్మి, నేను ఇప్పుడే వస్తాను." షర్టు కుని కారు తీసుకుని బయలుదేరాడు. ఆ రోజంతా వెతికాడు. లాభం పోయింది. మరో వంక రాజూకొత్తవారి ముందు గీపెట్టి ఏడుస్తున్నాడు.

"పోలీసులకు అప్పచెబితే తీరిపోతుంది బావా."

"వద్దు. భగవంతుడు కరుణించి నా గుమ్మం ముందు పడేశాడు. వి యెవరూ తీసుకెళ్ళకపోతే నా దగ్గరే ఉంటాడు" లక్ష్మి వాడికి పాలు ంచింది. ఆ తరువాత సావిత్రి జాడ దొరకలేదు. సమయము చూచి జరిగిన ి లక్ష్మికి చెప్పాడు. రెండు మూడు రోజులు ఉదాసీనంగా ఉన్నా, రాజా ాటలతో పూర్తిగా అన్ని విషయాలు మరిచిపోయింది. సావిత్రికి ఇష్టమయిన

పేరని రాజశేఖర్ అని పెట్టారు పేరు. వ్యాసమూర్తి రాజా కోసం బంధువు లందరితో అంటి ముట్టనట్టే మెలిగేవాడు. వారి సంతోషానికి రాజా కేంద్రబిందువు అన్నట్టు బ్రతికారు.

## 25

ఇరవై సంవత్సరాలు దొర్లిపోయాయి. వ్యాసమూర్తికి కొడుకు కలెక్టరో, ప్రొఫెసరో కావలెనని అభిలాష. రాజా ప్రతి క్లాసులో ఫస్టు వచ్చేవాడు. ఎం.ఏ. ఫైనల్ పరీక్షలు ఇచ్చాడు.

"రాజా! రాజా!" వ్యాసమూర్తి లేపాడు కొడుకును.

"వాడు నిన్నటివరకు పరీక్షలకంటూ చదివాడు. పడుకోనివ్వండి" లక్ష్మి అడ్డు వచ్చింది.

"నేను లేచానమ్మా ! నాతో ఏమయినా పని ఉందా నాన్నా?"

"బీరువాలో డబ్బు బ్యాంకులో కట్టెయ్యి" యెక్కడయినా తిరిగి రావాలను కున్నానా?"

"ఇంకా ఏం ఆలోచించలేదు నాన్నా. అమ్మ అమ్మమ్మ గారింటికి తనతో రమ్మంటోంది."

"నాకంటే ముందుగానే ఉంటాయి మీ ప్లాన్లు." నవ్వుతూ అతను బయటికి వెళ్ళిపోయాడు. పది సంవత్సరాల నుండే రాజా తల్లికి సాయం చేసేవాడు. ఇంటి విషయాలు వ్యాసమూర్తి పట్టించుకోడు. ఇంటికి బంధువులు వచ్చినా స్నేహితులు వచ్చినా వారి విషయాలు చూడటం రాజా వంతు. పనివాళ్ళు సెలవు కావాలన్నా, డబ్బు కావాలన్నా రాజానే అడగాలి. బ్యాంకులో ఉన్న డబ్బు వివరాలు, ఆ సంవత్సరం ఖర్చులూ వ్యాసమూర్తి కేం తెలియవు. రాజాకు అన్నీ జ్ఞాపకమే.

అతను కాఫీ, ఫలహారాలు పూర్తిచేసి తండ్రి చెప్పిన పనులు పూర్తిచేసి ఇంటికి వస్తున్నాడు. నిప్పులు చెరిగే ఎండలో ఒక స్త్రీ వణుకుతూ గేటు పట్టుకుని నిల్చుంది. రాజా అక్కడే ఆగిపోయాడు ఆ స్త్రీ కళ్ళు పెద్దవి అయ్యాయి.



"ఎవరమ్మా మీరు?"

"అమ్మా... అమ్మా..." ఆమె కంటి నుండి నీరు కారసాగింది. ...త్నంగా రాజా చెయ్యి పట్టుకుంది.

"నువ్వు వ్యాసమూర్తి....."

"వ్యాసమూర్తిగారి కొడుకును."

"రాజా!" ఆమె కళ్ళు ఆనందంతో విప్పారాయి. రాజా చేతిలో ఉన్న ...యి కాలిపోతోంది.

"నా పేరు మీకెలా తెలుసమ్మా?"

"అఁ.....ఏం లేదు రాజా! చిన్నప్పుడు నిన్ను పెంచానయ్యా" అన్నది.

"మీ ఆరోగ్యం పాడయిపోయింది. పదండి ఆస్పత్రికి."

"డ్రైవర్, కారు తీసుకురా." డ్రైవర్, ఈమెను ఆస్పత్రికి తీసుకువెళ్ళు, ...రితో చెప్పు.

"నువ్వు రావా బాబూ?" ఆశగా చూచింది.

"మీరు పదండమ్మా, అమ్మకు కన్పించకపోతే కంగారు పడతారు, ...త్రం వస్తాను."

"మీ అమ్మ ధన్యురాలు బాబూ." కళ్ళు ఒత్తుకుని కార్లో ఎక్కింది, ... ఓ ప్రత్యేకమైన గుణం వున్నది. 'మరిచిపోయాను' అనే పదం అతనికి ...ు.ఒక ఆర్ద్రురాలికి మాట ఇచ్చినట్టే, సాయంత్రం ఆస్పత్రికి వెళ్ళాడు. ...ాకచక్యంతో విస్తీర్ణించిన నర్సింగ్ హోమ్ అది. ఈ మధ్యే లేడీడాక్టరును ...లో చేర్చుకుని మెటర్నిటీ వార్డుకూడా ఓపెన్ చేశారు. అక్కడ పనిచేసే ...కి తెలుసు రాజా. అతన్ని గౌరవంగా చూస్తారు. డాక్టరుగారి కుమారుడుగా ... మనిషిగా చూస్తారు.

"నమస్తే!"

"నమస్తే... పరీక్షలు అయిపోయాయి, ఏం చేస్తావు రాజా?" తండ్రితో విమలా థెరిసా అడిగింది.

"ఇంకా ఏం ఆలోచించలేదు. నాన్నగారు విజిటింగ్‌కు వెళ్ళారా?"

"లేదు రాజా! రూమ్‌నంబరు ఫోర్‌లో ఉండాలి."

"వస్తాను." రూమ్ నంబర్ ఫోర్‌కు వచ్చాడు. తమ ఉనికినే మరిచి పోయి రోగి, డాక్టరు మాట్లాడుకుంటున్నారు.

"డాక్టరు గారూ! ఆ రోజు మీరు చూపిన భయంకరమైన భవిష్యత్తు ఊహించలేక, వాడి భవిష్యత్తు పాడుచేయలేక హృదయం రాయి చేసుకున్నాను. నేను భరించిన బాధ ఏ కన్నతల్లికి వద్దు. ఈ కొన ప్రాణంతో కూలి, నాలి చేస్తూ బ్రతికానంటే వాడికోసం, ఒక్కసారి వాడిని చూడాలని."

"చూచావుగా సావిత్రీ! వాడికి నువ్వు ఎవ్వరో తెలియటం నాకిష్టంలేదు. వాడు భావుకుడు, ఇది భరించలేడు."

"ఎంత కఠినంగా మాట్లాడుతున్నారు? వాడి చేత ఒక్కసారి 'అమ్మా' అని పిలిపించుకోవాలని ఇంత దూరం వచ్చాను. మీ డబ్బు, హోదా చూచి కాదు, నేను ఎక్కువ రోజులు బ్రతుకను."

"......"

"మాట్లాడండి డాక్టరుగారూ! భార్యలు భర్తలను ఎన్నో కోర్కెలు కోరుతారు. మిమ్మల్ని ఏనాడు ఏదీ కోరలేదు. ప్రాణం పోయేముందు ఒక్కసారి."

"వాడి క్షేమార్థిగా, కన్నతండ్రిగా వాడి బాగోగులు చూడాలి సావిత్రీ. ఆ విషయం అర్థం చేసుకోవేం?" విసుగ్గా ఉంది అతని కంఠం. ఆనాడు గుండె రాయి చేసుకుని ఎలా వెళ్ళిపోయావో, ఈ నాడు అలాగే రాయి చేసుకో. నీకీ నర్సింగ్ హోమ్‌లో ఏ కొరతా ఉండదు. నీ ఆరోగ్యం బాగు పడ్డాక నీ ఇష్టం వచ్చిన చోటుకు వెళ్ళు.

"ఆనాడు యవ్వనం వుంది. శరీరంలో బిగువు వుంది. ఈనాడు అన్నీ పోయాయి. మనుష్యుల్ని బలహీనత వివశుల్ని చేస్తుంది డాక్టరుగారూ! నీలాంటి కఠినాత్ముడు, వంచకుడి ముందు చేయి చాపటం నాదే తప్పు."



"వంచన కాదు. పొరపాటని చెప్పాను. దాన్ని సరిదిద్దుకునే అవకాశము ఇవ్వనేలేదు."

"మీ లాంటివారి మాటలకు అర్థాలే వేరు. ఒకందుకు గర్వంగా వుంది. రాజా.... నా తండ్రి మానవత్వం గల మనిషిగా తయారు అయ్యాడు. వాడి క్కమాట చెప్పాలి. స్త్రీ జీవితం కుసుమ కోమలం. గాజుకంటే పెళుసు... స్థితిలోను...." ఆమెకు ఆయాసం వచ్చింది. "సరే వస్తాను.." ఆమె లేచింది.

"సావిత్రీ నీలో మొండితనం అలాగే వుంది." అతను పట్టుకోబోయాడు. కే రాజా వచ్చి ఆమెను పొదివి పట్టుకున్నాడు. ప్రాణం లేనట్టు అతని లో వాలిపోయింది. యెత్తి మంచంపై పడుకోబెట్టాడు.

"అమ్మా!.....అమ్మా!...." మృదువుగా పిలిచాడు. వ్యాసమూర్తి తల సాగింది. రాజా పిలిచిన పిలుపు చాలు అతను అంతా విన్నాడని నిర్ధారణ వటానికి. మలిన వదనంతో కిటికీలోంచి దూరంగా కన్పించే కొండలను న్నాడు.

"ఎవరు?" కళ్ళు విప్పింది సావిత్రి.

"నేనమ్మా .... నీ రాజాని...."

ఆమె తన బలహీనమైన చేతులు యెత్తి రాజా కళ్ళు తుడిచింది.

"నాకోసం... నేను యెవరో తెలుసా?"

"ఇప్పుడే విన్నాను." మృదువుగా ఆమె చేతులు నిమిరాడు.

"రాజా...." ఆమె కంఠం వణికింది. "నా తండ్రీ...." ఆమె కళ్ళు తం అయ్యాయి. పెదవుల మీద చిరునవ్వు వెలిసింది. మరుక్షణమే తప్పిపోయింది.

"అమ్మా.... అమ్మా..." కుదిపాడు రాజా. కర్తవ్యం స్ఫురించిన ర్తి ముందుకు వచ్చాడు.

"ఆగండి. మీరు వెళ్ళి విమలా థెరిసాను పంపండి."

"రాజా!"

"తర్క వితర్కాలకు సమయం కాదు." వ్యాసమూర్తి వెళ్ళిపోయాడు.

విమలా థెరిసా వచ్చి పరీక్ష చేసింది.

"ప్లూరసీ అని అనుమానంగా ఉంది రాజా! తెలివి రాగానే స్కానింగ్‌కు పంపిద్దాం."

"ప్రమాదం ఏం లేదుకదా?"

"నేనేం చెప్పలేను ఈవిడ మీకు బంధువా?"

"ఊం.... " అన్నాడు ఎటో చూస్తూ.

## 26

డాక్టర్లు పెదవి విరిచారు. రాజా నర్సింగ్ హోమ్ విడిచి బయటికి పోలేదు. వారం రోజులనుండి లక్ష్మి వచ్చి తిట్టింది, ఏడ్చింది. అతన్ని కదపలేక పోయింది. పెరిగిన గడ్డంతో అతనే రోగిష్టిలా కన్పిస్తున్నాడు.

"రాజా?"

"ఇక్కడే ఉన్నానమ్మా."

"ఎందుకురా అంత దిగులు? నీకు నేనేం చేశానని..."

"ఊర్కో అమ్మా! ఈ స్థితిలో మాట్లాడవద్దు."

"ఈ క్షణాలు అమూల్య మయినవి రాజా!" కొడుకు చెంపలను చేతులెత్తి నిమిరింది. రాజాకు డాక్టరు చెప్పిన విషయం గుర్తుకు రాగానే హృదయం కలుక్కుమంటోంది. "ఈమె కొన్ని రోజులనుండి ఆహారమేతీసుకోలేదు. పేగ పూడుకుపోతోంది."

"రాజా.... ఒక్కమాట."

"నీకు బాగుపడ్డాక వింటాను."

"నాకు బాగవుతుందా? ....స్త్రీని....స్త్రీని"

"నీ భావం నాకు తెలుసునమ్మా. యే స్త్రీకి అన్యాయం జరిగినా ఊర్కోను. స్త్రీ ఆటబొమ్మ కాదమ్మా, పూజ్యనీయురాలు."

ఆమె కళ్ళు తృప్తిగా మెరిశాయి.

"రాజా! నాకు ఆకలిగా వుంది... పాలు వద్దురా."

"మరేం కావాలమ్మా?"

"పండ్లు."

యాపిల్స్ కోసి తల్లికి తినిపించబోయాడు. ఆ ముక్క అలాగే దుకుంది.

"నువ్వు నోరు తెరువు" రాజా నోట్లో పెట్టింది. బయట నిల్చున్న సమూర్తి కళ్ళు చెమర్చాయి.

అతన్ని రావద్దని రాజా కట్టడిచేశాడు. ఆ రోజు సాయంత్రమే రీతంగా దమ్ము ప్రారంభం అయింది.

"రాజా.... నిన్ను చూచాక... జీవితంపట్ల... ఆశ కల్గుతోందిరా..." ార్లు అవే కలవరింతలు.

"డాక్టర్!" నిల్చున్న ముగ్గురు డాక్టర్లవంక విడివిడిగా చూస్తున్నాడు శేఖర్. అందరూ అతనికి తెలిసినవారే.

"దిగులుపడకు రాజా" అందరూ ఒకే మాటంటారు. "పరవాలేదు" అని యెవరూ అనరు.

రాజా!..... నాకు బ్రతకాలని... ఉంది.....రా" కళ్ళు మూతలు న్నాయి.

"అమ్మా .... నువ్వు బ్రతుకుతావు" చంచాతో పాలు, మందు న్నాడు.

"నాలంటి...వారెందరో రాజా....." అమ్మ కళ్ళు చెమర్చాయి. కొడుకు స్మరిస్తూనే తెల్లవారుజామున కన్ను మూసింది. రాజా రాయిలా యాడు. అతను దుఃఖించలేదు. తల్లి శవం దగ్గర మౌనంగా

కూర్చున్నాడు. అతన్ని అంతగా కదిలించిన స్త్రీ యెవరు అన్న ఆలోచన అందరిలో నిలిచిపోయింది. ఆమె చితికి నిప్పు పెట్టి రాజా అందరితో నడిచి వస్తున్నాడు. కాని ఇంటికి వచ్చేసరికి వారిలో లేడు. వ్యాసమూర్తి హృదయం గిలగిల లాడింది. రాజా స్నేహితులకందరికి టెలిగ్రాములు వెళ్ళాయి. యెక్కడా రాజా విషయం తెలియలేదు. వ్యాసమూర్తి మంచం పట్టాడు. నర్సింగ్ హోమ్ విమలా థెరిసా కొన్నది. తీర్థయాత్రలు చేశారు, దానధర్మాలు చేశారు. శాంతి దొరకలేదు. రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. వ్యాసమూర్తి ఈ రెండు సంవత్సరాలలో యెంతో వృద్ధుడు అయ్యాడు. అతనికి గుండెనొప్పి వచ్చింది. డాక్టర్లు ఆందోళన పడ్డారు. పేపర్లలో రాజా కోసం ప్రకటిస్తామన్నారు.

"వాడికిల్లు తెలియదా ? లేనిపోని రభస" వద్దని వారించాడు వ్యాసమూర్తి. రాజా ప్రాణ స్నేహితుడైన శ్రీధర్ ఒకసారి వారి ఊరు వచ్చాడు.

"శ్రీధర్! వాడు నన్ను క్షమించకపోయినా పరవాలేదు, క్షేమంగా ఉంటే చాలు" కంటతడి పెట్టుకున్నాడు.

"మీరేం దిగులుపడకండి బాబుగారూ, వాడు క్షేమంగా వున్నాడు."

"నిజమా శ్రీధర్? మమ్మల్ని నమ్మిస్తున్నావా నాయనా?" కన్నీటితో అడిగింది లక్ష్మమ్మ.

"లేదమ్మా! నిజంగానే చెబుతున్నాను. అక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే లేడీ డాక్టర్‌ను పెళ్ళి చేసుకున్నాడట."

"యెంత చల్లని వార్త చెప్పావు నా తండ్రీ!" దంపతులిద్దరూ ఆనందంతో పిచ్చివాళ్ళు అయ్యారు.

"బాబూ! నా రాజా యెవరి మనసు నొప్పించలేదు, నేను వెడితే కాదని అనడు తీసుకువెళ్ళు" లక్ష్మమ్మ అర్థించింది.

"పిన్నిగారూ కాలమే అన్నింటికి మందు. మరికొన్నాళ్ళు ఓపికపట్టండి" అని ఓదార్చాడు. కొడుకు క్షేమంగా ఓ యింటివాడయ్యాడు, అదే చాలని సరిపెట్టుకున్నారు. ఓ రోజు అకస్మాత్తుగా శ్రీధర్ ఊడిపడ్డాడు.



"శ్రీధర్! రాజా విషయం తెలిసిందా?"

"అందుకే కదా వచ్చాను. మీరు నాయనమ్మ, తాతా కాబోతున్నారు."

"ఇప్పుడయినా తీసుకెళ్ళు బాబూ."

"వద్దమ్మా! రాజా రాసే విషయాలను బట్టి అతని భార్య చాలా హృదయురాలు అని తెలుస్తోంది. ఆమె ద్వారా అతన్ని దారికి తేవాలి."

"మంచిది శ్రీధర్. నీ మేలు జన్మ జన్మలకి మరిచిపోము." దంపతులు న్నీటితో పల్కారు.

"వాడు నా స్నేహితుడు కాదా? వాడికిచ్చిన మాట నిలబెట్టుకోవటానికే మ్మల్ని బాధ పెడుతున్నాను."

"పరవాలేదు బాబూ."

"అక్కడికి దగ్గరగా నాకు తెలిసినతను ఉన్నాడు. అతనికి చెప్పి వుంచాను. ఊళ్ళో లేనప్పుడు టెలిగ్రామ్ ఇవ్వమని."

"మంచిది నాయనా" అతన్ని సాగనంపి కోడల్ని చూచే శుభగడియ యెదురు చూచారు.

## 27

"శైలూ!" జయమ్మ పిలుపుకు ఈ లోకంలోకి వచ్చింది. వ్యాసమూర్తి చూస్తున్నాడు.

"కాఫీ తీసుకోండి" జయమ్మ స్టూలు జరిపింది ముందుకు. అతను ఒత్తుకున్నాడు. అతనికి హార్లిక్స్ తెచ్చింది.

"ఇదమ్మా మా చరిత్ర. నేను నిర్దోషిని అని అనను. తప్పుకు శిక్ష లేదా?"

"వారు ఒక్కరోజు కూడా తను చదువుకున్న వాడినని చెప్పేవారు కాదు" శైలజ.

"పట్టుదల వాడికి తల్లి నుండి సంక్రమించింది." నిట్టూర్చాడాయన.

"నాకు తల్లీ తండ్రీ లేరు. వారికి వుండి, కూడా లేని వారిలా ఉండటము అంత మంచిదికాదు. నేను ప్రయత్నిస్తాను."

"నీ ఇష్టం తల్లీ. వాడు మమ్మల్ని కాదనుకున్నా పరవాలేదు. ప్రేమమూర్తివి నీవున్నావు. మా కెంతో తృప్తిగా వుందమ్మా."

"లేదండీ. మీరు మీరే. వారికేదో కష్టం కల్గింది కాని" సాయంత్రం వరకుండి బయలుదేరారు.

"కాన్పు రాగానే టెలిగ్రామ్ ఇప్పించమ్మా." మరీమరీ చెప్పారు. వారు వెళ్ళిపోయాక శైలజ పిచ్చిగా ఇల్లంతా తిరిగింది.

"పిన్నీ! సినిమాలా లేదూ?"

"నాకు చాలా సంతోషంగా వుందే శైలూ. రాజును చూచినప్పుడల్లా నా కన్పించేది పెద్ద ఇంట్లో పుట్టాడని."

శైలజకు అతన్ని చూచి యెన్నో రోజులు అయినట్లు, ఆ క్షణం అతన్ని చూస్తే బావుండును అన్పించింది. కాని ఎలా?

"రాగానే దులిపివేస్తాను. ఏదో పెద్దవారు..."

"పిన్నీ! నీకు పుణ్యం వుంటుంది. ఆయనకు వారు వచ్చినట్టు కూడా చెప్పవద్దు. సమయము చూసి నేనే చెబుతాను" ఆ రాత్రంతా కలత నిదురలో గడిపింది. లేవాలనిపించలేదు. ఏడు గంటలయినా, అలాగే ప్రక్కమీద పడుకుంది.

"శైలజకు యెలా ఉంది ఒంట్లో?" ఆమె నమ్మలేక పోయింది. తాను కల కంటూందా?

"బావుంది. రాజూ! త్వరగా వచ్చేశావేం?" జయమ్మ అడిగింది.

"యెందుకో ఉండబుద్ధి అవలేదు." అతను గదిలోకి వచ్చాడు. యెంతో కొత్తగా, యెదిగిపోయినట్టు కన్పించసాగేడు.

"యెలా వున్నావ్ శైలా!" అలాగే చూస్తూ లేచింది. అతని చేతులలో వ్రాలిపోయింది.

"ఇంకెప్పుడూ నన్ను ఒంటరిగా వదిలివెళ్ళకు రాజూ!"



"రెండు రోజులకేనా?" అతను నవ్వాడు.

"నాకు రెండు యుగాలయినట్టు ఉంది."

"ఇదిగో నీకు ఏం తెచ్చానో చూడు."

"అవన్నీ నాకేం వద్దు. నువ్వు వచ్చావ్ చాలు" అన్నది. అతన్ని మరింత త్తుకుపోతూ.

"నేను రెండు గంటలు పండుకోవాలి శైలా!"

"సాయంత్రం వరకు యెక్కడికి వెళ్లొద్దు. మన వివాహము అయ్యాక రోజు కూడా రెండు గంటలు తీరికగా కూర్చున్నామా?"

"అలాగే, నేను స్నానం చేసి వస్తాను" మృదువుగా ఆమె బంధం లగించుకుని బయటికి వెళ్ళాడు.

అతనికి కాఫీ, టిఫిన్ తెచ్చింది. తల తుడుచుకుంటూ వచ్చాడు.

"యెలా వుంది ట్రిప్పు?"

"ఊహించు చూద్దాం."

"బోరుగా ఉంది. అవునా? ఎన్నికలు వస్తాయి. మీ వెంకయ్యగారు ర్లను యెలా సంతోషపరచాలో ఆలోచిస్తుండాలి. అవునా?"

"అంతే తనకు తోచిన ఐడియా నిద్రలో లేపి చెబుతాడు."

"పాపం మరి ఏం చేస్తాడు. గాదెలలో గింజలు దొడ్డి గుమ్మం ద్వారా టం తప్ప పిన్నికేం చేతగాదు."

"సోమశేఖరం వీరభద్రం లేడని ఈసారి నిశ్చింతగా ఉన్నాడు."

"పోనీ నువ్వు పోటీ చెయ్యరాదూ?"

"ఏం ఈ ఇంట్లో ఎక్కడయినా నిధులు నిక్షేపాలు దొరికేయా?"

"ఊహూ... రాత్రి పడుకుంటే ఎవరో వచ్చి రాజు కివ్వమని తన ఆస్తంతా లో పెట్టారు." అతని ముఖం పరిశీలనగా చూచింది. ఒక్క క్షణం రంగులు మరు క్షణమే మామూలుగా అయ్యాడు.

"అలాగా! ఈ రాత్రికి పడుకో నేను ఎన్నికలలో పోటీచేసి నెగ్గినట్టు స్తుంది."

"కలలు నిజమయ్యే రోజు కూడా రావచ్చు."

"ఏమో ! నేను ఎప్పుడయినా ఊహించానా ? ఈ ప్రేమ మూర్తి నా స్వంతం అవుతుందని."

"ఓహ్! ఇదో గొప్ప విషయమా! స్త్రీ పురుషుడున్న చోట."

"కాదని అన్నానా! మనిద్దరి మధ్య అంతస్తు, విద్య" అతని నోరు మూసి, సూటిగా అతని కళ్ళల్లోకి చూడసాగింది. ఆమె చేయి తొలగించాడు.

"ఏం అలా చూస్తున్నావ్?"

"నీది ఎంత లోతుగుండె అని."

"నాది లోతుగుండే. ఎన్ని గజాలుంది?" అతను నవ్వేశాడు.

"కొలత కందితే కదా" సాయంత్రం వరకు అతడు ఇల్లు కదలలేదు. నాల్గు గంటలకు కాఫీ త్రాగి, బయటికి వెళ్ళటానికి బయలుదేరాడు.

"ఎక్కడికి రాజూ."

"హతోస్మి! అడిగావా?" నవ్వుతూ ఆగిపోయాడు.

"నీకు శకునాల మీద నమ్మకం ఉందా రాజూ?"

"మీ అంత విద్యావంతులం కాము కదండీ."

"అబద్దాలు అతికినట్టు ఆడటం నీకే చేతవును" మృదువుగా అతని చేతిపై ఓటిచ్చింది. "రాజూ, అంత అర్జంటు పనా?"

"కాదు శైలా, నేన వెళ్ళేటప్పుడు మ్యాంగాకు జ్వరం. అమ్మోరి మొక్కులు అంటూ, ముదిరాక ఏడుస్తారు. ఒక్కసారి వెళ్ళి చూచివస్తాను."

"నువ్వు డాక్టరువు అయితే బావుండేది."

"నువ్వున్నావుగా?"

"నేను వస్తాను."

"ఈ స్థితిలో కాదు" అతను వెళ్ళి, తన పనులు ముగించుకు వచ్చేసరికి బాధగా అటు, ఇటు దొర్లుతోంది శైలజ.



"పద, ఆస్పత్రికి వెడదాం.... కాదు హైద్రాబాద్ వెడదాం." కారు వచ్చి వాకిట్లో ఆపాడు. నిముషాలపై అంతా సిద్ధం చేశారు. జయమ్మ వెనకాల వెళ్ళింది.

## 28

"బేబీని చూశారా?" నీరసంగా అడిగింది శైలజ.

"చూచాను. నీ గురించి ఎంత ఆందోళనపడ్డానో." అతను నిట్టూర్పు విలాడు. బిల బిలమంటూ స్నేహబృందం వచ్చి అభినందించారు.

"ఏమయ్యా, రాజశేఖరుడా! అమ్మాయని దిగులా?"

గోపీ రాజు భుజం తట్టాడు. శైలజ కోపంగా గోపీ వంక చూచింది. తను నాలుక కరుచుకున్నాడు.

"కోపం వచ్చిందా రాజూ! ఏం చేయను, నిన్ను చూడగానే ఆనాడు పతిలో చూచిన అతనే గుర్తుకు వస్తాడు. పోనీ మీ అమ్మాయికి ఏం పేరు లోచించావు?"

"అమ్మాయి అని ఇప్పుడేగా తెల్సింది. ఇక ఆలోచిద్దాం."

"ఆల్టర్నేట్స్ ఉంచుకోవాలి."

"గోపీ! శైలజ ఓ రెండు మూడు గంటలు నిదురపోవాలి. అందరు టికి పదండి" శ్రీకళ అందరినీ తరిమింది. రెండు రోజులుంచాడు. తను త్తగా చూస్తానని, శైలజను, పాపను తీసుకుని ఊరికి బయలుదేరాడు. రాజు సామాను పెడుతున్నాడు.

"మాకు చాలా సంతోషంగా ఉందే. మా శైలు విద్యావిహీనుడిని పందన్న బాధ లేదిప్పుడు" వనజంది.

"ఉఫ్! మీతో మాట చెబితే కష్టం" విసుక్కుంది శైలజ.

"తప్పు అయిందిలేవే" నవ్వుతూ లెంపలేసుకుంది.

మయ్యో రాజావారూ! మాకు గ్రాండ్ పార్టీ ఏర్పాటు చేయాలి"
ంది.

తప్పకుండా, మీ అందరికి వీలుగా వున్నప్పుడు ఏర్పాటు చేస్తాను"
తో చెప్పాడు. ఇల్లు చేరి స్నానాదులు పూర్తి చేసేసరికి చాలా
ంది. దానికి తోడు రాజు కూతుర్ని చూడాలని వచ్చేవారు ఒకటి.
పసుపు తడలీనుతున్న చెంపలు, తాంబూలం సేవించిన పెదవులూ,
దాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

పసిపాపను, తల్లిని మార్చి, మార్చి చూస్తున్నాడు రాజు.

"నీ పంతమే నెగ్గింది కదా రాజూ!"

"మా శైల మంచిది. ఎప్పుడూ యితరుల కోర్కెలు తీరుస్తుంది" నవ్వుతూ
ంటాడు.

"కూతురు పుడితే నాకేదో కోరిన బహుమతి యిస్తామన్నారు."

"ఏం కావాలి చెప్పు?"

"కాదంటే?"

"ఆ అనుమానం నీకెందుకు వచ్చింది? శైలా..." అతను ఆమె చేతిని
బించాడు. "నా సంతోషానికి కేంద్రబిందువు. నా ఆదర్శాలకు ఆయువుపట్టు.
ఇంకా చెప్పాలంటే నా సర్వస్వము..."

"చాల్లే కోతలు!" గలగల నవ్వింది. "మరో గంటయితే యిల్లు ఏడిచి
ంగెత్తుకు పోతావు."

"సరే రేపటి నుండి నీ దగ్గర కూర్చుంటాను. తరిమేస్తే ఒప్పుకోను
మ్మాయ్. ఏం కావాలి శైలా?" అతను ఊహించింది వేరు. తన ఆస్పత్రికి
ంకయ్య ద్వారా ఏదయినా సాయం అడుగుతుందని.

"మరి కాదంటే నాకు బాధగా వుంటుంది."

"మన చిట్టతల్లి సాక్షిగా ఉంటుంది" ఒంగి కూతురి లేత బుగ్గలు
ముద్దు పెట్టుకున్నాడు. అతని ఒత్తయిన జుట్టులోకి వేళ్ళు పోనిచ్చింది.



"చూడు రాజూ! ఒక పొరపాటు జరిగితే క్షమలేదా?"

"అది వ్యక్తుల మనసులను బట్టి వుంటుంది శైలా."

"నా రాజు సహృదయుడూ, శాంతప్రియుడని తెలుసు. నిన్ను పెంచి ఒక వ్యక్తిగా తీర్చిదిద్దిన వ్యాసమూర్తి గారిని క్షమించలేవా?"

"శైలా!" అతని ముఖంలో రంగులు మారిపోయాయి. లేవబోయాడు, ఆమె రెక్కపట్టి ఆపింది.

"నా మాట విను రాజూ, మీ అమ్మగారికి జరిగిన అన్యాయం క్షమించతగ్గదని నేను అనను. వారు నీకు పంచి యిచ్చిన అనురాగం, ఆప్యాయం కూడా ఎన్నతగ్గదే."

"శైలా! నీకు... నీకు ఇవన్నీ ఎలా తెలుసు?" అతని కంఠం బొంగురుపోయింది.

"వారం రోజుల క్రితం మిమ్మల్ని వెతుక్కుంటూ శ్రీధర్‌గారి సహాయంతో ఇక్కడికి వచ్చారు. నీకు నా దగ్గర దాపరికం! అపనమ్మకం ఉన్నా, నాకు నీపై పూర్తిగా నమ్మకం ఉంది. అందుకే నీ తరపున వారికి మాట యిచ్చాను. నా డెలివరీ కాగానే శుభవార్త తెలుపుతానని..." అతనామె ఒడిలో తలదాచుకున్నాడు.

"నీకు తెలియదు శైలా?" అతను బాధగా జుట్టు పీక్కున్నాడు.

"అంతా చెప్పారు వారు. మరణించే ముందు అత్తయ్య బ్రతుకుపై చూపినమమకారం... ఏదీ దాచలేదు."

అతని కళ్ళు చమర్చాయి. ఆమె చేయి వదిలించుకుని లేచి కిటికీ దగ్గర నిల్చున్నాడు. పసిపాపను సరిగ్గా పడుకోబెట్టి తను లేచి, అతని వెనకాలే వచ్చింది. బలమైన అతని భుజాలు నిమిరింది.

"రాజూ! నీ బాధ నాకు తెలుసు. మీ అమ్మగారి ఆత్మశాంతికై బీదలలో ...డవై తిరుగుతున్నావు. నీ డిగ్రీలు, హోదా త్యజించావు. ప్రతి స్త్రీని ...భావంతో చూస్తున్నావు. కాని ఒక్క విషయం మర్చిపోయావు. పెంచినవారి ... తీర్చుకోవాలి."

"ఏమయ్యో రాజావారూ! మాకు గ్రాండ్ పార్టీ ఏర్పాటు చేయాలి" శ్రీకళ అరిచింది.

"తప్పకుండా, మీ అందరికి వీలుగా వున్నప్పుడు ఏర్పాటు చేస్తాను" చిరునవ్వుతో చెప్పాడు. ఇల్లు చేరి స్నానాదులు పూర్తి చేసేసరికి చాలా పొద్దుపోయింది. దానికి తోడు రాజు కూతుర్ని చూడాలని వచ్చేవారు ఒకటి.

పసుపు తడలీనుతున్న చెంపలు, తాంబూలం సేవించిన పెదవులూ, శైలజ అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

పసిపాపను, తల్లిని మార్చి, మార్చి చూస్తున్నాడు రాజు.

"నీ పంతమే నెగ్గింది కదా రాజూ!"

"మా శైల మంచిది. ఎప్పుడూ యితరుల కోర్కెలు తీరుస్తుంది" నవ్వుతూ బుగ్గ మీటాడు.

"కూతురు పుడితే నాకేదో కోరిన బహుమతి యిస్తామన్నారు."

"ఏం కావాలి చెప్పు?"

"కాదంటే?"

"ఆ అనుమానం నీకెందుకు వచ్చింది? శైలా..." అతను ఆమె చేతిని చుంబించాడు. "నా సంతోషానికి కేంద్రబిందువు. నా ఆదర్శాలకు ఆయువుపట్టు. నీవు ఇంకా చెప్పాలంటే నా సర్వస్వము..."

"చాల్లే కోతలు!" గలగల నవ్వింది. "మరో గంటయితే యిల్లు విడిచి పరుగెత్తుకు పోతావు."

"సరే రేపటి నుండి నీ దగ్గర కూర్చుంటాను. తరిమేస్తే ఒప్పుకోను అమ్మాయ్. ఏం కావాలి శైలా?" అతను ఊహించింది వేరు. తన ఆస్పత్రికి వెంకయ్య ద్వారా ఏదయినా సాయం అడుగుతుందని.

"మరి కాదంటే నాకు బాధగా వుంటుంది."

"మన చిట్టతల్లి సాక్షిగా ఉంటుంది" ఒంగి కూతురి లేత బుగ్గలు ముద్దు పెట్టుకున్నాడు. అతని ఒత్తయిన జుట్టులోకి వేళ్ళు పోనిచ్చింది.



"చూడు రాజూ! ఒక పొరపాటు జరిగితే క్షమలేదా?"

"అది వ్యక్తుల మనసులను బట్టి వుంటుంది శైలా."

"నా రాజు సహృదయుడూ, శాంతప్రియుడని తెలుసు. నిన్ను పెంచి ఒక వ్యక్తిగా తీర్చిదిద్దిన వ్యాసమూర్తి గారిని క్షమించలేవా?"

"శైలా!" అతని ముఖంలో రంగులు మారిపోయాయి. లేవబోయాడు, ఆమె రెక్కపట్టి ఆపింది.

"నా మాట విను రాజూ, మీ అమ్మగారికి జరిగిన అన్యాయం క్షమించతగ్గదని నేను అనను. వారు నీకు పంచి యిచ్చిన అనురాగం, ఆప్యాయం కూడా ఎన్నతగ్గదే."

"శైలా! నీకు... నీకు ఇవన్నీ ఎలా తెలుసు?" అతని కంఠం బొంగురుపోయింది.

"వారం రోజుల క్రితం మిమ్మల్ని వెతుక్కుంటూ శ్రీధర్‌గారి సహాయంతో ఇక్కడికి వచ్చారు. నీకు నా దగ్గర దాపరికం! అపనమ్మకం ఉన్నా, నాకు నీపై పూర్తిగా నమ్మకం ఉంది. అందుకే నీ తరఫున వారికి మాట యిచ్చాను. నా డెలివరీ కాగానే శుభవార్త తెలుపుతానని..." అతనామె ఒడిలో తలదాచుకున్నాడు.

"నీకు తెలియదు శైలా?" అతను బాధగా జుట్టు పీక్కున్నాడు.

"అంతా చెప్పారు వారు. మరణించే ముందు అత్తయ్య బ్రతుకుపై చూపిన మమకారం... ఏదీ దాచలేదు."

అతని కళ్ళు చమర్చాయి. ఆమె చేయి వదిలించుకుని లేచి కిటికీ దగ్గర నిల్చున్నాడు. పసిపాపను సరిగ్గా పడుకోబెట్టి తను లేచి, అతని వెనకాలే నిల్చుంది. బలమైన అతని భుజాలు నిమిరింది.

"రాజూ! నీ బాధ నాకు తెలుసు. మీ అమ్మగారి ఆత్మశాంతికై బీదలలో బికారివాడవై తిరుగుతున్నావు. నీ డిగ్రీలు, హోదా త్యజించావు. ప్రతి స్త్రీని గౌరవభావంతో చూస్తున్నావు. కాని ఒక్క విషయం మర్చిపోయావు. పెంచినవారి ఋణం తీర్చుకోవాలి."

"శైలా... నా బాధ నీకు తెలియదు."

"ఊహించగలను రాజూ! ఆనాడు నా తండ్రి దాయాదులు, అతని గుమాస్తాలు మోసగించకపోతే, ఆయన ఆరోగ్యం దెబ్బతినదు. కాని గతించింది తవ్వుకుని ఏం లాభం? నీకు తెలియదా? వారిని కోర్టుకెక్కిస్తే అంతా కక్కేవారు. నా ఒక్కదానికి శాంతి వుండేదేమో, కాని యెందరు అశాంతిపాలు అయ్యేవారు నీ సాహచర్యంలో అవన్నీ మరిచిపోయాను."

"నన్ను క్షమించు శైలా? అమ్మ చేసిన ఆర్తనాదం... ఈ జన్మకు కాదు, మరో జన్మకు కూడా మరిచిపోలేను."

"మరిచిపోవాలి రాజూ!" అతను ఇటు తిరిగాడు. చెంపలమీద కన్నీరు జారిపోతూంది. తన పమిట చెంగుతో తుడిచింది. అతను ఆమెవంక చూశాడు. అమాయకురాలా! వేదాంతియా, ఏదీకాదు. ప్రపంచాన్ని వివిధ కోణాల నుండి చూచే సహృదయురాలు.

"అలా చూస్తావేం! చెప్పటం తేలిక అని అనుకుంటున్నావా? ఆచరించటం తేలికే. ప్రపంచంలో వ్యక్తులు నూటికి తొంభైమంది స్వార్థపరులే. మనము చూడటంలో ఉంటుంది తేడా, మనిషిలోని చెడులు వదిలి మంచితనం వైపు మొగ్గ కూడదా? కాని అలా చేయము." మంచిని మరుగుపరచి చెడునే ఎత్తి చూపుతాము" అతను చూస్తుండిపోయాడు.

"ఈ స్థితిలో నీవు ఎక్కువగా మాట్లాడవద్దు."

"మరి పరిస్థితి అలాంటిది."

"నువ్వు వెళ్లి రెస్టు తీసుకో."

"ఉహు.... నేను కోరిందిస్తే గాని కదలను."

అతను అమాంతంగా యెత్తి తీసుకుపోయి మంచంలో కూలేశాడు. భుజాలుపట్టి వెనక్కు వాల్చి, దుప్పటి కంఠము వరకు కప్పాడు. ఆమె అతన్నే చూస్తూ వుండిపోయింది.



"ఏమిటలా చూస్తున్నావ్?"

"ఏం లేదు రాజూ! పురుషుడు ప్రకృతి సిద్ధంగా బలవంతుడు. తను అనుకున్నది బలవంతంగా సాధిస్తాడు."

"శైలా..." అతని కంఠం ఆశ్చర్యంగా ఉంది.

"ఆశ్చర్యం దేనికి రాజూ! నిజం కాదంటావా? నువ్వు అనుకున్నది క్షణంలో అమల్లో పెట్టావు. నేను..."

"చాలు... ఇంకేం వద్దు... నన్ను అర్థం చేసుకుంది ఇంతే నన్నమాట. సరే వారిని రమ్మని టెలిగ్రామ్ యిస్తున్నాను." శైలజ పిలుస్తున్నా వినకుండా బయటికి వెళ్ళిపోయాడు.

## 29

ప్రతిరోజు "స్నేహప్రియ" ముందు యెందరో నిల్చుని, ఉచితంగా లభించే చికిత్స పొందుతుంటారు. డాక్టర్ వ్యాసమూర్తి అక్కడి డాక్టరు. ప్రభుత్వ చికిత్సాలయంలో పని చేశాక లభించే కాలం మామగారితో, రోగాలను రోగులను గూర్చి చర్చిస్తూ గడుపుతోంది శైలజ. రాజశేఖర్ ఉరఫ్ రాజు తలపెట్టిన భారీయెత్తు వ్యవసాయం సఫలమయింది. ఎందరో బీద ప్రజలకు అన్నం, బట్ట లభిస్తోంది. అతను డైరీఫార్మ్ పెట్టాలని నిర్ణయించుకున్నాడు. అతని పొలం దగ్గర రంగయ్య అతని భార్య కోళ్ళు పెంచుతున్నారు. వారిని చూచి మరి కొందరు అదేపని ప్రారంభించారు. ఫలితంగా సరసమైన ధరకు, అందరికి అందుబాటులో గుడ్లు లభిస్తున్నాయి. పది రూపాయలకు ఒక కిలోగ్రాము అమ్మే ద్రాక్షపండ్లు రెండు, మూడు రూపాయలకే అమ్ముతున్నారు. ఆ సంవత్సరం అగ్రికల్చర్ షోలో ప్రతిస్థానం రాజు ఆక్రమించాడు. అతనికి పట్టు శాలువా లభించింది.

"మామయ్యా! పేషెంటుకు నీరొచ్చింది. మందులు వాడమంటారా? నీరు తీయమంటారా?"

"నీరు ఒకసారి తీశాక మళ్ళీ ఎక్యుమిలేట్ అయితే కష్టం. మందులే వాడమ్మా. సాయంత్రం కొంచెం త్వరగా రామ్మా, ప్రక్క ఊరి నుండి ఓ అమ్మాయి వస్తుంది. చాలా రోజులకు వచ్చిన కడుపు. నాతో పరీక్ష చేయించుకోవటానికి సిగ్గుపడుతోంది."

"అలాగే మామయ్యా." శైలజ వెళ్ళిపోయింది. వ్యాసమూర్తి తన పనిలో లీనమయ్యాడు. శైలజ యిల్లే "స్నేహప్రియ."

"వదినా! కాస్త పాపను చూస్తూ వంటచేస్తావా? నేను అలా వెళ్ళివస్తాను పొలాల వైపు. కూరలు గంపలకెత్తుతున్నారు. మంటికయినా ఇంటివారుండా లంటారు." జయమ్మ లేచింది.

"నాకేం పని తోచక చస్తున్నా, వెళ్ళిరా" లక్ష్మీదేవి అన్నది. జయమ్మ తన పనిలోకి వెళ్ళిపోయింది.

"ఈ ట్రాక్టరు గొడవ ఏమిటి రాజూ! మనం ఇన్ని వేలుపోసి కొన్నామా? విలువేలేనట్టు మాట్లాడుతారు ఈ జనం." వెంకయ్యగారు చిందులు త్రొక్కసాగేరు.

"ఒకేసారి అందరి పొలాలు దున్నాలంటారు. మీరు నిశ్చింతగా ఉండండి నేను చూచుకుంటాను." అతని మాట పూర్తికాక పూర్వమే శైలజ బాబాయి కొడుకులు విసురుగా వచ్చారు.

"ఏమిటి మీ ఉద్దేశం?"

"ఏ విషయంలో?" చల్లగా అడిగాడు రాజు.

"ట్రాక్టర్ ఈ రోజు కావాలంటే రేపు వస్తామన్నారట."

"అవునండీ మీకంటే ముందు ఇంకొకరికి మాటిచ్చాం."

"మాకు, ఇంకెవరికో పోలికా?"

"కాదు" రాజు వారి భుజాలమీద చేతులు వేశాడు. "మీరు బావ మరుదులు. అందుకే పక్షపాతం చూపారన్న నింద రాకుండా చేసుకుంటున్నాను. ఒక్క రోజుకు అంతకోపం తెచ్చుకుంటే యెలా?" వారేం అనలేకపోయారు.



"రేపు నేను దగ్గరుండి దున్నిస్తానుగా, పదండి" వారిని శాంతపరిచి పంపాడు. వెంకయ్య రాజు కలిసి ట్రాక్టర్ తెచ్చారు. దాన్ని అద్దెలకిస్తుంటే దాంట్లో కూడా తగాదా, అప్పటికే గంట ఒకటి అయింది. త్వరగా ఇల్లు చేరాడు. లక్ష్మీదేవి సావిత్రిని యెత్తుకుని నిలుచుంది. రాజు కూతురిని ఎత్తుకుని ముద్దాడినాడు.

"రారా! అన్నం చల్లారి పోతోంది" లక్ష్మీ లోపలికి వెళ్ళింది. పెద్దవారు ముగ్గురూ ఉదయం ఫలహారం చెయ్యరు. అందుకే పన్నెండు గంటలకే భోజనం చేస్తారు, శైలజ, రాజు కూర్చున్నారు భోజనానికి.

"నాన్నా! మీ రొక్కసారి ప్రక్క వూరికి వెళ్ళిరండి చాలామందికి రావడానికి వీలులేక రారు."

"అలాగే వెడతాను. శ్రీధర్ ఉత్తరం చూచావా రాజూ!"

"చూచాను నాన్నా! నాకలాంటి అభిలాష లేదని వాడికి రాయండి. నాల్గు అక్షరాలు నేర్చిన ప్రతివాడు ఏదో ఉద్యోగం అంటూ ప్రాకులాడటం వల్లే ఈనాడు దేశంలో నిరుద్యోగ సమస్య యెక్కువయింది. మహా వస్తే, అయిదు వందలు వస్తాయి ఉద్యోగం చేస్తే. అంత ఇక్కడ సంపాదించు కోలేనా?"

"నీ ఇష్టం రా! సిటీకి వెడితే కొన్ని మందులు కావాలి."

"లిస్టు రాసివ్వండి" భోజనం పూర్తి చేశాడు శైలజ కూతుర్ని తెచ్చి యిచ్చింది.

"మా శ్రీకళ ఉత్తరం రాసింది. పాపకు పాతపేరు పెట్టారంటూ.."

"తిరిగిరాయి మేం పల్లెటూరి వారం, మాకు నాజూకయిన పేర్లు బావుండవని" కూతుర్ని పొట్టమీద కూర్చోబెట్టుకొని పడుకున్నాడు. శైలజ కుర్చీ జరుపుకుని కూర్చుంది.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

"ఏం లేదు రాజూ! ప్రతి యువకుడూ నీలా ఆలోచిస్తే నిరుద్యోగ సమస్యే వుండదు. ఈ తరం ఎందుకో కృత్రిమాలవైపు వెడుతోంది." పల్లెపట్టున ఉన్న రాజభవనాల వంటి ఇళ్ళు వదిలి ఒక గదిలో కాపురం వుండాలనే తాపత్రయం పిచ్చే అన్పిస్తుంది. స్వచ్ఛమైన గాలి, శుభ్రమైన నీరు వదిలి, బిందెడు నీళ్ళకోసం మురికి అంతా భరిస్తారు యువతులు. మనము ప్రగతిలో పయనిస్తున్నామా?"

"ఒకేరోజు మార్పురాదు శైలా, ఒకపూట వుపవాసమున్నా ఉతికిన బట్టలు ధరించే ఉద్యోగిని చూస్తే కర్షకులు ఒహో అంటే ఆహా అంటారు."

"ఊరికి ఒక్క విద్యావంతుడయినా విద్య తనను అమ్ముకునే ఉద్యోగానికే పరిమితం కాదంటే యెన్నో సమస్యలు సమసిపోతాయి. కాదంటావా?"

"ఇంత నిజం నువ్వంటే కాదంటానా? యువతులంతా నీలా ఆలోచిస్తే కట్నాల సమస్యలుండవు."

"నాలాగా?"

"అవును. ఈనాటి సంగతి పోనియ్యి, మన వివాహం నాడు నేను విద్యావిహీనుడిని, ధనవిహీనుడిని... అయినా అంగీకరించావ్. కట్నాల దురాచారానికి అబ్బాయిలే కారకులు కారు, అమ్మాయిలు కూడాను. ప్రతి యువతికి రాజేష్‌ఖన్నా లాంటి అందగాడు, జేన్ ఆస్టిన్ నవలలోని హీరో లాంటి వ్యక్తిత్వం గలవాడు, ఒనాసిస్‌ను మించిన ధనవంతుడు, మళ్ళీ తన చెప్పుచేతల్లో వుండే ఆడంగి ముత్తయ్య కావాలి. నోరు విప్పితే వ్యక్తిత్వం సబలలం అంటారు."

"నిజమే. మెట్రిక్ చదివిన అమ్మాయికి బి.ఏ., చదివినవాడే కావాలి. మన ఆలోచనలో విశాల దృక్పథం కావాలి రాజూ." తల పైకెత్తేసరికి అలసి పోయాడేమో, రాజు కళ్ళు మూతలు పడ్డాయి. నవ్వుకుంది. నెమ్మదిగా అతని చేతులలోంచి సావిత్రిని తప్పించింది. తండ్రి దగ్గర నుండి లేవటం ఇష్టం లేనట్లు మారాం మొదలుపెట్టింది. బుజ్జగిస్తూ బయటికి తెచ్చింది.



"అమ్మా మీ మేనత్త కూతురికి ప్రాణాల మీదికి వచ్చింది. అభిమానం అడ్డొచ్చిందేమో పట్నం పోతున్నారు." రంగయ్య చెప్పాడు.

"వారిని ఆగమను రంగయ్యా... మీరు తోడు వస్తారా మామయ్యా?"

"నువ్వు వెళ్ళి అవసరం అనుకుంటె రంగయ్యను పంపమ్మా." శైలజ వెళ్ళిపోయింది.

తల్లీ, పిల్లను క్షేమంగా మేనత్తకు అప్పగించింది. పది దాటింది. ఆస్పత్రిలో యెవరూ లేరు. వాచ్‌మెన్ కునుకుతున్నాడు.

"నేను వస్తాను పదవే,"

'వద్దత్తా. నువ్వు వారిని కనిపెట్టుకుని వుండు. ఆలస్యం అయింది. తప్పక రాజు వస్తాడు." నర్సును వాచ్‌మెన్‌తో పంపి చేతులు కడుక్కునేసరికి రాజశేఖర్ రానే వచ్చాడు. ఆస్పత్రి నుండి ఒకరివెంట ఒకరు వెళ్ళే దంపతులను చూచి గుడ్డి వెలుతురులో దొర్లుతున్న రోగులు చెయ్యెత్తి దండం పెట్టారు.

